ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకాశితము—సంఖ్య ౨౦.

శ్రీరస్తు.

కాళిందీకన్యాపరిణయము.

—ప్రథమభాగము—



అహోబలపండితప్రణీతము.

పరిషత్పత్త్రికనుండి పునర్ముద్రితము.

కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ

బ్రకటింపఁబడియెను.

౧౯౩౯.

వెల రు ౧.౦

శ్రీరస్తు.

కాళిందీకన్యాపరిణయము.

పీఠిక.

ఈ గ్రంథము రచించిన విద్వత్కవీంద్రుఁడు ప్రభంజనకులతిలకుఁ డగు నహోబలపతి. ఈ గ్రంథము నాశ్వాసాంతగద్యముల "ఇది... ప్రభంజనవంశాబ్ధి రాకాశశాంక...అహోబలపత్యాహ్వాయ ప్రణీతంబు" అని యున్నది. మఱియు నీకవి రచించిన అహోబలపండితీయ మను కవిశిరోభూషణ గ్రంథమున గద్యమందు "ప్రభంజనవంశముక్తామణినా......అహోబలపత్యాచార్యేణ" అని యున్నది. దీనింబట్టి యింటిపేరు ప్రభంజనమువా రనియుఁ గవిపేరు అహోబలపతి యనియుఁ దేలుచున్నది. కాని, మహారాజశ్రీ జయంతి రామయ్యాపంతులుగారు ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక ౧౫ వ సంపుటము ౨ వ సంచికలోఁ బ్రకటించిన అహోబలపండితీయపీఠికాశ్లోకములు ౭౫ లో "వాతూలవంశేవతార భూయః" అని యు, ౭౬ లో "వాతూలవంశాగ్రణీః" అనియు నుండుటచే నీకవి యింటిపేరు "గాలివా" రని స్పష్టపడుచున్నది. ఈ విషయ మై శ్రీ రామయ్యా పంతులుగారు కూడ "ఇంటిపేరు గాలివారు" అనియు "కవికి మొదటిపేరు నరసరాజు" అనియు వ్రాసిరి. గ్రంథములందు, అహోబలపతి యనియే యున్నది గాని నృసింహనరసింహాదిపర్యాయపదములు కానరావు. నృసింహస్వామి యహోబలక్షేత్రాధిపతి కావున వా రట్లూహించుట సమంజసము. ఇంతియకాక ఈకవికుటుంబమువారు గుంటూరుమండలమున వినుకొండతాలూకాలోని ముప్పడివరగ్రామమం దున్నా రని కూడ వ్రాసియున్నారు. కావున వ్యవహారమం దట్లు గాలి నరసరా జని యుండవచ్చును. ఈపుస్తకము నకుఁ గవివంశస్థులలో నొకరు ప్రతి వ్రాసినారు. చివర "స్వస్తి శ్రీవిజయాభ్యుదయ శాలివాహనశకవర్షంబులు ౧౮౨౨ అగు నేటి శార్వరినామసంవత్సర ఆషాఢ బ ౨ భృగువారం వ్రాస్తు ప్రభంజనం వెంకటసుబ్బయ్యశాస్త్రిగారి కుమారుఁడు లక్ష్మీనారాయణ వ్రాసుకున్న కాళిందీకన్యాపరిణయము" అని వ్రాసినారు. వినుకొండతాలూకా కొమ్మాలపాడుపోస్టు పిట్టబండ గ్రామమునుండి కాళిందీకన్యాపరిణయమును గూర్చి గాలి లక్ష్మీనారాయణగారు పరిషత్తునకు తరము లు వ్రాసిరి.

కవిబంధువులు, గురువు:—

ఇంక నీవిద్వత్కవి తలిదండ్రులను గుఱించి కాని గోత్రమును గుఱించి కాని తెలిసికొనుటకు రెండు గ్రంథములందును నాధారములు లేవు, కాని, మనకవి పోలూరి మాధవయజ్వకు మేనల్లుఁడును శిష్యుఁడు నై యున్న ట్లీక్రిందిశ్లోకములవలనఁ దెలియుచున్నది.

మన్మాతుర్భ్రాతరంతం సకలగుణనిధిం మాధవం భావయామః-పీఠి. శ్లో. ౧౧
ప్రణౌమి సతతం మమ మాతులం తమ్.—శ్లో. ౧౨
ధ్యాయామి మన్మాతులమ్.
పైమాధవయజ్వయే గురువై నట్లు-
మద్గురు మాధవు నభినుతింతు, కాళిం. ౧-౩౦
మద్గురుం దలఁతు మాన్యుని మాధవయజ్వచంద్రముఁ-కాళి. ౧-౩౧.
మోహాంబార హృదంబుజాంతరములో ముమ్మాటికిం గొల్చెదన్
... ... సకలశాస్త్రజ్ఞున్ గురు న్మాధవున్-కాళి; ౧ ౩౩
తం పోలూరీవంశపయోధిచంద్రం వందామహే మాధవవిద్వదింద్రమ్ ౪౨
వందేహం త మనింద్యసద్గుణగణాధారం గురుం మాధవమ్- ౪౧
శ్రీమత్పోలూరిమాధవార్యకరుణాప్రాప్తాష్టభాషాస్ఫురత్సాగః- ౭౯
అనువానివలనఁ దెలియుచున్నది

ఈకవికి మేనమామయు గురుఁడు నగు మాధవయజ్వ సకలశాస్త్రపాండిత్యము కలవాఁడును, అష్టభాషాపాండిత్యము కలవాఁడు నని యీక్రింది (కా. ౧-౩౦) వాక్యములవలనఁ దెలియనగును.

గీ. ఏమహాత్ముని దర్శింప నెసఁగు నకు, పాదకణచరజైమినివ్యాసమాని
కపిలఫణి రాజదర్శనఘటితమోద, మతని మద్గురు మాధవు నభినుతింతు.

సీ. తర్కపాతంజలకర్కశప్రస్తరమండలంబున జిర్కుబండ లాడి
గురుభట్టవాగ్గుంభగురుతరవనములో నింబుమీఱఁగ విహారంబు చేసి
యతులసాహిత్యవిద్యాచారుదీర్ఘిక లాలితప్రీతిచే నోలలాడి
కపిలసాత్యవతేయఘనతంత్రవాక్సుధాధారలఁ గోరిక లూరఁ గ్రోలి
చెలఁగుయద్రసనాభామ యలంతమాని, యతని శ్రీరామచంద్రపాదాంబుజాళి
సుజనతల్లజసన్నుతసుగుణపాళి, నభినుతించెద మాధవయజ్వమౌళి ౧-౩౨

ఈభావమే పీఠికాశ్లోకములు ౬౦-౪౫ లలోనున్నది. మఱియు నీమా

ధవయజ్వ గొప్పపండితుఁడును దనపుత్త్రుఁడు నైనదక్షిణామూర్తికంటెఁ దనయం దెక్కువదయ కలవాఁడని పీఠిక ౫౯ శ్లోకములో నీకవి చెప్పుకొనినాఁడు.

ఈకవిరచించినగ్రంథములు:—కాళిందీకన్యాపరిణయము, అహోబల పండితీయమను పేరుగల కవిశిరోభూషణము నీరెండే కనఁబడుచున్నవి. ఇతర గ్రంథములు ముందేవైన బైలువడునేమో. పైగ్రంథములలోఁ గాళిందీకన్యా పరిణయములో ౧-౨లో బ్రహ్మస్తవమును, కవిశిరోభూషణములో సరస్వతీ(నకులీ) స్తవమును "సంగీత మపి సాహిత్యం సరస్వత్యాః కుచద్వయం" అను శ్లోకము నను సరించి యొకభావముతో నున్నవి.

కవిపాండిత్యము:—ఈకవి తనపాండిత్యమునుగూర్చి కవిశిరోభూషణము లో నిట్లు చెప్పుకొనియెను.

శ్లో. యస్మాద్బ్యా కవితాకందమూలవాగనుశాసనా
జాగృతోఽహోబలపతీ రాజతే స విచక్షణః. ౨౮

శ్రీమత్పోలురిమాధ వార్యకరుణాప్రాప్తాష్టభాషాస్ఫురత్సారః శాస్త్రవిత్ - అని.

మఱియుఁ గవిశిరోభూషణగ్రంథాంతమున "పోలూరి మాధవయజ్వస ముజ్జ్వలత్కృపాకటాక్షసాదితపాండిత్యాభరణేన......అభినవనన్నయభట్టాచా ర్యేణాహోబలపత్యాచార్యేణ" అనియుఁ గాళిందీకన్యాపరిణయాశ్వాసాంత గద్యముల "పోలూరిమాధవయజ్వసముజ్జ్వలత్కృపాకటాక్షసాదితపాండిత్యా భరణ......అభినవనన్నయభట్టారకాహోబలపత్యాహ్వాయ కవిమహోపాధ్యా యభట్టారక" అనియుఁ గలదు. దీనిచే నీకవి కభినవనన్నయభట్టనియుఁ, గవి మహోపాధ్యాయభట్టారకుఁడనియు బిరుదు లున్నట్లును, అనేకశాస్త్రము లందుఁ బాండిత్య మున్నట్లును, అష్టభాషాపాండిత్య మున్నట్లును స్పష్టపడుచు న్నది. అభినవనన్నయభట్టబిరుద మీరెండుగ్రంథములలో నుండుటచే గ్రంథ రచనకుఁ బూర్వమే యీబిరుద మాతనికి వచ్చినట్లును, ఆబిరుదమే తనరెండు గ్రంథములందును వ్రాసికొనినట్లును, దోఁచును, లేదా, కవిశిరోభూషణగ్రంథా రంభమం దైన వచ్చియుండును.

కవికాలము:—ఈకవికాల మెచ్చటను స్పష్టముగాఁ జెప్పఁబడియుండ లేదు. కాని, కవిశిరోభూషణమునందు "గ్రంథో హ్యప్పకవే [illegible]శతు నో విద్వత్తపీనాం ఘనాం"—శ్లో. ౨౨ "కాకునూర్యప్పకవినా గృహీతం—శ్లోకము ౨౧ అని పీఠికయందును గ్రంథమం దక్కడక్కడను, అప్పకవి నుదా

హరించుటం జేసి మనకవి యప్పకవికిఁ దరువాతివాఁ డగును. 1578 శకసంవత్సరమున అప్పకవీయము ప్రారంభింపఁబడినట్లుండుటచేత నతఁడు క్రీ. శ. 1657 సం॥ కుఁ దర్వాతివాఁ డనక తీఱదు.

కవిత్వము:—ఈవిద్వత్కవి కవిత్వము మంచి ధారతోను సర్వతోముఖ పాండిత్యముతోను జదువరుల కానందముం గల్గించుచున్నది.

కృతిపతి:—ఈకవి తన గ్రంథములను మనుష్యులకుఁ గృతి యీయక శ్రీరామచంద్రునకుఁ గృతియిచ్చెను. దీనివలన నీకవి శ్రీరామునందు మిగులభక్తిగలవాఁ డని స్పష్ట మగుచున్నది.

కవిత్వములోనివిశేషములు:—ఈతనికవిత్వములోని విశేషము లీతని కత్యధిక మగుసంస్కృతాంధ్రభాషా పాండిత్యము కల దని చాటుచున్నవి. ఇంతే కాదు. సంస్కృతాంధ్ర వ్యాకరణములందుఁ గూడ, గొప్ప ప్రజ్ఞ కల దనియు, వేదమునందుఁ దర్కమీమాంసాదిశాస్త్రములందు విశేషపాండిత్యమున్న దనియుఁ గూడఁ జెప్పుచున్నవి. మఱియు నిందలిప్రథమాశ్వాసములోని ౧౪౬ వ గద్యములో శ్రీకృష్ణరూపవర్ణన మీతని కలంకారశాస్త్రంబున నసమానపాండిత్యము కల దని నుడువుచున్నది.

ఇతరానుకరణములు:—కవి సంస్కృతాంధ్రభాషలయందుఁ బాండిత్యము కలవాఁ డగుటచే నక్కడక్కడ సంస్కృతశ్లోకభావములను నితరాంధ్రమహాకవుల భావములను గొంచెము మార్పులతోఁ దనగ్రంథమందుఁ జొన్పినాఁడు, చూపెఁదు.

శ్లో. కన్యా వరయతే రూపం మాతా విత్తం పితా శ్రుతమ్
బాంధవాః కుల మిచ్ఛన్తి పక్వాన్న మితరేజనాః- అనుదానికి-

ఉ. తల్లి ధనాఢ్యు సశ్రుతిని దండ్రియు బంధులు సత్కులీనుఁగా
నెల్లరు నోదనప్రదుని నెన్నఁగఁ గన్నియ రూపవంతుఁగా
నెల్లెడఁ గోరు నిన్నియును నేర్తెఱఁ గల్గినకృష్ణుఁ గూర్పలేరు... ౨-౮౦

శ్లో. పితా రక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవనే
పుత్రో రక్షతి వార్ధక్యే న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి-అనుదానికి

గీ. బాల్యమున మాతృపితరులుఁ బ్రాయమునను
మగఁడు ముదిమిని దనయుండు మగువ కరయ
నధిపు లగుదురు తదధీన లగుటఁ గాన
మానవతులకుఁ దమయిచ్చ చులయుఁ జనదు. ౨-౯౬

"కస్తూరీతిలకం లలాటఫలకే" అను సుప్రసిద్ధశ్లోకమునకుఁ జక్కని తెనుఁగు-

సీ. మృదులఫాలమునందు మృగమదంబు ధరించి ఱొమ్మునఁజూపరత్నమ్ముఁబూని
నాసికాగ్రమునందు నవ్యమౌక్తిక మూని కరముల రత్నకంకణము లూని
కరతలంబున వేణుకాండంబు ధరియించి నెమ్మేన హరిచందనమ్ముఁ దాల్చి
కంఠదేశమున ముక్తాస్రజంబులు గూర్చి రాణించు పీతాంబరంబు గట్టి
కొంతతడవు సుఖింపదు కోమలాంగి, యాత్మనాయకకమలాసహాయవేష
సముచితాలంక్రియావస్తుసమితిఁ గొనుచు...

మహాకవులపోకడలు, పోలికలు:—

సీ. నవనవసృష్టివైభవహేమగర్భమై సత్యలోకంబుఁ సరసమూడు
నార్యాంగనామనోహరనీలకంఠమై కైలాసనగరివైఖరి వహించు
సంతతశ్రీనివాససుస్ఫూర్త్యుదారమై వైకుంఠపురముతో వన్నె కెక్కు
సురుచిరాలంకారసుమనోనివాసమై సురరాజునిలయంబు సొంపుఁ గాంచు
సరససౌభాగ్యవిభవభాస్వద్విభూతు, లన్నియునుగూడి వర్ధిల్ల నమరి యుండు
సతతసేవాగతాష్టదిక్స్వామిపాలి, కాపురంబైన యలద్వారకాపురంబు.

కుమార ధూర్జటి, ఇందుమతీపరిణయములోని ౧-౧౮౧

సీ...గీ. జగతి వైకుంఠకైలాససత్యలోక, దిగ్వరపురాధిరాజమందిరనిభప్ర
భావభాసితమగుచు సంపదలఁబొదలు, నఖిలవిద్యాకరం బయోధ్యాపురంబు.

సీ. కేళీరతకుమారికాళీకృతవిలాసపాళీరుచిరకుంజభాసురములు
సంగీకృతస్వానసంగీతమత్తసారంగీయుతసరోవిరాజితములు
నానామణిప్రభానూనాభ్రమణిపదాధీనామితాద్రిసమ్మానితములు
గంగానదీకీర్తిభంగానుగతమహాభంగాపగావళీసంగతములు
సురుచిరామరభూరుహసుమవిరచిత, గర్భితవిరాగసురసతీకరపయోజ
లగ్నశాఖమహీరుహాగ్రగసుమములు, శివిఁ జెలువొందునచటి లీలావనములు.

కాళిం-౧-౧౦౦

సీ. లలనాజనాపాంగవలనావసదనంగతులనాభికాభంగదోఃప్రసంగ
మలసానిలవిలోలదళసానవరసాలఫలసాదరశుకాలపనవిశాల
మలినీగరుదనీకమలినీకృతధునీకమలినీసుఖితకోకకులవధూక
మతికాంతసలతాంతలతికాంతరనితాంతరతికాంతరణతాంతసుతనుకాంత
మకృతకామోదకురవకావికలవకుల, ముకులసకలవనాంతప్రమోదచలిత

కలితకలకంఠకులకంఠ కాకలీవి, భాసురము వొల్చు మధుమాసవాసరంబు.
వసుచరిత్రము ౧-౧౩౬

ఇటువంటివిచాలఁగలవు.

ఇందున్న వేదసంప్రదాయము:—

(1) మోహాంధకార హృదంబుజాంతరములో......
"సాహిత్రీరమ్యృతాసతా" మితివచస్సంపాదిత శ్రీయుతుఁ... ౧ ౩౨

(2) సీ...శ్రౌతవాక్యున నహఃకేతుమఖ్య, భేదకముల నుపపాదించు సూర్యునిఁ
జంద్రమఃపద మని చదువులేదె. ౩-౮౭

వేదాంతసంప్రదాయము:— ౩- ౨౧

సీ. నే ననిర్వచనీయనిజరూప మగు చనాదిత మెలంగుచుఁ దత్త్వధీ నణఁచి
వెలయు నవిద్యమై మెలఁగెద మచ్ఛబలతఁ గాంచియే యాత్మ బ్రహ్మమయ్యె
నటుగాన నాయందు నమరు కారణలక్షణం బతివ్యాప్తి దుష్టంబు గాదు
బ్రహ్మవిద్య యటండ్రు బలవత్ప్రమాణంబు మఱి గుహాశయత బ్రహ్మంబు నేన
యఖిలమును నాదురూపంబుననుసరించి, నిలుచునో లేదొ చూడుఁడీనిఖిలజనము
ల నెడి వైఖరి రోదసులాక్రమించి, యంధతమసంబువరఁగెభయంబు వెరుఁగ.

పరతత్త్వసాధనము:— ౧- ౨౭౯

సీ. తత్స్వరూపావాప్తి దనరు జ్ఞానంబున జ్ఞానంబు భక్తిచే సంభవించు
వేదాంతవిద్యచే వెలయును సద్భక్తి యవ్విద్య గురుసేవ నందవలయు
సద్గురుసేవ నిష్కామత్వమున నబ్బు నది చిత్తశుద్ధిచే నమరు నద్ది
కాలుష్య మణఁగినఁ గలుగుఁ దద్రాహిత్య మలవడుఁ బాపక్షయంబుగాఁగ
నట్టిపాపక్షయంబు మేలానవచ్చు, దాన యాగాది సత్క్రియ లూనఁగలుగు
నవియుఁ దన్నాశకరశక్తిఁ దవులుటరిది, కర్త నిష్కామమానసుఁ గాంచకున్న.

వ్యాకరణసంప్రదాయములు:—

1. అందుసంస్కృతవ్యాకరణము.

ఉ. వాచకశబ్దము ల్పరనిపాతముచే విలసిల్లు వాచ్యతన్
రోచిలుమాకుఁ దాద్రుశత రుచ్యముగా కితరార్థరీతిగా
నాచితిగా దటంచు మదినారసియో పరపాతనక్రియ
ల్పోచి వసించు నప్పురి నమోఘబలాన్వితము ల్పరీంద్రముల్. ౧-౧౨౩

శా. ఊకారంబు సవర్ణదీర్ఘయుగళీ యుక్తంబు గావింపుచున్
జోకన్ హ్రస్వముఖస్వరాంకములఁ దా సూత్రంబున న్మాటఁగా

వ్యాకర్తౌముని మద్వచస్సరణి నుత్వాం బచ్చట న్స్వాన మాం
చూఁకారాకృతి త్రిప్రకారముగ మ్రోయుం గాలవిద్వాంసముల్. 3-౧౩౭

2. ప్రాకృతవ్యాకరణము:—

సీ.................

సిద్ధసాధ్యవిశేషబుద్ధస్వరూపతఁ బ్రాకృతవ్యాకృత (ఫక్కియనఁగ)౧-౨౫౦
గీ. ప్రకృతి ననుసరించి పరఁగును జగతిలో, వికృతి యిద్ది వింత వెలఁదియందుఁ
బ్రకృతి నడఁచి వికృతి ప్రబలమై కనుపట్టె, నఖిలగుణసనాథ యబ్జనాథ.
3 ౧౬౭

3. తెలుఁగువ్యాకరణము.

సీ. ... ...

సరళస్థిరకళాప్రశస్తిసద్భావత సరసాంధ్రశబ్దశాసనమనంగ... ౧-౨౫౦
క. గుణవృద్ధు లగుచు రాజిలు, ఫణిరాజశయానుబాములు పఠికించును గా
గుణిగణము వక్రమే యిది, గణుతింపఁగ వక్రతమమె కా యిది యనుచున్.
౧-౩౧౪

ఛందశ్శాస్త్రసంప్రదాయములు:— ౧-౧౦౧
సీ. మత్తమయూరసన్మత్తకోకిలహంసపదభృంగవిలసితభ్రాజితంబు
హరిణీగణోత్సాహకురరీరుతస్ఫీత ముత్పలమాలికాయోజితంబు
బంధురజాతిచంపకమాలికోపేత మురుమణిగణనికరోర్జితంబు
జలధరమాలికాచారుమత్తేభవిక్రీడితరభససంకీలితంబు
మంజులసుగంధిమాలినీరంజితంబు, ననమశార్దూలవిక్రీడితాంచితంబు
లలితసుమగుచ్ఛపరిమళరాజితంబు, సుకవికవనంబు నాఁబరిసొబగుఁగాంచు.
క. అమరెడుకీల్జడ స్రగ్ధర, కొమరుమిగులుపిఱుఁదు దలఁప గొనబగు విపులే
కమనీయతనువు చపలే, రమణీమణి యారవృత్తరత్నాకరమే. ౧-౨౧౯
ఉ. భవ్యతరంబుగా భరణభారవలాంఛితవృత్తియుక్తమై
నవ్యపయోజజాతయమనం బయి యుత్పలమాలికాకృతి
స్తవ్యము గాంచి రాజిలును దైత్యవిరోధిశుభేక్షణాలి త
ద్దివ్యదుదారవైఖరులు తెల్పఁగ నా కగునే విభాకరా. ౧-౩౦౯

జ్యోతిశ్శాస్త్రము:—

చ. కవిబుధచంద్రలోకహితకారకమంగళజీవకేతువై
భవత రిపూత్కరంబు గెడపం గదుఁ గూడిన "కాలసర్పయో

గవిధిఁ" బ్రకాశ మం[illegible] సఖుండలసద్భుజదండ కాండనై
భవముల నొవ్వ మాధవునిఁబ్రస్తుతిసేయఁ దరంబె భాస్కరా. ౧-౨౯౮

క. కరము సుఖం బొనరు బుధ, స్ఫురణంబున జగతి నీకుఁ బొడమినబుధవి
స్ఫురణంబు జగదుపద్రవ,కరణం బని యెన్నవయ్యెఁగా భువిఁ జంద్రా. ౩-౮౨

తర్కశాస్త్రము, ఇతరశాస్త్రములును:—

సీ. మానాదిషోడశమహితపదార్థశోధనవృత్తి గల దను మునివరేణ్యు
సామాన్యముఖములౌ షట్పదార్థంబులు దెలియంగ నది యని పలుకువాని
గర్మవిజ్ఞానము గలిగించు రెండను నిశ్శ్రేయసం బను నేర్పులాని
గర్మంబు జ్ఞానాంగగతి దాల్చు జ్ఞానంబు తారకంబనియెడు తాపసేంద్రుఁ
బ్రకృతిమహదాదితత్త్వసంపద్వివేక
మమర నిర్వాణ మని పల్కునట్టివానిఁ
జిత్తసంశుద్ధి యల(రారఁజేయు)వాక్య
పటిమ యలవడహృద్వీథిఁ బ్రస్తుతింతు. ౧-౧౮

సీ. తర్కపాతంజలకర్కశ ప్రస్తరముండలంబున జిహ్వ బండలాడి... ౧-౩౧

సీ. గౌతమమునిభావకలనచే నొకవేళ నొకతటికణచరానూనమహిమ
నురగేంద్రవృత్తిచే నొకమాటు నొకతేపఁ గపిలవాచంయమోత్కటవిభూతి
వ్యాసవిజ్ఞానసంపత్తిచే నొకపరి నొకతూరి జైమినిప్రకటవృత్తి
వల్మీకసంభవవ్యాహృతి నొకయెడ నొకసారి భరతవాగ్యుక్తిమహిమఁ
బొద్దుపుచ్చును యువజనమోద మమర, మేటియప్పాటి మేడల మేలురత్న
పంజరంబుల నెలకొని ప్రతియెఱుఁగక, గణనమించిన శుకశారికాగణములు.
౧-౬౮

కావ్యము, కావ్యలక్షణము:—

క. నవరసభరరుచిశోభిత, కవిరాజము సుప్రసాదఘటితము నగుచుక్
ధవళాక్షి సమ్మతం బగు,కవిసత్కృతిఁబోలు కేళికావన మొందెన్. ౨-౧౫౦

సీ. క్లిష్టకల్పనలేక కష్టతాదూరమై యసమర్థత నెఱుంగ కప్రతీత
తనుమాని యప్రయుక్తతను రోసి పతత్ప్రకర్ష నైరర్థ్యకఘటన గనక
దృఢపదబంధసంధిస్ఫీతమై సుప్రసాదకాంత్యౌజ్జ్వల్యసమత లలర
వస్త్వలంకృత్యభివ్యక్తులు పొసఁగంగఁ జిత్రవిన్యాసంబు చెలువు గనఁగ
నతులకవిరాజరచితకావ్యము లనంగఁ
జెన్నుదైవాటి చూడ్కి కచ్చెరువు మీఱఁ

బుష్యరథము లసంఖ్యము లొప్పెలుపుమిగులఁ
బురవతంసంబు ద్వారకాపురములోన. ౧-౧౨౫

నాటకము:—

సీ. రమణీయనాయకరత్నబంధురంబు నవవిధవస్తువైభవయుతంబు
శ్రీకరాంకాంచత్పతాకాభిరామంబు సురుమంగళార్థపదోజ్జ్వలంబు
దీవ్యత్ప్రపంచసంధిప్రాథిలసితంబు నీహామృగభిదావగాహితంబు
గగనావలంబివాక్యస్ఫూర్తిమహితంబు మధురవాక్యవిజాలమానితంబు
చిత్రసదలంక్రియాగణోజ్జీవితంబు, సద్భుతరసాఢ్యపాత్రంబు నాత్తదోష
పాటనంబును నగు చొప్పి నాటకంబు
క్రియఁ బ్రకాశించు నొకదివ్యగృహ మొనర్చి. 3-౧౯3

మఱియు సీతనికవిత్వమునందు సంస్కృతాంధ్రపదములు సమముగ నుండి
మిగులఁ గర్ణరంజకములుగా నుండును.

సంస్కృతపదములకు:—

చ. పలికి గళన్మరందరసబంధురగంధరసాంధబంభరా
కలితరవంబులం బ్రసవకమ్రవిసమ్రరసామ్రతామ్రకో
మలనవపల్లవగ్రసన మంజుకషాయితకంఠకాకలీ
కలకలకంఠనాదములఁ గ్రొత్తతటాలున నుల్లి యుల్లియుర్. ౨-౨3౬

కేవలసంస్కృతశ్లోకము:—

శా. నేత్రమ్మీలన మశ్రుచైత్యవిరతం నిష్కంపతాం స్విన్నతాం
గాత్రం యాతిచ హృష్టరోమచయతాం కంపైకసంపన్నతామ్
పాత్రం దుశ్ఛవిసంగతే ర్భవతి సద్వక్త్రం చతైశ్వర్యభా
జీత్రాత్మప్రభవామణే స్సుమజని గ్రీవా వ్యయోగక్రమాత్. ౨-౫౬

అచ్చ తెనుఁగు:—

క. దుగదచ్చిలెక్క కిక్కగు
మొగములరా కాసితేనిముద్దుం జెలిమే
ల్నిగనిగలు మిగులు మొగమున
సొగసులనగువగలు నిల్ప సొగయనిదొరకుర్. ౧-౮౪

సీ. ప్రామిన్కుగమితమ్మిపట్టు ప ట్టగునంచ యంచ తేజీజేనిఁ గాంచు వేల్పు
వేల్పురాఆచాయ వెలయుచక్కనితండ్రి తండ్రి నెఱుంగకతనరుప్రోడ

ప్రోడచేరువకాం‌ద్రఁ బ్రోచుమీఁదటిగిడ్డి గిడ్డిముందలనుండుదొడ్డజంత
జంతరక్షసికాననదొంతు తేర్చెడుచిచ్చు చిచ్చుకన్గలవాని నచ్చుజోడు
జోడుకన్నుల సెకఁ జల్వఁ జూపుమేటి, మేటిసుశివాలుధాల్చిన మేలుబంతి
బంతివలె వ్రేల బలుకొండఁ బట్టిదిట్ట, దిట్టముగ నేలు నవ్వీడు తెలివిమీఱ
౧.౮౧

ఉ. తావులమోకచూవిగమితావుల గొజ్జఁగనీరుయంత్రముల్
క్రేవలఁ జిల్లఁగాఁ జిగురుఁగేదఁగి పూదడిగట్టి వట్టివేర్
పైవటిలారు చెంగలువపందిరి చెందొవరేకనంటి క్రొ
మ్మ్రోవులచందువాపొగడమొగ్గలసిగ్గుల చప్పరంబులన్ ౨.౨౩౮
ఇందు యంత్రముల్ అనుచోట జంత్రముల్ అనఁదగును.-

శ్లేషకవిత్వము.

గీ. అగు మహాపద్మపద్మశంఖాదినిధులు
కొలఁకు లిరవొంద నీలముకుందనిధులు
సౌధములు గుదనిధులను జారువనులు
వరనిధి యనంగఁ బురమంత వఱలుచుండు ౧.౮౨

సీ. గుణవృద్ధిపదవృద్ధగోత్రవిఖ్యాతమై పాణిని గ్రంథంబుపటిమ గాంచి
నానాత్మజీవవిజ్ఞానకారణ మాచు నక్షపాదీయంబు ననుకరించి
కర్మజన్యాపూర్వధర్మప్రకాశమై జైమినివ్యాహృతిచ్ఛాయఁ బూని
సద్వేతుణాక్షీణసమ్మోదహేతువై వ్యాసవాచార్భటి వన్నెకెక్కి
కవిత నవరసఫలకమై ఘటితమత్త, శిఖినధు వ్రతవిలసితస్ఫీత మగుచు
వసమకవిరాజకావ్యంబు ననుకరించి, చూడనింపొందుచనచటియాక్రీడవనులు
౧-౯౭

చ. సరసులపొంత హంసగణసంగతి సేయుచుఁ బద్మగహ్వరాం
తరముల నుండుచుం దనువు దాళుటకై భువిలో నదర్శన
స్ఫురణగఁ బువ్వునీరు పలుచోటుల భిక్షయొనర్చు నీకు ని
వ్విరహులమీఁద నెట్లొదవె బెట్టుగఁ గ్రోధరసంబు భృంగమా. ౩ ౧౨౭

సీ. జారసంకల్పంబు దూలింపఁగాఁ జేసి చోరుల మూలకుఁ జేరఁగఁ జేసి
సన్మార్గమెల్లను సత్ప్రకాశముచేసి పంకజావళిఁ బటాపంచ చేసి
యరిజాలములనెల్ల నండవాయఁగఁ జేసి యాశ్రితద్విజరాజి నలరఁ జేసి

పరతమోగ్రంథుల గిరిగుహల్ సొరఁజేసి ధర్మసంస్థాపన దనరఁజేసి
ఖరకరుఁడు మున్ను చేసిన కాకఁ బాసి, యలరి సద్వర్గ మెల్లను మెలఁగఁజేసి
కువలయానంద మొనరించెఁ గూర్మిఁజేసి, యార చల్లనిరాజు దీవ్యత్ప్రకాశి.

యమకమునకు:—౧- ౧౧౬. ౩_౫౮

సీ. నగరాజు నైనఁ బన్నగరాజు నైనను ధైర్యవాక్పటిమలఁ దఱుమఁగలరు
రుద్రుని నైన సముద్రుని నైనను శౌర్యగాంభీర్యాప్తి జయపఁగలరు
ఇంద్రుతో నైన నుపేంద్రుతో నైనను భోగభాగ్యస్ఫూర్తిఁ బోరఁగలరు
అజునితో నైనఁ జిత్తజునితో నైనను నిర్మాణరూపము ల్నెఱపఁగలరు
ఘనులు సర్వక్రవిక్రమక్రమమదారి, చక్రదళనక్రియావక్రజయపరాక్ర
మక్రియోగ్రాముద్ర నిర్నిద్రమద్రయశులు, శూద్రు లప్పూరిఁ గలరు విశుద్ధమతులు.

క. మృదుపద మై మాధుర్యాస్పద మై చెలిజంఘ రసము చాలఁగఁ జిలుకున్
మృదుపద మై మాధుర్యాస్పద మై యలరారు రచనవఱువు దలిర్పన్.

అనుప్రాసము:—౧- ౯. ౧- ౧౭౨

సీ. వెలిమబ్బు బలుసుబ్బు వడిగెబ్బు రుచి నబ్బురం బొసంగెడు వసనంబుతోడఁ
దెలిచెట్టు వలిగట్టు వెలిపట్టు వెలివెట్టు మేలిచాయలతోడి మేనితోడ
బలుమేనితో వఱేని చెలు వేసఁ దెగఁ బూనినగఁబూను దిఱునవ్వు మొగముతోడ
నునువంకగల పొంకమునఁ గొంక కకలంకకాంతు లీనెడు పువ్వుఁగబరితోడ
పీడని యపార కారుణ్యవృష్టితోడ, నింపుగ వసింపు నాహృదయంపుమేడఁ
దొంటిచదువులగమి కాని యుంటిగరిత, గరితరతనంబ నాయంబ గురునితంబ.

లోకోక్తులు నర్థాంతరన్యాసములు:—

అభ్యాగతః స్వయం విష్ణుః
లుబ్ధులకు సౌఖ్యం బబ్బునే స్వప్నమైనన్. ౪_౯౨
జడమతు లైన వారలకుఁ జక్కఁగఁ జిక్కునె సద్విచారముల్. ౧-౧౭౦
ఉచితస్థితిఁ గాంచ జడుండు నేర్చునే. ౪-౧౦౭
పూఁబోఁడు లధికసాహసలు గారె. ౨-౧౪౭
జడునకు విజ్ఞాన మబ్బునెట్లు. ౩-౧౦౫
విధాతృఁడు విధించిన కార్యము రిత్తవోవునే. ౩-౧౧౫
త్రోలఁగ దెచట బాధ రాగదోషత గొన్నన్. ౧-౩౦౭

వర్ణనలు:—అక్కడక్కడఁ గావ్యములలో నుండఁదగిన యష్టాదశవర్ణనములును జూపెను.

కథాంశము:—శ్రీకృష్ణుఁడు కాళిందీకన్యను వివాహము చేసికొనిన చరిత్రము.

కవి తా నాంధ్రవ్యాకరణమునకుఁ గొప్పవ్యాఖ్యానము చేసియుఁ గవిత్రయప్రయోగములకు మించిన దారులు కొన్ని త్రొక్కినాఁడు. వానిలోని గొన్నిటినిఁ దనవ్యాఖ్యానమున సమర్థించెను. అందు విసంధికిఁ గొన్నియుదాహరణములు:—3-౭ లో, నీవు-అరసి; ౧ ౨౧౭ లో, మంజుపదము-అలభుజంగప్రయాతము; ౧-౧౧౬ లో, పోరగలరు-అజునితోనైన; ౧ ౧౮౭ లో, గుబ్బల్-అప్రకృత; ఇట్టివిమఱికొన్ని గలవు. ఈవిషయమై తాను దనకావ్యమందు

౧-౯౮ లో "అసిద్ధోపమత విసంధితయు గుణతఁ బరఁగె నరిదిగక.

౧-౧౮౮ లో "మానదువో విసంధితక-" అనియుఁ జమత్కరించినాఁడు.

అహోబలపండితీయము 187 పుటలో "సంధ్యభావోపి నదోషాయ" "సంధి లేకుండుటయుఁ దప్పు గాదు" అని సమర్థించెను. ఆప్రకరణముం బట్టి చూడ నీవిసంధి వాక్యాంతపాదాంతంబులందు దోషము కా దని భావమయినట్లు తోఁచుచున్నది.

తత్సమాచ్ఛులకు సంధి:—

౧-౧౭3 సరసతెనకల, ౨-౨౧౨ ఆపదెడసి, ౨-౧33 మననీలవేణిదె, 3-౧3౨ వ్యాకర్తామున్ని, ఇత్యాదులు చాలఁ గలవు. దీనివిషయమై అహోబల పండితీయము 189 పుటలో "సంస్కృతసమాంతస్థిత స్యాచోపి క్వచి త్సంధిః- (తత్సమపదాంతములందున్న యచ్చునకును గొన్నిచోట్ల సంధి రావచ్చును) "గంగనుకాసె- శ్రీరంగభర్తంచు-శౌరిచ్ఛుభములు. "ఇత్యాదికవిప్రయోగాత్-" అని యున్నది.

ఉత్తమపురుషైకవచననకారసంధి:—

౧-3౨3 ఉదయమంది తనంతపదంబుగంటి, అందితిఁ + అనంతపదంబు.

౨-౨3౦ నిల్పితింతవడి. నిల్పితిఁ + ఇంతవడి.

3-౧౬౯ పోయితప్పుడు- పోయితిఁ + అప్పుడు.

దీనివిషయము, అహోబలపండితీయము 190-194 పుటలలో నిట్లున్నది.

ఉత్తమపురుషేతు "ప్రాయస్తు స్యాత్క్రమాదిక స్యైతః" ఇతి సూత్రేణ

సంధిః. చేసితినచ్యుతార్చనము=చేసితచ్యుతార్చనము."(పైసూత్రమున ప్రాయః అనుపదముచే) "కొలిచితినబ్ధిజన్-కొలిచి తబ్ధిజన్. ఇత్యాదౌ విభాషేతి ప్రయోగతో వగంతవ్యమ్."

ఇంతియుకాక, యీవిషయమునఁ గవిబ్రహ్మ తిక్కనసోమయాజి భారతము విరాటపర్వములో "సైరించి తీవుగాన (5-250) అని ప్రయోగించెను. దీనికి సంస్కృతభారతములో విరాటపర్వము ౭౧-౨౩ శ్లో. "అపరాధ మిమం క్షమే' అని యున్నది. తిక్కనసోమయాజికిఁ గృతియిచ్చిన కేతన దశకుమారచరిత్రములో ఆ. 7 పద్యము 52. (నేను) "పొందఁజేసితింక.....ఎడయాడఁ గంజొచ్చెద." అనియును-పిదపఁ బ్రామాణికకవులలో నగ్రగణ్యుఁడగు నేఱాప్రెగ్గడ- హరివంశము, ద్వితీయభాగము ఆ ౮-౧౬౯ లో "నేను దొడరితిపుడు" అనియుఁ బ్రయోగించిరి.

కూఁతురి:—౧ ౧౦ సొంపులకూఁతురి; 3 ౧౯-౨, 3-౧౯౮ లో, కూఁతున్ అనియే యున్నది.

మువర్ణకలోపము:—౧-౨౧ శయ్యోపకరణసంసర్గ నిలిపి. ౧-౨౭3 స్పర్శ. ఇత్యాదులు గలవు.

వులోపము:—౨-౮ శ్రమాంబు.

మఱికొన్ని:—౨-౧౭౮ మూయునకు, ముయు (పీనులుముయవచ్చి) ౨-౧౦౮ కొప్పున నున్నగా నియను ౨-౩౨౦ నెట్లయినఁ గానిము. ౧-౨౩౮, 3-౧౭౬ మతల్లికి, మత్తల్లి- 3-౮౬ చఱకు-"చఱకగువింటిబల్మిఁ గొని సారము జాఱఁగ"-చేరు,చారు మొదలగువానివలె రూపాంతరమున్నదా. కుమారసంభవము రెండవభాగము ౧౦-౪౮౬ అ-చ్చరువు అని యతియందున్నది. ఇద్దాన లక్ష్యలక్షణగ్రంథముల నొక్కకవి రచించినప్పుడు రెండిఁటికిఁ బరస్పరవిరోధ మున్నంతమాత్రమున నాగ్రంథము లొక్కరు రచియింప లేదనునూహ నిరాకరము.

౧ ౫౯౧"బృంగితపించి తత్తనువు వీడిన" అనియున్నది. ఈగ్రంథమునందే షష్ఠాశ్వాసమున "బ్రుంగి...భూధరము" అనియే యున్నది. కావున "బ్రుంగి తపించి తత్తనువుఁ బోవిడి" యనుట సరళపద్ధతి.

౫-౧౧౫ గీ...దోసమేమి,యవతెయేనియు వెన్నని యవ్వనాథ్య" అని యున్నది. "యెవ్వతేనియు వెన్నని యవ్వనాథ్య" అని తోఁపవచ్చును గాని

యవ్వనపదము సంస్కృతసమాసమం దుపయోగించుట యశాస్త్రీయము కావున "అతివ యేదియు వెన్నుని యావనాఢ్య" అని కాని "అతివ యెవతెయు వెన్నుని యావనాఢ్య" అని కాని, లేదా "ఏవనితయేని వెన్నుని యావనాఢ్య" అని కాని యనినచో సరిపోవును.

౨-౭౬ మాత్రపితరులు అనుచోటఁ మాతరపితలు అనఁదగును.

ఛందోవిశేషములు:—

౨-౩౫ కాంతకు- తలపోంతలు- బట్టాంతలు- రోంతలు- అని దీర్ఘపూర్వబిందుప్రాస మిందుఁ గలదు. కాని యట "కాంతకు" అనుచోట మొదటిపాదమునఁ "నాతికి" అని సవరించినచో నర్ధబిందుపూర్వకప్రాస మగును. మాతృకలోఁ "గాంత" కనియే కలదు. దీనింబట్టి దీర్ఘపూర్వకబిందుప్రాసము ప్రాచీనతమకావ్యలక్షణ మనువాదము పరాస్తము.

రలయతి:—౧-౧౦౧ లో- గీ. లలితసుమగుచ్ఛ పరిమళ రాజితంబు ౧-౨౩౬ లో- రాణగాంచిన నాయింటిలక్ష్మి రావె. ౧-౨౮౭ లెక్కింపఁగరాదు మాధురీగుణమనుచుఁ. ౨-౧౯౭ లలితవైఖరిగనియు నబ్రంబుగాఁగ.

ఈవిషయము- అహోబలపండితీయము 137-38 పుటలలో సాధించుచు, "ఏతేన రాయంచకాళ్ళఁ దాలకయమున్న" ఇత్యాదికవిప్రయోగానాం న కించిద ప్యసామంజస్య మితి ధ్యేయం" అని తనభావమును సోదాహరణముగఁ బ్రకటించినాఁడు.

మువర్ణయతి:—

౨-౧౦ గసు। ర్పుష్మొయి పైఁడిదువ్వలువ మూఁత దలిర్పగ-

౨-౫౭ క. ముదమున లోకంబులెల్లఁ బొగడుట నిజమై-

౨-౨౧౦ ఇ। మ్మదితకుఁ దత్పదానుగత భూరిభుజంగ విషాగ్నికీల-

మొదలగునవి కలవు.

ఈకవి తనశృంగార ప్రధాన మగుమహాకావ్యమునందు శ్రీమహావిష్ణువు పరతత్త్వ మనియును (I-278) అదిసాధింప జ్ఞానభక్తులు సాధన మనియును (I-281) జెప్పి విష్ణుభక్తినిగుఱించి యిట్లు చెప్పెను.

సీ. బహుసంభవార్జితబహుపాతకవ్రాతవిపినమహావహ్ని విష్ణుభక్తి
మానసరాగాదిమాలిన్యపరిహారవిమలాంబుపూరంబు విష్ణుభక్తి
తాపత్రయోదారదావవైశ్వానరవిపులధారావృష్టి విష్ణుభక్తి

చతుర్థనిక్షేపసంపాదనక్రియావిదితాంజనంబు శ్రీవిష్ణుభక్తి
సకలసత్కర్మసాద్గుణ్యసంపదలకు, వేల్పుమొదవులమేల్బంతి విష్ణుభక్తి
సద్గురుకటాక్షసముపాత్తసాధుబోధ,విద్యలకు నెల్లఫలము శ్రీవిష్ణుభక్తి 3-౨౦౨

ఈమహాకావ్యమునకుఁ బరిషత్తువారెంత ప్రయత్నించినను రెండవ ప్రతి దొరకలేదు. దొరకిన ప్రతిలో లుప్తభాగము లున్నతావులఁ గొన్ని పూరించి వానికిఁ 'గుండలాకారచిహ్నము లుంచినాఁడను. లేఖకదోషము లధికముగా నున్నవి. కేవలము దుష్టము లని తోఁచిన వానిని దిద్ది మిగిలినవానికి మాతృకలోని స్వరూపములు క్రిందఁ జూపితిని. ఇది యాఱాశ్వాసముల గ్రంథము. ఈప్రథమభాగమందు మూఁడాశ్వాసములు మాత్రమే యున్నవి. మిగిలిన మూఁడాశ్వాసములును రెండవభాగముగాఁ బ్రకటింపఁబడును.

ఇందుఁగల మఱికొన్ని విశేషములును, ఉత్తరభాగవిశేషములును, ద్వితీయభాగపీఠికయందు వివరింపఁబడును. గ్రంథసంస్కరణమందును, పీఠికయందును గల గుణదోషములగుఱించి వేఱె మనవిచేయ నక్కఱలేకుండ నీమహాకవి పద్యము నే యిందుఁ బొందుపఱుచుచున్నాను.

ఉ. తప్పనిచోటఁ దప్పనుచుఁ దప్పియారస మూనఁబోకుఁడీ
తప్పినఁ దప్పు గల్గె నని తప్పనిసత్కృప మీరు దిద్దుఁడీ
యొప్పు టొకింత గల్గ మది నుబ్బుఁడు పండితులార మీకు నేఁ
దప్పనిశిష్యుఁడన్ గురులఁ దప్పిన శిష్యునకీర్తి కీర్తియున్. ౧-౨౯

ఇట్లు, భాషాసేవకుఁడు,

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి,

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యస్థానపండితుఁడు,

పీఠికాపురము.

—: విజ్ఞాపనము :—

ఈ కాళిందీకన్యాపరిణయము మాతృక పరిషత్కార్యనిర్వాహక సభాధ్యక్షులగు మ॥ రా॥ జయంతి రామయ్యపంతులుగారు తాము డిప్యూటీకలెక్టరుగా నున్నపుడు వినుకొండతాలూకాలో సంపాదించినారు. కాగితపుఁ బ్రతి; ప్రాఁతగిలినది. నడుమ నడుమఁ గొన్ని పత్రములు లేవు, పద్యములు లేవు, పద్యములలోఁ గొన్నితావుల వాక్యములు లేవు, వాక్యములలోఁ బదములు లేవు. కొన్నిపదము లర్థముకాని విధమున లేఖకప్రమాదమున వైరూప్యముం బొందినవి. చూ పుట ౮౩ పద్యము ౩౫ "సంకుసకసద్గృహగ్రామసంకులంబు." ౩౧ పుట ౧౯౫ పద్యము "యకుయిగ్గుగుణస్ఫూర్తి" – ఇత్యాదులు. రెండవ ప్రతికై యత్నించితిమి, గాని, దొరకలేదు. ఉన్నదానితోనె యీ ప్రథమభాగ మతికష్టముపైఁ బుస్తకరూపమున నింతమాత్రము ప్రకటింపఁగలిగితిమి. తక్కినమూఁడాశ్వాసములను గ్రమముగ ద్వితీయభాగముగఁ బ్రకటింప యత్నించుచున్నారము

ఈమాతృక శార్వరినామసంవత్సరము (శక ౧౮౨౨) ఆషాఢ బ౨ భృగువారము వఱకు ప్రభంజనము వేంకటసుబ్బయ్యశాస్త్రిగారి కుమారుఁడు లక్ష్మీనారాయణగారు వ్రాసినది. రామయ్యపంతులుగారు వినుకొండ తాలూకాలోని ముప్పడివరమున సంపాదించిరి, కాని, వ్రాఁతకాఁడు చివర—

సీసమాలిక. శ్రీమించుతూర్పునసిరులకుఁబట్టైనకులిశాయుధునివీడుగొత్తపాడు
ఆగ్నేయదిశయందు నఖిలవేదాంతార్థమహిమకునిలయంబు మైలవరము
దక్షిణదిశయందుఁ దనరోలఁగూలంగఁ బెద్దజమ్ములమడక సౌజన్యమడక
నైరుతిపార్శ్వాన నరులనర్థులపట్ల పురుహూతుపురమెట్ల పూరిమెట్ల
రాజిల్లుకొండలరాయనిపాలెంబు భోజనానకుఁ గల్పభూరుహంబు
వాయవ్యదిశయందు వనర గోకనకొండ నిరతార్థిజనులకు సిరులునిండ
ఉత్తరభాగాన నున్నతస్థితిఁగాంచె నాగులవరము భూనాగపురము
ఈశాన్యదిశయందు భాసిల్లుకీర్తిచేఁ గవికల్పవల్లి కూకట్లపల్లి
అష్టపురపద్మమంతరస్థాయియైన, శాశ్వతైశ్వర్యముల కెల్ల సదనమైన
ప్రబలినారాయణపురంబు పాలకడలి, పట్టిమెడనున్న నవరత్నపథకమనఁగ.

సీ. జానకీపతి చేతసజ్జరొట్టెలపాలు కొంపలకప్పెల్ల గోడ్లపాలు
సంవాసములు దొంగజాగిలంబులపాలు నయనముల్ జాగరణంబుపాలు
గట్టిపాత్రపుఁద్రాళ్ళు కట్టెమోపులపాలు మృదువైనచేతులు ముండ్లపాలు
భూరిసంధ్యావిధుల్ బురదనీళులపాలు నాలుక దీనోక్తిమేనుపాలు
ఘనతరస్నేహ మది ధూర్తజనముపాలు, చిత్తమేవేళ నతిదీర్ఘచింతపాలు
హరిహరీ దేహమంతయు నలఁతపాలు, మైదవోలున నుండుట మాకుఁజాలు.

అను రెండుపద్యములను వ్రాసియుంచెను. ఇందు ముమ్మడివరము కనఁబడదు. పైగ్రామములలో నక్కాలమునఁ బండితులు భాషాభిమానులు నుండెడివారేమో, కవివంశమువారెవ్వరైనఁ గాని యితరులు గాని యీపుస్తకప్రతిని సంగ్రహించి యుండిరేమో యనునాశ కలుగుచున్నది. లక్ష్మీనారాయణగారు వ్రాసినప్రతికి మాతృక యేమై యుండును. ఎవ్వరైన నాప్రాంతముల వారీపుస్తకమునకై యత్నించి సంపాదించి మాకుఁ బంపి యీపనిలోఁ దోడ్పడుదు రని కోరుచున్నాము. ఇక్కవి పండితుఁడు, బహుశాస్త్రవేత్త, అట్టి యతని గ్రంథమును యథామతిఁ బరిష్కరించుట సాహస మగును. మేము రెండవభాగము ముద్రింపఁబోవునప్పటికి దీనిప్రత్యంతర మెవ్వరైనఁ బంపినచోఁ గృతజ్ఞులమై యుందు మని విన్నవించుచున్నారము.

కార్యదర్శి,
ఆం॥ సా॥ పరిషత్తు, కాకినాడ.

విషయసూచిక.

శ్రీరస్తు

కాళిందీకన్యాపరిణయము.

ప్రథమాశ్వాసము*

దప్రణిపాత నెన్నెదన్.

సీ. నవరత్నకీలితసవ్యకంకణఝుణత్కారికరాబ్జయుగ్మంబుతోడ
బంగారురంగులఁ బొంగార మెఱఁగెడు కమనీయభూషితాంగంబుతోడఁ
జాయఁజెందగు(?) సేవసేయుకైవడి మేల   నివనజంబుతోడ
ముఖకాంతిజలమత్స్యములఁబోలు కన్నులఁ జుంబించు కరుణారసంబుతోడఁ
గాననగుచును నిజభక్తకల్పవల్లి, రామవామాంకతలభాసురతనువల్లి
మల్లికామృద్వి సీత (భామామతల్లి), కరుణ రక్షించు నను మమ్ముఁగన్నతల్లి.

సీ. రాముదేహమునకుఁ బ్రాపౌట నాత్మశేషత్వంబుఁ దెలుపు లక్ష్మణమహాత్ము
నతిశుచిగుణసంపదాస్పదత్వముఁ బూని నిజశంఖభావంబు నెఱపుభరతు
సద్వృత్తతామనో   నిజచక్రరూపంబు మెలపు శత్రుఘ్నవీరు
నిజకణ్వభావంబు నిజసహాదరుమాని రాముఁజేరుటఁజూపురాక్షసేంద్రుఁ
గామరూపసమాసక్తిఖితలవృత్తి, నాత్తదివిజత్వ మంచఱ కాత్మమెఱయఁ
జేయుధన్యులనలయాం(జనేయము)ఖ్య, రామభక్తులమదిలోనఁ బ్రేమఁదలఁతు.

క. ప్రాజ్ఞుల విశ్వానిఁ దైజసుఁ, బ్రాజ్ఞుని సౌమిత్రినేష భరతాహ్వయునిం
దజ్ఞస్తుతు శత్రుఘ్నస,మాజ్ఞ స్తది నెంతు నీప్సితార్థము లొదవన్.

సీ. ప్రచ్యవత్సం(?)   త్తవిరుద్ధవర్ణాతిసంరుద్ధ మగుచు
నప్రతీతం బౌచు నతివేలముఖ్యార్థహాతియాచును బ్రకర్షహాని యగుచుఁ
†బ్రతిహతవృత్తమై ప్రక్రమభంగమై వ్యాకీర్ణవాక్యసంవాస మగుచు
నవిచారితవిధేయమై   చర భిన్నమై హేయతాపన్న మగుచుఁ
గుకవికావ్యంబుకైవడిఁ గూలె లంక, యేమహాత్మునివాలాగ్ని యేర్చునపుడు
నతని సేవింతురామనామైకపేయు, నానతవిధేయు ననపాయు నాంజనేయు.

శా. లంకాలంకృ   ణోల్లాసోరువాలాగ్ని ని
శ్శంకుండై కపిసార్వభౌముఁడు ధరాజాతామనశ్శోకధూ
మాంకజ్వాల గతావశేషముగఁ జల్లార్చె న్విచిత్రంబుగాఁ
గైంకర్యార్చితరామచంద్రుఁ డతఁ డుత్కంఠ న్నముం బ్రోవుతన్.

---

* మొదట గ్రంథపాతము గలదు. †బహతవృత్తమై-మూలము.

చ. జలరుహనాభనాభిజలజాతమధువ్రతభావ మూనుటం
గలిగెను గూఁతు కేల్గొనెడు కామన మాట వహించు టారయన్
జలరుహసూతి నీ కనుచు శారద తచ్ఛనలాడ మాటికిం
గలకల నవ్వు ధాత   మెప్పుడు మాకు నీవుతన్.

చ. కన దతిచిత్రత న్మృదులగాత్రమునం దొకగుబ్బ కర్కశం
బన దృఢసాహితీమయత నందుట మార్దవవాసగీతమై
తన రెడుగుబ్బ రెండవది దాల్చె దృఢత్వము చాల (వింతయూ)
ననుచును మాటబోటికుచ మంటెడు నవ్వ మదిం దలంచెదన్.

చ. అతికఠినంపుఁ దర్క మగునారయ నీమరదాళి తత్కృతా
హతులను సీత్కృతు ల్వొడమె హా మధురోష్ణము బ్రహ్మకాం
లేని సౌఖ్యముల పట్టయి తేనది యాననంచు నే
యతివ మృదూక్తిఁ బల్కు విధి *నవ్వరవర్ణిని వాణిఁ గొల్చెదన్.

సీ. వెలిమబ్బుబలునుబ్బు వడి గెబ్బు రుచి నబ్బురం బొసంగెడు వసనంబుతోడఁ
దెలిచెట్టు వలిగట్టు వెలిపట్టు వెలివెట్టు మేలిచాయలతోడి మేనితోడ
బలుమేనితోవ తేనిచెలువేని దెగఁబూనినగఁబూనుచిఱునవ్వు మొగముతోడ
నునువంక గలపొంకమునఁ గొంక కకలంక కాంతు లీనెడుపువ్వుఁగబరితోడ
పీడని యపారకారుణ్యవృష్టితోడ, నింపుగ వసింపు నాహృదయంపు మేడఁ
దొంటిచదువులగమికానియింటిగరిత, గరితరతనంబ నాయంబగురునితంబ.

చ. సిక నెలకొన్న (క్రొన్నెలను) సింగపుగో రని సారె కుల్కు కై
మొకము నిరీక్షణద్వయము మేనకకూఁతురి బెళ్కుఁజూపుచా
యకు మరలించి దాని కుడియారని సిగ్గు ఘటిల్లఁ జాపల
ప్రకటత మానఁజేయు గిరిరాజసుతాశ్రయ నాశ్రయించెదన్.

శా. పంచబ్రహ్మసమాఖ్యపంచపృథివీవాక్యాదితత్త్వాధిపో
దంచత్పంచమహార్ణశోభితసురాధ్యక్షత్వసంశోభితుం
బంచాక్షర్యభిధానమంత్రవిదితుం బంచాక్షరాద్యక్షరా
కించిద్బోధితు సాంబు నేమనములోఁ గీర్తింతు (నశ్రాంతమున్).

చ. మగఁడు సగంబుగాఁ దపము మానక చేసియుఁ దత్ప్రియత్వముం
దెగఁగొని మేటిచట్టునకుఁ దీవ్రపుఁ గూరిమికూఁతు రేనియుం

---

*యువ్వరవర్ణిని-మూ.

డగు లగువారి నేరములు తాళుచుఁ గోరికె లెల్ల నీను నే
మగువలమేలుబంతి (శాంభ)వి మమ్ము నేదుర్తన్.
చ. అతనువిభూతి నై నలఁదినంతన తద్విజయంబు గల్గ దే
నతనువిభూతిమూర్తిమతి నై యతనిన్ జయలక్ష్మి చెందఁగాఁ
బ్రతినవహించి తద్గతిని బాయక నాయకు నై సగంబు
. సుందరీమణి మనంబున నెంతు నభీష్టసిద్ధికిన్.
గీ. వత్స మొక కేల నొకట మువ్వంకకోల, శిరమునందుండు తెల్లచేసినజలంబు
పశుపతిత్వంబు నీకసంబంధమెట్లు, లనుచు గేస్తుని నగు చెలి నాశ్రయింతు.
మ. తృణ(తుల్యంబగు) బుద్ధిజాడ్యతమ మెంతే దూర నై పోవఁగాఁ
దృణమాత్రంబుగ విద్యలిచ్చి జడులన్ దీవ్యత్కృపం బ్రోచు శే
గుణమా నా కని ముజ్జగంబుల కసంకోచంబుగాఁ దెల్పఁగాఁ
దృణమాత్రాపచితిం బ్రమోదిలుమహా(దేవుం బ్రశం)సించెదన్.
శా. శ్రీరామాయణకావ్యకల్పలతికాక్షీరాంబురాశిన్ మహో
దారుం బ్రాకృతశబ్దశాసను గుణాధారు న్నమస్కారసం
భార ప్రక్రియఁ దృప్తిచేసెద మహాభారత్యఖండాన్వయో
(ద్ధారున్ స్ఫా)ర వచోవిలాసు మదిలోఁ దార్కొండు నావ్యాసునిన్.
గీ. ధరణి కేతెంచు కవితాభిధానహంసి, కతులవిశ్రాంతిభూము లై యద్రసజ్ఞ
లనెడిసరసులు క్రమమున నబ్బె నట్టి, యార్యవర్యుల వాల్మీకి వ్యాసు నెంతు.
సీ. మానాదిషోడశమహితపదార్థ శోధనవృత్తిగల దను మునివరేణ్యు
సామాన్యముఖములౌ షట్పదార్థంబులు దెలియంగ నది యని పలుకువాని
గర్మవిజ్ఞానము ల్గలిగించు రెండును నిశ్శ్రేయసంబను నేర్పులాని
గర్మంబు జ్ఞానాంగగతిఁ దాల్చు జ్ఞానంబు తారకం బనియెడు తాపసేంద్రుఁ
బ్రకృతి మహదాదితత్త్వసంపద్వివేక, మమర నిర్వాణమని పల్కునట్టివానిఁ
జిత్తసంశుద్ధి యల(రారఁజేయు)వాక్య, పటిమ యలవడ హృద్వీథిఁ బ్రస్తుతింతు.
గీ. ముదము ద్రష్టకునొసఁగుచుమూలకార, మర్మభేదన మొనరించుమహిమగాంచు
నేమహాత్ముని దర్శనం*బిచ్చు లోనఁ, జాలఁ బ్రార్థింతు నయ్యహిసార్వభౌము.
గీ. కూడు నెవ్వానిసద్వృద్ధి గుణనిబంధ, నంబు నాద్యంతముల వివృతంబు సంవృ
తంబు వివృతంబె కడుసంవృతంబు మాన, నట్టిపాణినిమునిచంద్రు నాశ్రయింతు
సీ. త్రిప్రకారత నాత్మ దీపితంబుగఁ జేసి మూఁడుగుణంబులు మొనయఁ జేసి
పటుతరజీవికోపాయవృత్తు లమర్చి సాంగరూపక మెసంగంగఁ జేసి

*బిచ్చులోన - మూ.

యుచితనానావర్ణయుక్తు లొప్పఁగఁ దీర్చి యుత్తమాధికభేద మొనరఁ జేసి
మఱియు నలంకారమంజిమ ల్వెలయించి శయ్యోపకరణసంసర్గ నిలిపి
తెలివి శబ్దార్థమయకావ్యదేహరచన, చేసి నిర్దోషభావతఁ జేసి విధికి
నవమతియొనర్చు కాళిదాసాద్యనేక, సుకవిమూర్ధన్యులనుతింతుఁ బ్రకటసూక్తి

చ. ప్రకృతియుగంబు దీర్చుమునివర్యులకు న్నముఁ డైనపుణ్యుని
న్వికృతికి శిక్షగాఁగఁ బదవిద్య రచించినవాని నంధ్రవా
క్ప్రకటకవిత్వకల్పతరురాజముబీజము సర్వవాక్యశా
సకబిరుదాంక నన్నవిచక్షణచంద్రు నమస్కరించెదన్.

గీ. ప్రాణివర్ణకతద్ధర్భవ్యనామ, సరళపరుషామహన్మహాత్ స్థిరమయాంధ్ర
వాగ్జగత్కర్త భూకవివాగ్వినేతఁ, జాఁగి మ్రొక్కెద నల శబ్దశాసనునకు.

గీ. వికృతికాధారతవహించి వికృతరహిత, శుద్ధభావత బ్రహ్మంబుసాబగుఁ గాంచి
జగములోనఁ బ్రకాశిల్లు సర్వవిదులు, నన్నయాథర్వణాద్యుల సన్నుతింతు.

గీ. ఎన్న వికృతివివేకంబుఁ గన్నవాని, కమరు భావిక్రియాజ్ఞాన మనుచు జ్ఞాను
లభినుతింపఁగ వెలయు మహర్షితుల్యు, సన్నుతింతు నథర్వణాచార్యవర్యు

గీ. *సరసమతిశబ్దశాసనజాతమాత్ర, నంధ్రకవితాశిశువుఁ బ్రీతియమరఁ బెనిచి
చాలఁ బ్రౌఢ నొనర్చినచతురమతులఁ, దిక్కయజ్వాదికవులఁ గీర్తింతుఘనుల.

ఉ. అప్పటివారలే నుతుల కర్హు లనర్హులు సన్నుతింపఁగా
నిప్పటివార లన్న నది యెంతటిమాట యఖండపాండితుల్
దప్పని కారణంబు లగుఁ దద్భజనంబున కంచు నెంచి నే
నిప్పటిపండితోత్తముల నెంతు నిరంతరభక్తియుక్తతన్.

మ. గుణదోషంబులఁ దెల్పిలేనిఖిలులం గోపింపఁ గీర్తింపఁగా
నణుమైనం బనిలేదు దోషములయం దత్యంతసాధుత్వమున్
గుణజాలంబుల దోషభావముఁ గడుం గూర్పంగ నేర్పొప్పు స
ద్గుణవత్పండితపాళిసన్నుతిఁ గొనం గోర్కుల్మదిం బుట్టెడున్

ఉ. తప్పనిచోటఁ దప్పనుచుఁ దప్పనియోరస మూనఁబోకుఁడీ
తప్పినఁ దప్పు గల్గె నని తప్పనిసత్కృప మీరు దిద్దుఁడీ
యొప్పు టొకింత గల్గ మది నుబ్బుఁడు పండితులార మీకు నేఁ
దప్పనిశిష్యుఁడన్ గురులఁ దప్పనె శిష్యునకీర్తి కీర్తియున్

---

*ప్రకటమతిశబ్దశాసనజాతమాత్ర మన్ద్ర-మూ.

గీ. ఏమహాత్ముని దర్శింప నెసఁగు నఘ, పాదకణచర జైమినివ్యాసమౌని
కపిలఫణిరాజదర్శనఘటితమోద, మతని మద్గురు మాధవు నభినుతింతు.

చ. కాదవ తెలుంగ కెవ్వఁడు నకుంఠమహాదయుఁడై భవంబు వే
పోదలఁగ భూరిసత్కళలు పూని తమోహతిలేక యార్జవం
బాదవఁ గళంకిత న్వదలి యూర్జితవాగ్మిజయోగ వింపుగా
మదిఁగొను మద్గురుం దలఁతు మాన్యుని మాధవయజ్వచంద్రమున్

సీ. తర్కపాతంజలకర్కశశస్త్రరమండలంబున జిర్కుబండ లాడి
గురుభట్టవాగ్గుంభగురుతరవనములో నింబుమీఱఁగ విహారంబుచేసి
యతులసాహిత్యవిద్యాచారుదీర్ఘిక లాలితప్రీతిచే నోలలాడి
కపిలసాంఖ్యవతేయఘన తంత్రవాక్సుధాధారలఁ గోరిక లారఁగ్రోలి
చెలఁగుయద్రుపనాభామయులఁతమౌలి, యతనిశ్రీరామచంద్రపాదాంబుజాళి
సుజనతల్లజసన్నుతసుగుణపాళి, నభినుతించెద మాధవయజ్వమౌళి.

శా. మోహాంబార హృదంబుజాంతరములో ముష్మాటికిం గాల్చెద
న్మోహాదిప్రతిషిద్ధదోషగుణసత్పూర్వాచ్ఛనిరాసక్రియా
సాహిత్యప్రతిపన్నచిద్రసఝరీసంబంధకృన్మానసు
"న్సాహిశ్రీరమృతా సతా" మితి వచస్సంపాదితశ్రీయుతు
న్సాహిత్యాంబుధిపారగు న్సకలశాస్త్రజ్ఞు న్గురు న్మాధవున్.

గీ. ఎవ్వనియశంబుజగమెల్ల నెనసిచుట్టు, కొండయవ్వలితమమెల్లఁగోదవపఱుప
నల్పనామధేయమనిపల్కదధికభూష, యతనికానరింతునతిమాధవార్యమణికి

గీ. ఏకదినమేళనంబూను నెపుడుఁబూర్వ, పక్షలాలితిఁగొను గళల్పదియునాఱుఁ
దాల్చుశశి నవ్వు నుతచతుర్దశకళైక, హారిఁ బ్రార్థింతుమాధవయజ్వచంద్రు.

క. కవివాక్పతులై యెవ్వని, సవిధస్థితులైనపురుషసత్తము లెల్లం
గవివాక్పతులం గేరుదు, రవురా నుతియింతు నతని నస్మత్స్వామిన్.

ఉ. వైదుషి లేకయే కవిత వచ్చె నటంచు వచించువారలం
గా దనఁగూడ దెట్లనినఁ గాకవిపల్కెడు శాస్త్రవాగ్విసం
వాదిదురుక్తుల న్వినఁగఁ బండితమౌళికి మోముదామరం
బ్రోదిగ నవ్వు దేనియలు పుట్టును రూపక మంగితం గొనన్.

గీ. దుష్టకవిత నిషేధించు దొరలసభలఁ, గలుగు సత్కవివరులకు ఘనయశంబు
తద్యశంబునకరయంగదాతయగుటఁ, బండితామాన్యనకు నేని ప్రణతిఁదగదె.

వ. అని యిష్టదేవతానమస్కృతియు సనాతనాధునాతనసత్కవీంద్రగురుచంద్రపురస్కృతియుఁ గుకవితిరస్కృతియు నొనరించి నే నొక్కబంధురప్రబంధనిబంధనాయత్తచిత్తుండ నగుచు, నిప్పు డొనర్పంబూనిన సకలసద్గుణాలంకారసంపన్నం బగునిక్కావ్యకన్యారత్నంబునకుం దగిన నాయకరత్నం బఖిలదేవతాశిరోరత్నం బగు శ్రీరామభద్రుం డగు నని పురాతనకృతసుకృతజనితమహాభాగ్యాతిశయంబువలనఁ దెలిసినవాఁడ నగుచు నప్రమేయప్రభావుం డగు నమ్మహానుభావునకు షష్ఠ్యంతంబు లగు పద్యంబులు విన్నవించెద.

క. వీరాదివీరునకు నని, వారితసద్ధైర్యశౌర్యవచ్ఛత్రుచమూ
మారణకారణదారుణ, భూరిబలోదగ్రునకును బుషితోగ్రునకున్.

క. మిత్రాన్వవాయనలినీ, మిత్రునకుఁ గటాక్షితాత్మమిత్రునకు ధృతా
మిత్రునకు వృత్రశత్రుజ, మిత్రతనూజాతశత్రుమిత్రాఖ్యునకున్.

క. మాయాగృహీతమానుష, కాయునకుం గుశికతనయకర్తృకయాగా
పాయపరపరహితాకుచ, వైయర్థ్యవితానకీర్తివరదాయునకున్.

క. రామునకు నింద్రనీల, శ్యామునకు నరాతిసోమసంవ్రాతఘన
స్తోమసమీరున కత్యభి, రామగుణారామునకును రఘురామునకున్.

క. దుగదచ్చిలెక్క కిక్కగు, మొగములరాకాసితేనిముద్దుంజెలిమే
ల్మిగనిగలుమిగులుమొగమున,సొగసులనగువగలునిల్పుసొగయనిదొరకున్

వ. అభ్యుదయపరంపరాభివృద్ధ్యర్థంబుగా లీలారాజన్యసార్వభౌముం డగుచు రామరూపంబునం బ్రకాశమానుం డగు నద్దేవతాసార్వభౌమునకు నంకితంబుగా నొనరింపఁ బూనినకాళిందీకన్యాపరిణయం బను మహాప్రబంధంబునకుఁ గథావిధం బెట్టి దగు నట్టివిధం బభివర్ణించెద.

—: కథాప్రారంభము :—

సీ. నవనవసృష్టివైభవహేమగర్భమై సత్యలోకంబుతో సరసమాడు
నార్యాంగనామనోహరనీలకంఠమై కైలాసనగరివైఖరి వహించు
సంతతశ్రీనివాసస్ఫూర్త్యుదారమై వైకుంఠపురముతో వన్నెకెక్కు
సురుచిరాలంకారసుమనోనివాసమై సురరాజునిలయంబుసొంపుఁ గాంచు
సరససౌభాగ్యవిభవభాస్వద్విభూతు, లన్నియునుగూడివర్ధిల్ల నమరియుండు
సతతసేవాగతాష్టదిక్స్వామిపాలి, కాపురం బైనయలద్వారకాపురంబు.

క. ద్వారవతీపదము ప్రశ, స్త్యారూఢ*మతంబుగాంచు నది సర్వమహో
దారసురాసురమానవ, పారము లేవేళ నర్థి†వసియించుటచేన్.

చ. పగడపుదారబంధములుఁ బచ్చలచూరులుఁ బద్మరాగపున్
జగతులు వజ్రవప్రములు సానలఁదేఱిన కెంపుఁగంబము
ల్నెగడెడు నీలవేదికలు నిగ్గులుదేఱెడు రత్నవాటిక
ల్సొగసువహింప నప్పురము శోభిలుఁ బట్టణరాజరాజమై.

మ. ధర నప్పట్టణరాజ మంబరగతాత్మచ్ఛాయ నానాకముం
బరఁగం దోయధినీటఁ దోఁచుప్రతిబింబస్ఫూర్తి నభోగిరా
ట్పురముం గ్రమ్మి త్రివిక్రమత్వమున నొప్పన్ సాంప్రతం బేకదా
హరి యందుండుఁగదా త్రివిక్రమసమాఖ్యం బ్రీతచేతస్కుఁడై.

ఉ. మేలిమిరత్నదీధితుల మిన్నులు ముట్టెడు గోపురాళి నే
వేళఁ జరించుతమ్మునికి వేడుక నప్పురలక్ష్మి రక్షగా
నీలపురేకుఁగట్టె నది నేఁడును గానఁగవచ్చు దానినే
చాలనిబుద్ధి లోకము శశం బని పల్కును జందమామలోన్.

గీ. వఱలునప్పురి బలితంపు వార్ధిపరిఖ, రత్నగర్భాదిశబ్దము ల్రాజిలంగ
నబ్ధిమేఖల గాకున్న ననువుగాద, టంచుఁ దద్భూషణంబు భరించె ననఁగ.

క. అతిరుచిరచంద్రకాంత, ద్యుతిమై కవియుతము విబుధతోషాకరమై
హితసకలవస్తునికరో, ర్జితమై పురి కల్పవల్లిచెలువు వహించెన్.

గీ. ప్రచురరోచిస్సమాలీఢబాడబంబు, భూరినవరత్నరాశిసంపూరితంబు
హరినివాసంబు చిత్రసత్త్వాశ్రయంబు, నగుచునప్పురిజలరాశినగుచునుండు

మ. రతికాంతాంతవిభూతి సంతతతనుప్రాంతోపగూహక్రియా
రతికాంతం బయి శేఖరామరధునీరమ్యాంబుసమ్మోదమై
ప్రతతైశ్వర్యవృషాంకమై నటనదీవ్యన్నీలకంఠంబునై
§ప్రతిలేకొప్పు శివస్వరూపవిభవప్రాప్తిం బురం బెప్పుడున్.

క. సకలాలంకృత యయ్యుం, బ్రకటవిశేషోక్తి విబుధరంజన మగు హం
సకరుచిర పదంబై, యకలంకస్ఫూర్తి మీఱు నప్పురి జగతిన్.

మ. ప్రకటౌదార్యవిశేషకాంతి సమతార్థవ్యక్తి సౌశబ్దరూ
పకసారాధికచిత్రచిత్రలిపిసంబంధంబు శ్రీకృష్ణనా

---

* మతుండుగాంచునదె-మూ. † వసియించుటయే. మూ. § ప్రతి వేరొప్ప-మూ.

యుక వైశిష్ట్యనితాంతభాసురము నై యప్పట్టణం బొప్పుఁ దా
నకలంకుల్ (ముదమ)ంద సత్కవితఁ గావ్యంబుంబలెం జూడఁగన్.

క. హరిదశ్వుఁడు తనయరదము, సరణి పురీసౌధములను సంకటపడుట
న్వైర వమర నొంటిగుఱ్ఱము, నరదమునకు నేకచక్ర మమరించికొనెన్.

ఉ. పచ్చలగో(పురంబు) జిగి పచ్చిక యంచుఁ దలంచి వచ్చు లో
మచ్చికజింకఁ బట్టి వడి నై శశి యూఁకువసేయఁ జంద్రుమై
నిచ్చలు జాఱు నయ్యమృత మించుక సోఁక సచేతనాకృతుల్
హెచ్చిన పైడిబొమ్మలకు నింతులకు (న్గనరావు భేదము)ల్.

సీ. గోపురోపరిఖేలకోకస్తనులగొప్పవిప్పకప్పుమిటారికొప్పు లబ్బు
రంపు మబ్బు లటంచు రమణుల నునుమేనుదీఁగెలు గ్రొమ్మించుఁదీఁగెలనుచుఁ
గరికరముక్తగంగాజలశీకరాసార లనుచుఁ
దదుదారతరబృంహితంబులు బలుగర్జితంబు లంచుఁ దలంచి యంబుధరము
లలనలువస్వాధికారమన్యులకునిచ్చి, విచ్చెమాగచ్చులనిమదినొచ్చినొచ్చి
వర్షగర్జితమిషము ములుక, వఱలు మేడలక్రిందటనొఱలుచుండు.

చ. సురతరు లంతికస్థలులఁ జొప్పడ నందలి దివ్యభూషలా
తరుణు లొకప్పు డొక్కొటియుఁ దాల్పఁగఁ జూడ రలక్ష్య మాటచే
సురుచిరభూష లొల్ల మటు చూచుచు ప్రమ నైనయ
త్తరువులపుష్పము ల్గొనరు తద్దయు వాడినవంచు నచ్చటన్.

ఉ. మేడలయందు నిచ్చలు భ్రమించుకలాపులు డాయఁ జూచి య
య్యేడుగుఱాలతేరియురగేశ్వరరశ్ములు వాఱ వాని వె
న్నాడఁగఁ గుంటిసారథికి నబ్బమి వే పయనంబు సాగమిం
దోడనె తానె పోయి వడిఁ దోయజబంధుఁడు వట్టు రశ్ములన్.

చ. పడమటివెట్టకు న్వెఱచి భామలు సోరణగండ్లు మూయ న
క్కడ గతి నిల్వఁ గాఁక వడిఁ గ్రమ్మినఁ బోనిడఁ బోవుచుండఁగాఁ
గడుఁ గనిపించె మందగతి ఘర్మమరీచికి గ్రీష్మవేళ న
జ్జడత చిరార్జితం బగుట సంగత మయ్యెడు నిప్పు డేనియున్.

చ. పురిగరుడాశ్మసౌధరుచిపుంజము ఘాసమటంచు నెంచి లో
హరిణము చొకళింప శశి యాత్మమనోహరవక్త్రపంకజ
స్ఫురదుపమానవృత్తిఁ గొనఁ జూడఁగఁ జాలక కజ్జలంబుచేఁ
దరుణులు కప్పెనర్చి రది తప్పక చందురునందు *నుండఁగన్.

---

* నిందుగన్ -మూ.

క. బాలికల డాఁగుమూఁతల, వేళల సౌధములయందు వెతకెడువారిన్
లీలఁ గెకురింతు రచ్చట, మేలిమిబంగారుబొమ్మ మెలఁకువ గొనుచున్.

క. అచ్చటి మదిరాక్షులు నై, యచ్చరకన్యకలు సాట లాడఁగ భేదం
బిచ్చఁ గననయ్యెఁ జూపఱ, కచ్చపుఁగనుఱెప్పపాటు లందవిఁ గొనుటన్.

చ. అనుదిన మింద్రనీలమణిహర్మ్యరుచిప్రతతీతమిస్రసం
జనితహరిద్భ్రమాకులత సౌధగవాక్షముఖప్రచారవృ
త్త్యనుగతఖేదము ల్పడల నంబురుహాప్తుఁడు దక్షిణోత్తరా
యణములఁ బోయెఁ గాన నిపు డవ్విధి యాతని కిష్టమార్గముల్.

ఉ. మానితదివ్యరత్నగణమండితసౌధతలంబుల న్సఖీ
సీనతనుండు నెచ్చెలుల సిబ్బెపుగుబ్బలు డాయుసత్ఫలి
వ్యానతకల్పశాఖల ఫలావళిఁ దున్మదు రంచితస్ఫుర
త్పీనపయోధరప్రతిమఁ దేలఁగ రాఁ గడు నీసుచే బలెన్.

ఉ. వెన్నెలకుప్పలాడు నెడ వేలుపుటింతులు దాము గెల్చుచోఁ
గొన్న యనర్ఘరత్నములు గోరికి మీఱఁగ నీరు మేడపై
నున్నపతోజగంధులకు, నొప్పఁగ వీరు జయించి వారిచేఁ
గన్న యనర్ఘరత్నములు గల్గినవాట గ్రహింప రేమియున్.

చ. కడుమిగులాయు సౌధములఁ గంజదళాక్షులఁ గూడి యాడుచు
న్మెడఁ గలసొమ్ము గన్గొనుచు మెచ్చుచుఁ గోరని దేవకామిను
ల్నుడువఁగ లేరు వారిమది నూల్కొను కోరిక దీని భూషణం
బిడక మెలంగు నెచ్చెలువ తెంచఁగ నొక్కతెయేని లే దటన్.

క. అన్నగరిలోని వజిరపు, మిన్నౌసౌధములు డాసి మింటం జనుచుం
గ్రొన్నెల తద్రుచు లెనయుచుఁ, బున్నమనాఁ డంటికొన్న పోఁడిమి గనియెన్.

చ. మృగమదచిత్రకంబు గొను మేలుమొగంబుల తేట చూడఁగా
మృగధరదర్పణంబు గని మీనవిలోచన లెల్లఁ దుల్యత
న్మొగములు గానరామి మది మూఁకొను నీసున నీకళంకిచే
నగు నిటు లర్ధబోధ యని యద్దము చూతురు వేడ్క మీఱఁగన్.

క. పిన్నలమెడ కగుఁ బులిగోర్, రన్నన్న యటంచు మెచ్చు చంబుజపాణుల్
క్రొన్నెలఁ బట్టుచు మార్దవ, మన్నను లేదనుచు విడువ నరుగు న్నెలయున్

చ. అరచలినిగ్గు మానుదురు లందము గాంచునొ కానలేఁడొకో
యరయుద మంచు నెన్నుదురు లందముమీఱఁగ నంద నిల్పుచుం

దరుణులు నొచ్చి ఫాలములు దాఁ గటికించు విడంగఁ బోవునా
యరనెల తన్మృగీమదము నంటినమేను గృతార్థతం గనన్.

మ. తరుణీమంజులలోచనాంచలమిళత్తారళ్యలాలిత్యముల్
గర మబ్రంబుగఁ జూచి సిగ్గువడుచుం గన్ను ల్మూడుంగ న్సుధా
కరులో *జింక చలింపకున్కిఁ గనియె న్నాకున్న సౌధాగ్ర వి
స్ఫురదుచ్చావచసింహపుత్త్రికల పెంపుల్చూచి కాలూఁదునే.

చ. జనములు శూన్యముల్ శశివిషాణముఁ బోల్తురు కల్మి లేమియుం
గననగు నంచు హస్తకటకంబుల పచ్చలడాలు ఘాసమం
చనువుగ మూరుకొంచు వినతానన మా శశిలోఁ శశంబుఁ జే
ననగొనునంటి చూతురు మనంబునఁ గౌతుక మొప్పఁ గన్నియల్.

క. జలజాక్షులు ముఖరాగం, బుల తా లెల్లం గరంగఁ బూనఁగ సాత్త్వో
పలమాత్రముఁ గరఁగించిన, నెల సాటియె యట్టివదన నీరజములకున్.

క. పురగోపుర హైమాంబుజ, పరిరక్షణ సేయు దేవపతికరివలనన్
హరిమధ్యామధ్యంబులు, హరివిభ్రమ మొదవఁ †జేయు ననుదిన మచటన్.

గీ. గంధవతిపంకవతియునగగనగంగ, గుణముదోషంబువింతగాఁగూడుకొనియె
సౌధకోకస్తనీతనుస్నానగళిత, దివ్యచందనపంకం బుదీర్ణమగుట.

చ. గగనము నొందునేటఁ బురకాంతలు సంతస మొప్పఁ గ్రుంకఁగా
మొగములు వింతతమ్ము లని మూఁకొన మూఁగును దేఁటిగుంపు లిం
పగు నదిలోని హైమజలజావళి రోయుచుఁ జారునాసిక
న్నొసగులచప్పకంబు లని స్రుక్కుచు మూఁకొనతేవు భీతిచేన్.

క. పురసౌధచిత్రరత్న, స్ఫురదమిత విభాకదంబ పుషితము లగుచుం
గరము లిరవొందెఁ గావున, హరిదశ్వుఁడు చిత్రభానుఁ డనఁగా బరఁగెన్.

చ. గురుతరగారుడాశ్మకృతకుట్టిమభూముల గొండ్లిసేయున
త్తరుణులనవ్యగానము ముదంబున వించుఁ జలింపకుండెఁగా
కరుదె పయోజబాంధవరథాయతదృక్ఛ్రుతిరశ్మ లెల్ల న
వ్వరమణిజాలదర్శనము వాటిల గాటపుభీతిఁ బోవుటన్.

గీ. అగు మహాపద్మపద్మశంఖాదినిధులు, కొలఁకు లిరవొంద నీలముకుందనిధులు
సౌధములుగుందనిధులనుజారువనులు, వరనిధియనంగఁబురమంతవఱలుచుండు.

---

*మూలములోఁ బలుతావుల "చింక" యని కాన్పించుచున్నది. †జేసియనుచిన. మూ.

చ. తరుణీరత్నమనోజ్ఞకంఠనవరత్నస్ఫారహారంబు ల
చ్చెరువుం జక్కెరవింటికయ్యముల విచ్ఛిన్నంబుగా జాఱు న
వ్వరరత్నంబులు శోధనీముఖముచేఁ బ్రాభాతవేళం జెలుల్
శరధిం జార్పఁగ నూత్నరత్ననిధియ న్సంజ్ఞం గను న్వార్ధియున్.

చ. చెలువలు మేడలోఁ జెలిమిచే నిడుసొమ్ము భరించి వేల్పురా
చెలువలు చిత్తరంపడుచుఁ జెల్వగుసొమ్మది వేఁడఁబోయిన
న్వెలవెలఁబాఱెఁ గల్పకము వేలుపుగిడ్డియు మోము మోడ్చెఁ గే
వలము ఫలస్వభావమున వర్తిలె నిర్జరలోకరత్నమున్.

శా. కేళీభూధరము ల్విరాజిలుఁ బురిం గేళీవిలోలాంగనా
పాళీచారుతనూపరీమళమిళత్పాథఃప్రపూరాపగా
నాళీకాక్షులఁ గాంచి తోయనిధికి న్నవ్యప్రమోదంబుగా
హాళిం బెండ్లి యొనర్చి పూర్వసరిదాహ్లాదంబు స్రుక్కించుచున్.

క. ద్వారకచుట్టు మెలంగెడు, చారువిశేషమునఁ దద్ర సాదరజాతో
దారనదులంటఁ దోయధి, కోరికతోఁ గ్రొత్తపెండ్లికొడు కై యలరెన్.

క. అరు దందుచుఁ బురియందము, నిరతంబును నిర్నిమేషనిస్నిద్రములై
పరఁగెడుకన్నులఁ జూడఁగ, సురలు నిమేషంబు నిద్రసోఁగయురు దానన్.

లయగ్రాహి. ఇందుమణివేదికలయం దొనరి యిందుముఖు
లందమగుగానముల నిందుమణు లెల్లర
బొందుగఁ గరంగనట సుందరపు మోముజిగి
చందములు చూచుకొని చందురుని యందీ
చందమగుపొందికలు చెందినవొ లేవొ కనుఁ
గొందమని చూచి బెళుకుందనము కంటం
జెందదిది జింకపరి సందడికి నిందుఁడని
సుందరులు గేలిగయికొందురొగి వీటన్.

క. అర్థపతియైన సరియే, యర్థివదాన్యులకు నష్వరాగ్రణి నరం
బర్థులు వేడినయప్పుడె, యర్థులఁ జేయుదురు వారి నతిచిత్రముగన్.

చ. తలఁపగ నర్థవాచకపదంబుల గాణత గాంచె దాతలం
బలుకుపదంబులొప్పె మముఁ బల్కెడిశబ్దములందు గాణత
న్వెలఁగు నటన్న మేము మదిమెత్తుమె వ్యత్యయమైనఁగాక యం
చలరుదు రందు దాతృముఖ లబ్ధతవస్తువితీర్ణసంపదన్

క. అతులప్రసాదగంభీ, రత లర్థవ్యక్తి మధురరసముల రసవా
క్తతులనఁగ సరసులొప్పె, న్సతతము సరసులకు మనము సరసతనలరన్.

శా. సాయంకాలనటన్మహానటజటాసంగంబుచే నావిల
ప్రాయంబై జిగి మానుగంగ యట సౌవర్ణాబ్జనాళు ల్లగన్
న్మేయంజిత్త మిగుర్పఁ దత్సరసి యామిన్నేటిమిన్నాసిత
చ్ఛాయామేయముఖగంబు లప్పురిసరస్సంవాసముల్ గైకొనున్.

ఉ. మేడల గాయకు ల్మిగుల మెచ్చగ గానముసేయఁ దచ్ఛ్రుతి
న్వేదుకనుండు *హూహూకయువీడని వీణెయదండ మప్పుడే
కూడిప్రవాళపత్త్ర మదిగొలె ఘటిల్లఁ బ్రవాళసంజ్ఞ యా
జాడనె దండమాత్రమున సంధిలెనెన్నఁ దదాఖ్యయేభువిన్.

సీ. గౌతమమునిభావకలనచే నొకవేళ నొకతఱి కణచరానూనమహిమ
నురగేంద్రవృత్తిచే నొకమాటు నొకతేపఁ గపిలవాచంయమోత్కటవిభూతి
వ్యాసవిజ్ఞానసంపత్తిచే నొకపరి నొకతూరి జైమినిప్రకటవృత్తి
వల్మీకసంభవవ్యాప్తినొకచోట నొకసారె భరతవాగ్వ్యక్తిమహిమఁ
బ్రొద్దుపుచ్చును యువజనమోద మమర, మేటియవ్వీటి మేడలమేలురత్న
పంజరంబుల నెలకొని ప్రతియెఱుఁగక, గణనమించినశుకశారికాగణములు

చ. అతిమధురంబు లౌఫలము లబ్బియుఁ బువ్వులు లేమి దుర్యశం
బతిఘనమంచు సర్వకుసుమాస్పదతం గనె నన్నమాడ్కిఁ మా
రుతగతిఁ బైకివచ్చిన తరుప్రసవంబుల రాజిలు న్వన
స్పతు లగువృక్షము లప్పురముపజ్జల నొప్పువనాళినెప్పుడున్.

సీ. కౌశికమందారఘనతమైరావతభూషితం బయిసురపురముమాడ్కి
మాధవీపున్నాగమహనీయరూపమై ఫణిరాజశాయిపట్టణమురీతి
స్థిరతమహైమవతీకుమారకశివాస్పదమౌచుఁ గైలాసపడముకరణిఁ
బ్రచురప్రతాపనపాకజాసనసదాలంబమై సత్యలోకంబుపగిది
వెలయు నప్పురిలోపల వేలకొలఁది, యలసపవమానకంపితవిలసదసమ
కుసుమవిసరవినిస్సరత్కుసుమరసత, రంగిణీపుష్పవార్ధినీరములువనులు

సీ. గుణవృద్ధిపదవృద్ధగోత్రవిఖ్యాతమై పాణినిగ్రంథంబు పటిమగాంచి
నానాత్మజీవవిజ్ఞానకారణమౌచు నక్షపాదీయంబు ననుకరించి

---

*హాహాలు మా.

కర్మజన్యాపూర్వధర్మప్రకాశమై జైమినివ్యాహృతిచ్ఛాయఁ బూని
సద్వృత్తగణాక్షీణసమ్మోదహేతువై వ్యాసవాచార్భటి వన్నె కెక్కి
కవితనవరసఫలకమై ఘటితమత్త, శిఖిమధువ్రతవిలసితస్థితమగుచు
ననమకవిరాజకావ్యంబు ననుకరించి, చూడనింపొందు నచటియాక్రీడవనులు

క. అభిమతధ్వనివైచిత్రియుఁ, గ్రమహీనత్వాదిదోష (రహిత)ము వని కా
వ్యమునఁగఁ బరఁగె నసిద్ధో, పమత విసంధితయు గుణతఁబరఁగె నరిదిగన్

సీ. బహువిధాలంక్రియాపాదనిజాకారమై యుపమోపమంబొచు నొప్పుగాంచి
కవితల్లజప్రౌఢి కవిలోకి ధుర్యమై యతిశయోక్తి విలాస మాదరించి
యుత్తరోత్తరసువస్తూత్కర్షలలితమై సారభూపాలీతిఁ జౌకళించి
యనుపమఫలమనోహరభావమగుచు నన్వయభూషణంబు గర్వమువహించి
తవరు నుద్యానవిపినకదంబకంబు, శాఖిశాఖాశిఖాహతి జర్జరితశ
శాంకతనుగళదమృతధారాకృశప్ర, వాహపూరితవితతాలవాలకంబు.

సీ. కేళీరతకుమారికాళీకృతవిలాసపాళీరుచిరకుంజభాసురములు
నంగీకృతస్వానసంగీతమత్తసారంగీయుతసరోవిరాజితములు
నానామణిప్రభానూనాభ్రమణి పదాధీనామితాద్రి సమ్మానితములు
గంగానదీకీర్తిభంగానుగతమహాభంగాపగావళీసంగతములు
సురుచిరామరభూరుహాసుమవిరచిత, గర్భితవిరాగసురసతీకరపయోజ
లగ్న(శాఖమహీరుహాగ్రగ)సుమములు, తీవిఁజెలువొందు నచటిలీలావనములు.

సీ. మత్తమయూర సన్మత్తకోకిల హంసపదభృంగ విలసితభ్రాజితంబు
హారిణీగణోత్సాహ కురరీరుతస్ఫీత ముత్పలమాలికాయోజితంబు
బంధురజాతి చంపకమాలికోపేత మురుమణిగణనికరోర్జితంబు
జలధరమాలికా చారుమత్తేభవిక్రీడితరభస సంకీలితంబు
మంజుల సుగంధి మాలినీ రంజితంబు, ననమశార్దూలవిక్రీడితాంచితంబు
లలితసుమగుచ్ఛపరిమళరాజితంబు, సుకవికవనంబు నాఁబురిసొబగుఁగాంచు.

సీ. పటురోషకృత కేశపాశతాడనములు బహుళకోపార్జితపాదహతులు
దోర్వల్లికృతాఖర్వవేల్లనములు కందుకాంతచితసంఘట్టనములు
వక్షోజగిరికల్పితక్షోభణంబులు నక్షీణనఖరదంతక్షతములు
గాటంపు గండచపేటపాతనములు కచచయాంబరసమాకర్షణములు
బంధవిధములు మణితనిస్వానభిదలు, భాగవిపరీతగతులు నుబ్బ బలియుండుఁ
దత్పురంబున నిక్కుకోవడదడ, థాపెకడనావసరము దంపతులకు.

క. సరసధ్వను లుప్పొంగఁగ, వరగుణవిచ్ఛిత్తిగా నవారణ జాతిం
బరిమళితభూషణంబులు, సురతనిబంధనములందుఁ జోద్యమగుఁబురిన్.

చ. సురుచిరచిత్రబంధములు శోభిల వాచ్యవిశేషవైఖరుల్
ల్కరముఁ బ్రకాశమంద రసగౌరవహాని నిదానదోషము
ల్పరఁగుట మానఁగా నవనవస్ఫుటచారురసధ్వను ల్పరి
స్ఫురణవహింపఁగా మిగులఁ జోద్యము లయ్యె రతిప్రబంధముల్.

క. చోరాభావముతో వ్యభి, చారిత పురి సడల రతులసాత్త్వికభావం
బారాజధాని గైకొను, నాయూథస్ఫూర్తి దనర వ్యభిచారిగతిన్.

క. అమితరసము సంలక్ష్య, క్రమచేష్టలఁ దనరె వస్త్వలంకృతు లితర
క్రమతగయికొనియె నప్పురి, కమలాక్షుల కమరుమదనకదనములందున్.

వ. మఱియు నప్పురీమతల్లిక రత్నాకరంబుఁబోలె ననంతసత్త్వాశ్రయం బై
రత్నసానుసానుమంతంబుకైవడి ననేకదేవతాయతనం బై కైలాసధరాధ
రంబుమాడ్కి రాజకుమారక వినాయక విరాజితం బై తుహినమహీధ్రం
బులీల సర్వమంగళోత్పత్తినిలయం బై యుదయాచలంబుకేవఁ గళానిధిసూ
ర్యమహోదయకారణం బై లోకాలోకనగేంద్రంబుపోలిక నిజాంతర్ని
ష్టప్రవ్యాకల్యం బై సుధర్మాప్రదేశంబుక్రేవ సధర్మత వాక్పతిసురపతిదిశా
పతి సమధిష్ఠితం బై పద్మజునాస్థానంబు పోల్కి వేదాంత నిరంతర పారా
యణపరాయణసరస్వతీధరసమాక్రాంతం బై జలజోదరు నివాసంబుపసఁ
గమలాలయానంత శకుంతరాజ విష్వక్సేనాభిరామం బై కుబేరభవనరా
జంబునోజ మహాపద్మాదిసంఖ్యావిషయనవరత్ననిధితాప్రథితం బై మాన
ససరోవరంబుపగిది రాజహంససంకులం బై ధరావలయంబుపోలుపున జల
ధిపరివేష్టితం బై రాకాచంద్రబింబంబుచాయ సకలకలతామనోహరం బై
రక్షోవైరివక్షఃస్థలంబువడువున వైజయంతీ వనమాలికారమాలంకృతం బై
రవిబింబంబు వడువునఁ గమలాసంకోచకర నిజోదయం బై తారామండ
లంబుభాతి విష్ణుపదపదం బై సత్పురుషహృదయంబురీతిఁ బంకలేశస్పర్శా
నభిజ్ఞతావిశదం బై మహోదారచిత్రంబుభంగి విత్తత్రయజ్ఞానరహితం బై
రసాతలంబువైఖరి బలిపురుషనికేతనం బై దామోదరునుదరంబుగతి నశే
షవర్ణపరిపూర్ణం బై గౌరీరమణుకోల్వుకూటంబుతేట ధనాధిపవృషభశక్తి
ధరధరాపాలకసముపసేవితం బై సాకేతనగరిచాడ్పున రామచంద్రసంబంధ

బంధురరాజసదనంబై గంగాప్రవాహంబు పరిఘవంబునఁ ద్రిలోకీప్రసిద్ధగో
చరంబై శ్రీమద్రామాయణంబుతవళి సప్తకాండపర్యంతవ్యాప్తగోవిలాసం
బై మహాభారతమువన్నియ బహుసుపర్వప్రతిపాదితకథాప్రసంగంబై
భాగవతంబుసొంపున విపులస్కంధానుసంధానితంబై యాద్యప్రకృతివ్యా
కరణంబుసొగసున నుత్తమాపురుషవిఖ్యాతంబై ప్రకృతివ్యాకరణంబుర
హి నద్వివచనంబై వికృతివ్యాకరణంబువహి నపూర్వరూపంబై యుత్త
మకావ్యంబుచెన్నునఁజమత్కారివ్యంజనంబై మహా*నాటకంబు దారసున
నతిమనోహరాంకంబై దండనీతిఖ్యాతి సరాజలక్షణంబై గ్రహశాస్త్రంబు
నందంబునఁబ్రత్యక్షీకృతాదృష్టపదార్థంబై రతిప్రబంధంబు తెలివిఁ గళాహృద
యంగమంబై సాంఖ్యంబుసాటిఁ బ్రధానప్రశస్తివిస్తీర్ణంబై యోగతంత్రంబు
సరి సమాధ్యవస్థా†హరణప్రవణంబై ఛందంబుచందంబున లసద్వృత్తలక్ష
ణంబై పాతంజలంబు నీడున నఖిలశబ్దాకరంబై నిగమంబుజోడున సత్య
వచనప్రచురంబై గీతశాస్త్రంబుపొందిక నకలంకకాంతపురుషరాగానుబం
ధంబై భరతషక్కికచక్కన ననుగృహీతసర్వరసనిష్పత్తికంబై యాయు
ర్వేదంబుతోడున సర్వధాతు నిధానంబై యాన్వీక్షికిచాడ్పునఁ బ్రకాశిత
నిఖిలపదార్థస్వరూపంబై పూర్వతంత్రంబురాణ విభక్తాంగికప్రధానకా
వ్యంబై యుత్తరమీమాంసజాడ సారోపాపవాదంబై బ్రహ్మంబుతీరున న
వాఙ్మానసగోచరంబై యవర్ణం బయ్యు సవర్ణంబై యపరభాగం బయ్యు
సపరభాగంబై యనీతిప్రచారం బయ్యు సనీతిప్రచారంబై యదృష్టచరం
బయ్యు సదృష్టచరంబై యశ్రుతపూర్వంబయ్యు సశ్రుతపూర్వంబై యబ
లాభిరామం బయ్యు సబలాభిరామంబై యాశ్చర్యంబులకు నావాసంబై
యానందంబులకు నాటపట్టై యనభిజ్ఞులకు నవేద్యంబై యాచారంబులకు
నాస్పదంబై యభిజ్ఞులకు నతిసుఖంబై యార్తులకు నధికశరణ్యంబై యగు
ణంబులకు నతిదూరంబై వెలయుచుండు.

సీ. వాదించిరా సృష్టి కాదట ప్రతిసృష్టిపరఁగించి గెల్తు రాబ్రహ్మనైన
వెఱపించిరా జగద్విఖ్యాతి నఱకాలఁ గన్నుఁ జూపుదురు ముక్కంటికైన
మెచ్చిరా సంపద లిచ్చి సంరక్షించు బలిమియుఁగలరు శ్రీపతికి నైన
నలిగిరా ప్రేల్మిడి నాపోశనంబుగాఁ ద్రావిపుత్తురు జలరాశి నైన

*మహానాదంబు—మూ. †హారణ-మూ.

సకలవేదపురాణశాస్త్రములకలిమి, వేయినోళ్లనుగొనియాడువిపులమహిమ
సత్యనిత్యసదాచారసద్గుణములు, వెలయుచుండుదు రప్పురి విప్రవరులు.

సీ. జలజాతసూతి నై మెలఁగుచుండియుఁ దాను జలజాసనత్వంబు సమ్మతించె
నను మనసారఁగా గని మోహగతి నింటిగరితఁ జేసె
దోషాకరత్వంబుఁ దొలఁగకుండఁగఁ జేసి ద్విజచక్రముల భీతిఁ బెరయఁ జేసె
జలన మొందఁగనీక సతతంబుఁ దలవాకిటను నన్ను నిలువఁ గట్టడియుచేసె
యనుచు విధినిందఁ గావించి యుచటు వాసి, పలుకుచిలుకలకొలికి యింపొలుకఁ దమదు
చెలువునెమ్మోముదమ్ములఁ జేరినిలువఁ, బెంపుగాంతురు పృథ్వీనిలింపు లచట.

క. చతురాననచతురానన, నతతాధిగతాధికప్రశస్తసువిద్యల్
చతురైకనిజముఖంబున, నతులస్థితి నలవరింతు రచ్చటివిప్రుల్.

గీ. అప్పురంబులోన నలరారు నొకభూమి, దేవునేని గన్నఁ దెలివికాని
నఖిలదర్శ నాగమకర్తృసం, దర్శనానుభూతి దప్పకుండు.

ఉ. ఆనతశత్రువాహిను లహర్పతితేజులు సంగరక్రియా
నూనమహాప్రతాపులు మనోభవరూపవిలాసవిగ్రహు
ల్దానగుణాభిరాములు సదా మతిమంతులు ధీరు లుత్తమ
జ్ఞానులు సత్యవాదు లవిషణ్ణులు తత్పురిరాకుమారకుల్.

సీ. పసులకాఁపరితోడ బలుపొందు గైకొన్న యొకసరుచేతుల యొప్పి కెంత
విషమదృష్టులయొద్ద విలువిద్య గైకొన్న పరశురాముని బాహుబల మదెంత
కుశలవవిజయంబు గొన బల్మి చాలక వెనుక ద్రొక్కిన రాము వీర్య మెంత
నిలువుగన్నులు వడి యిల నిల్వలేని సేనల నేలు గుహుబల్మికలిమి యెంత
యనుచు నెటువంటి వీరుని నార యనుచు
మెచ్చుకొనుమాటఁ బూనరు ముచ్చటైన
హార్యవార్యసమాధుర్యశౌర్యు లగుచు
సూర్యసోమాన్వయులు రాజవర్యు లచట.

ఉ. మానిత*హాలికోక్తియును మానసవృత్తియు గోపకత్వముం
బూనినవార లప్పురికి ముఖ్యులు గావునఁ దారు సల్లస
న్మానితహాలికప్రకటమానసగోపకవృత్తిసంపదల్
గానముపొంది వైశ్యులు వికాసత నుండుదు రప్పురంబునన్.

---

* హాలికోక్తి - మూలము.

చ. అరయఁగఁ గామితం బొకటి యైనను గానక యావికర్థి వైఁ
బరఁగెడు నాదిభిక్షుకుని బంధువు సేదఁడు గాన లుబ్ధతా
పరు నలకాపతిం గుమతిభావముఁ జెందును మమ్ము నందదం
చురుతరవర్ధితాఖిలజనోదయు లౌదురు వైశ్యు లప్పురిన్.

సీ. నగరాజునైనఁ బన్నగరాజునైనను ధైర్యవాక్పటిమలం దఱుమఁగలరు
రుద్రుని నైన సముద్రుని నైనను శౌర్యగాంభీర్యాప్తిఁ జరుపఁగలరు
ఇంద్రుతో నైన నుపేంద్రుతో నైనను భోగభాగ్యస్ఫూర్తిఁ బోరఁగలరు
అర్జునితో నైనఁ జిత్తజునితో నైనను నిర్మాణరూపము ల్నెఱపఁగలరు
ఘనులు నిర్వక్రవిక్రమక్రమమదారి, చక్రదళనక్రియావక్రజయపరాక్ర
మక్రియాముద్రనిర్నిద్రమద్రయశులు, శూద్రు లప్పురిఁ గలరు విశుద్ధమతులు.

ఉ. ఏఱులమిన్న నయ్యమున నేరున భేదన మాచరించెఁ దా
నేరున దున్ని భూమి ఫలియింపఁగఁ జేయఁగ సీరపాణియు
న్నేరఁ డటంచుఁ గేళికొని నేర్పలరం గృషిచేసి ధాన్యము
ల్మేరకు మించఁగా ధర ఫలింప నొనర్తురు శూద్రు లప్పురిన్.

క. బ్రహ్మపదజనన మొనరుచు, బ్రహ్మనిరూపకపురాణపరత మెలఁగుచున్
బ్రహ్మోరాద్గతి నెడసియు, బ్రహ్మోరాద్గతి ఘటిల్లఁ బరఁగిరి శూద్రుల్.

క. మాతోఁ బుట్టిన గంగయు, ఖ్యాతిన్ జనములకు ముక్తి గలిగించెను మా
చేతనె భుక్తియుఁ గలదని, ప్రీతిం జెలఁగుదురు దప్పురింగల శూద్రుల్.

మ. సిరి విద్యుల్లత చంచలత్వ ముడిగెం జెన్నారె నేవేళలం
గర మింద్రోపలనీలకాంతులు నిజాకారంబునన్ మా(కుసీ)
కరణిం గావలె నంచుఁ గృష్ణఘనముం గాంక్షించి సేవించు న
బ్బురపుంగారుఘనంబులో యనఁగ నొప్పు న్వీట మత్తేభముల్.

చ. జగములు రెంట విష్ణుపదసంగతి గాంచె నిజాధినాథుతో
గగనమువాఁక యవ్విధము గాంచకపోవుట గాదటంచు వే
గగనధునీజలంబు కరకాండములం గొని తెచ్చి నించి ప
ద్దెగలగు నేఱులన్ జలనిధిం గనఁజేసె గజంబు లప్పురిన్.

చ. సురధుని నోలలాడుసురశోభనగాత్రులయూరుసౌష్ఠవం
బరుదుగఁ జూచి లజ్జపడి యాత్మకఠోరకరంబు లెల్ల ని
ర్భరముకుళాకృతు ల్గొనఁ దరం బగునే గ్రహియింపఁ దత్పురీ
కరులకు నట్లు గాని యెడఁ గైకొనవే యవి సీర మంతయున్.

ఉ. వాచకశబ్దము ల్పరనిపాతముచే విలసిల్లు వాచ్యతన్
రోచిలు మాకుఁ దాదృశత రుచ్యముగా కితరార్థరీతిగా
నౌచితి గా దటంచు మది నారసిరో పరపాతనక్రియ
ల్మోచి వసించు నప్పురి నమోఘబలాన్వితము ల్కరీంద్రముల్.
శా. పీటం బాటిలు ఘోటకావళుల యుద్భిన్నాంఘ్రివేగంబుతో
సాటిం జెందఁగ వచ్చి వాయుమనము ల్సత్త్వంబులే కయ్యెడ
న్నీటు ల్వోవఁగఁ దత్పదాహతరజోనీకంబుచే సుల్లుఁ జే
డ్పాటుం జెందె నవేసుమీ భ్రమరజఃప్రాబల్యము ల్వానికిన్.
క. ఏకకచక్రపుఁజక్రిన, నేకత గాంచియు వహింప నేరక పుడమిన్
జోకటి పడు నని నగు నగు, లోకాప్తనివాహుల ఫేనరుచుల హయంబుల్.
చ. సురుచిరరాజకన్యకల సోఁకుట నిత్యము రూపభావముం
బొరయుట జన్మసంశ్రయతఁ బూనుట నిక్కముగాఁ బిశాచమై
పరఁగెడుగాడ్పు వేగమునఁ బోల్పడునే సరిగాఁగ మాకు నం
చుపగతివేగసంపదల నొప్పు నదుష్టములై పురిన్ హరుల్.
క. అరయఁగ నెప్పుడుసత్త్వము, భరియింపనుమనసు లక్ష్యపదమాయణువే
సరి యెట్లు లౌ నటంచు, న్నరు లప్పురి మెలఁగుచుండు నతిసత్త్వమునన్.
సీ. క్లిష్టకల్పన లేక కష్టతాదూరమై యసమర్థత నెఱుంగ కప్రతీత
తను మాని యప్రయుక్తతను రోసి పతత్ప్రకర్షనైరర్థక్యఘటన గనక
దృఢపదబంధసంధిస్ఫీతమై సుప్రసాదకాంత్యౌజ్జ్వల్యసమత లలర
వస్త్వలంకృత్యభివ్యక్తులు పొసఁగంగఁ జిత్రవిన్యాసంబు చెలువు గనఁగ
నతులకవిరాజరచితకావ్యములనంగఁ, జెన్ను వైవాటిచూడ్కికి చ్చేరువుమీఱఁ
బుష్యరథము లసంఖ్యము ల్పొలుపు మిగులఁ
బురవతంసము ద్వారకాపురములోన.
క. అచలత నవరత్నరుచి, ప్రచురత చిత్రప్రకారబహుసురపురస
ద్రచనతఁ బురిలో నరదము, లచలాధీశ్వరులమాడ్కి నలరుం జాలన్.
సీ. వెలఁది నీకై దండవెల యెంత తెల్పవే యలరునాకై దండవెల సులభమె
చను బంతు లీ రెండుఁ గొనవేడ్క చెలువరో చనుబంతు లీ రెండుగొనఁగ లేవు
ఆకాశసుమ మి దెం తబ్రమే కననీయ వాకాశసుమదృష్టి యబ్రమె కద
పలునొక్కులకుఁ బొలుపడెఁగదే చిగురిద్ది పలునొక్కు లిడఁగ నీపాటివార

వింతతావులు గనఁగ నువ్విళ్లు మాకు, వింతతావులు గనఁగ నీ వెంతవాఁడ
వనుచువిటులకుఁదమకుసయ్యాటమమర, విక్రయింతురుపుష్పలావికలువిరులు

సీ. వలపులీనఁగ సాఁగుఁ జెలువ నీకై దండవెల చెప్పరాదటే వలయుమాకు
వనిత పుంస్కోకిలాస్వాదితం బీనన రుచి చూడనీఁగదే రుచిరగాత్రి
పొలఁతి మాటఁగ నేల పొన్నపువ్విదిమాకుఁ జెన్నారు పన్నె చేమిన్నుముట్టె
వలువలోఁ డాఁచెదు వలుదపూబంతులు పుట్టినయవిగానఁ బుట్టె మనసు
అనుచు నాగరవిటులు నర్మానుబంధ, బంధురంబుగఁ బల్కెడుపల్కులాని
గోముమీఱిన నవ్వుల మోముఁ లలర, నమ్ముదురు పువ్వులవ్వీటనలరుఁబోండ్లు

ఉ. పోయినవారిఁ దేవసమె పుత్త్రడిబొజ్జకునైన మాదు చూ
చాయల చాయనే చనిన చక్కెరవిల్తుని చాయ నెన్నికం
బాయఁగఁజేయు లక్షణకుఁ బొల్పడు మాయబలాక్షిపదం బనం
జాయు విటాళి లోఁగొనుచుఁ జక్కని వేశ్యలు పొల్తు రప్పురిన్.

చ. సతతగిరీశభావమున సమ్మతశుద్ధకళావదాఖ్యసం
గతశివమూర్తియైన నధికస్ఫురదక్షికటాక్షవీక్షణాం
చితగతిమాత్రనే రతివిశిష్టపరంపర లీను నిక్కువం
బతిశివమూర్తు లంచు విరులందఁగ వేశ్యలు పొల్తురప్పురిన్.

సీ. చందనాలయమహాచలరాజరాజత్సుగంధచందనగంధకలన మీఱి
నానామహీరుహానూననవ్యామోదసుమగుచ్ఛపరిమళస్ఫూర్తిఁ దనరి
రసరమ్యపద్మినీ*రాగసంగమపరిప్రాప్తంబు మధుసేవఁ బరిఢవిల్లి
సకలవధూటికాసముదయాశ్రయకామసంతతాధారతాసరణి నలరి
మెలఁగుచుండెడు మేనును మేను నెడమ, నతులభీతినిబాలెమందగతులుసాగియ
నప్పురంబునఁజరియించు నహరహంబుఁ, బట్టుగైకొని మృదుమరుద్బ్రహ్మచారి

సీ. శక్తిత్రయజ్ఞానసంపత్తి నలరారి పంచాంగనిర్ణయప్రౌఢి మెఱసి
‡యావాప్యతంత్రకార్యక్షమత్వము గాంచి వృద్ధిక్షయంబులవిధము తెలిసి
చతురుపాయవిచారచాతుర్య మిరవొంది షడ్గుణప్రజ్ఞాప్రశస్తి నెరసి
రాజ్యాంగసప్తకరక్షకస్థితు లూని ద్వాదశరూపవిభేద మెఱసి
మతిబలస్ఫూర్తి నలబృహస్పతికి మించి, యఖిలవిద్యలనెచట†సాహ్యంబు లేక
యప్పురంబున నలరుదురనుపమాన, మానగుణరత్నఖనులుప్రధానఘనులు

*పదంబునను — మూ. *రాముసంగ — మూ ‡ఆవాప్య — మూ. †నాప్యంబు — మూ.

క. ప్రథమానిర్దిష్టతఁ బ్రా, గ్భధగణ ముపసర్జనత్వబోధకు నమరుం
బ్రథమానిర్దిష్టత నగు, ప్రథ నుతధన్యత్వ మొనరఁ బరఁగి రమాత్ముల్.

వ. ఇట్లు సకలపురలక్షణలక్షితం బై నిఖిలలోకవీక్షాపేక్షాసేచనకం బగునప్పు
రంబును ధరానుకూలవల్లరీనాయకరత్నం బెవ్వ రనిన.

చ. కలఁగనివాఁ డదెన్నఁటికిఁ గాననివాఁడు జగద్ధితార్థినై
కలఁగనిమానవప్రకృతిఁ గాంచినవాఁడు నిజాశ్రితాభిదా (?)
గలకనినైనఁ గావనను కట్టడిమాటకుఁ గానివాఁడు మే
ల్కలఁగనిచాయ నవ్వఁగనుగల్గిన నిద్దపుమోమువాఁ డొగిన్.

ఉ. తప్పనివాలువాఁ *డనిని దప్పనిమాటలవాఁ డొకప్పుడుం
దప్పనివాఁడు నమ్మికలు దప్పనిబంతి మెలంగువానివె
న్దప్పనివాఁడు తప్పులకుఁ దప్పనివారలఁ బ్రోవనన్నవా
తప్పనివాఁడు ద్వారవతిఁ దప్పనినీతిగ నేలు నెప్పుడున్.

సీ. సచ్చిదానందలక్షణలక్షితుం డౌచు వేదాంతలక్ష్యత వెలుఁగు నెవఁడు
జగదుద్భవస్థితిసంక్షయహేతుత సర్వజ్ఞతాతిప్రశస్తుఁ డెవఁడు
మాయానుబింబితమహనీయతేజుఁడై క్షేత్రజ్ఞవృత్తిచేఁ జెలఁగు నెవఁడు
సేవకాభీష్టార్థసిద్ధ్యర్థమై బహురూపనామముల నిరూఢుఁ డెవ్వఁ
డతఁడుపరముండుసకలలోకానుశాస,నార్థమయథార్థమనుజవేషార్థియగుచుఁ
గృష్ణుఁ డనునామ మఘవనకేలి గాఁగ,నతిముదంబున ద్వారకనధివసించు.

సీ. ప్రామినుకఁగమితమ్మిపట్టుప ట్టగునంచ యంచతేజీతేనిఁ గాంచువేల్పు
వేల్పురాతాచాయవెలయు చక్కనితండ్రి తండ్రినెఱుంగక తనరుప్రోడ
ప్రోడచేరువకాండ్రఁ బ్రోచుమిాఁదటిగిడ్డి గిడ్డిమందలనుండు దొడ్డజంత
జంతరక్కసికానదొంతు లేర్చెడుచిచ్చు చిచ్చుకన్గలవాని నచ్చుజోడు
జోడుకన్నుల సెకఁ జల్వఁ జూపుమేటి, మేటిసుడివాలుఁ దాల్చినమేలుబంతి
బఁతివలె వ్రేల బలుకొండఁ బట్టుదిట్ట,దిట్టముగ నేలు నవ్వీడు తెలివిమిాఱ.

సీ. తనసుదర్శనలీల తనసుదర్శనలీలకరణిచేఁ బరదానగరిమ మెఱయఁ
దనవిక్రమస్ఫూర్తి తనవిక్రమస్ఫూర్తియనువున జగముల నాక్రమింపఁ
దననేత్రమహిమంబు తననేత్రమహిమంబుపగిదిఁ జిత్రాలోకపటిమ నెఱపఁ
దనకరాంభోజంబు తనకరాంభోజంబుపోల్కి వసాధ్వసామోదము లిడ

*డనిని.

ద్వారకాపురినేలునుదారమహిమ, మహిమలయుభారముడుపఁగామనుజలీల
నతిపరాయత్తసంరక్షణక్రియాప, రాయణుం డగునట్టినారాయణుండు.

సీ. నిగమశిఖాపద్మినీచారుహంసంబు నిరవద్యసద్గుణనీరరాశి
నిజదాసఖేదాగ్నినిరస‡నాంభోదంబు నిర్మలకీర్తిధునీమహాద్రి
నిఖిలార్థదాననిర్నిద్రభూమీజంబు నిరుపమవైభవనిత్యవసతి
నిరవధికానందనియతినివాసంబు నిటలదృఙ్మఖసురనికరనేత
యలరు ద్వారక సర్వలోకాతిశాయి, చాతురీలేశ(హత)బహుళాతతాయి
(సాధు)చేతనమానసోత్సవవిధాయి, మాయిజనమాయివిబుధసన్మానదాయి

సీ. సైంధవజలమధ్యసంచార మందుట గిరిధారణోదీర్ణకీర్తిఁ గనుట
భూదారభావంబుఁ బొందుగాఁ బడయుట నరసింహవేషంబు నలువుకొనుట
బలిదైత్యగర్వసంపత్తి హరించుట రక్తైకతర్పణరతి నెనయుట
ఖరదూషణోద్వృత్తికలిమి వారించుట నిజకామపాలత నెఱి మెలఁగుట
యతిపరశ్రుతిగతుల సన్నుతిగలుగుట, నతులితంపుఁబ్రసాదిత్వమానిమనుటఁ
బూర్వపరలీలలప్పుడ పూనికొనుచుఁ, గృష్ణుఁడలరారునధికరోచిష్ణుఁడగుచు

సీ. నెనరుఁజూపులవాఁడుగనువానిఁగనువానిఁగనువానిఁగనినరూపొనరువాఁడు
పొనరునవ్వులవాఁడు మొనమించు మొనమించు మొనమించుజిగివల్వనెన
[యునాఁడు
భంగ మందనివాఁడు రంగారు బంగారు బంగారుఁబోఁడి చేపడినవాఁడు
కడలినుండెడివాఁడుకడపల్లుకడపల్లుకడపల్లుమహిమంబుగాంచువాఁడు
కలఁడు లేఁడను రెండుమాటలకు మించి, వింత యగుకల్మిచే విఱ్ఱవీఁగువాఁడు
కృష్ణుఁ డనుపేర నఘ మణఁగించువాఁడు, పురుషుఁ డాద్యుండు ద్వారకాపు
[రికి ఱేఁడు.

వ. వెండి యు జగజ్జన్మాదికారణం బైన యప్పురుషోత్తముండు నిఖిల*విశ్వం భరాభరోపసంహారార్థంబు గా దేవకీవసుదేవులకుఁ బుత్త్రభావంబున మాయామానవశరీరం బవలంబించి యతం డనుప నందయశోదానందకందంబై నందునిపల్లియయందు యశోదాతపఃఫలాయమాన నిజశిశుశరీరపోషణుండై వసియించుచుఁ దత్కాలంబునఁ బూతన విగతచేతనం గావించి శకటాసురు హరించి తృణావర్తు నడంచి నిజైశ్వర్యజ్ఞాపక విశ్వరూ

‡నాంభోజంబు—మూ.   *విశ్వంభరాభరా భరోపసం—మూ.

పప్రదర్శనాద్యద్భుతంబుల యశోద న్విస్మయానందంబుల నందించి యమళార్జునంబుల భంజించి బృందావనంబున గోపాలబాలకబలరామసహితుండై గోవత్సపరిపాలనం బభ్యుపగమించి వత్సాసురు విదారించి బకదైత్యు మర్దించి యఘాసురు ఖండించి చతుర్ముఖమాయావినిర్మిత గోగోపవత్సాపహరణనిమిత్తంబునం దాన గోగోపవత్సరూపంబులు ధరించి విహరించి ధేనుకు మథించి యమునాహ్రదంబున నుండు కాళీయోరగంబు వెడలించి దవానలంబుఁ గబళించి ప్రలంబునకు బలునిచే లయంబు ఘటింపించి గోపకన్యాసహస్రక్రీడనం బంగీకరించి విప్రభామలఁ గరుణించి గోవర్ధనాచలం బుద్ధరించి సుదర్శను శాపవిముక్తుం గా నియమించి శంఖచూడు జముం జూడం బంచి వృషభాసురు మాయించి కేశిదైత్యు*మాయించి వ్యోమాసురు నిర్జించి మథురాపురంబునఁ గువలయాపీడమహాగజంబుఁ ద్రుంచి కుబ్జావక్రతానివారణాద్యద్భుతకృత్యంబులు నిర్వర్తించి బలరామసహితుండై ముష్టికచాణూరుల నిగ్రహించి కంసన్యగ్రోధాది నృశంసుల హింసించి యుగ్రసేనుఁ బట్టాభిషిక్తుం గా ననుగ్రహించి ‡ బ్రహ్మచారితోరీకరణపూర్వకంబుగా సాందీపుని సమీపవర్తిత్వం బనుసరించి పంచజనుం గీటడంచి తద్దేహగతశంఖంబు ధరియించి జమునివలనం దెచ్చి గురునకుం బుత్త్రు నర్పించి యక్రూరముఖంబున గోపికల ననునయించి జరాసంధుఁ గాందిశీకుంగా ఘటియించి కాలయవనపరిత్రస్తమథురాపురజనావనార్థంబు వార్ధిమధ్యంబున ద్వారకానగరంబు విశ్వకర్మనిర్మాతచే నిర్మింపించి యందుఁ దన యోగమాయా బలంబున మథురానివాసుల నందఱఁ బ్రవేశింపించి ముచికుందుచేఁ గాలయవనుసమయ సంకల్పించి ముచికుందుం గృతార్థసార్థవాహుంగా నభిమతించి జరాసంధుఁ బునర్దండయాత్రానిమిత్తక ప్రవర్షణపర్వతారోహణానంతరంబ తద్గిరిదాహంబు గావించి బలరామ సహచరుండై ద్వారవతియందు నివేశించి తదనుసమయంబున రుక్మిణీనామంబున మానుషీవేషంబున దీపించు మహాలక్ష్మి లక్షణవతిం బరిగ్రహించి యాభాగ్యవతియందుఁ బ్రద్యుమ్నకుమారు నుత్పాదించి జాంబవతి వరియించి సత్యభామం బరిణయించి శతధన్వుని సమయించి దీపించుచు మఱియు ననేకధాపన్నం బై యుపమాలంకారంబు ననుకరించుచు ద్వితీయప్రతిభటరహితం బై యనన్వయంబు ననుసరించుచు, నేకధర్మాశ్రయం బై యుపమేయో

* ఇఁకూడ మాయించి యనియే యుండునా.

‡ బ్రహ్మచారితోరీకృతకరణపూర్వ-మూ.

పమాలంకారంబు హసించుచు భేదాభేదవాదనిదానం బై స్మరణాలంకారంబు నిరసించుచుఁ బ్రకృతోపరంజకం బై రూపకాలంకారంబు ననుగ్రహించుచుఁ బ్రకృతోపయోగిక్రియార్థాప్రాకృతస్వరూపం బై పరిణామంబు నాదరించుచు రసికజనప్రతిభావిలాసగృహీతానుభవం బై భ్రాంత్యలంకారంబు లోఁగొనుచు నిషేధవచనప్రతియోగి యై యపహ్నవాలంకారంబుఁ గాదనుచు బహుజనపరికల్పితబహూల్లేఖం బై యుల్లేఖంబుఁ బైకొనుచుఁ ద్విప్రకారమనోహరం బై యుత్ప్రేక్షాలంకారంబు మార్కొనుచు ననిశ్చయాంతం బై సందేహాలంకారంబుఁ దోడుకొనుచు మహావాక్యప్రతిపాదితైకత్వం బై నిదర్శనాలంకారంబు విడంబించుచుఁ గవిప్రౌఢోక్తివిషయం బై యతిశయోక్త్యలంకారంబుఁ దిరస్కరించుచు నవజ్ఞా‡తవర్ణ్యం బై ప్రతీపాలంకారంబు నిందించుచు బింబప్రతిబింబభావోపేతం బై దృష్టాంతాలంకారంబుఁ బరీక్షించుచు హితాహితతుల్యవృత్తికం బై తుల్యయోగితాలంకారంబు నాజ్ఞసేయుచుఁ బ్రసిద్ధాధిక్యవిలసితం బై వ్యతిరేకాలంకారంబు వంక లెన్నుచు సమాహితసార్థముక్తినిలయం బై సహోక్త్యలంకారంబు నాక్షేపించుచుఁ దత్ప్రతిభటశబ్దార్థసంసేవితం బై వినోక్త్యలంకారంబు ననుగమించుచు నర్థాంతర†సమాక్షేపాధిష్ఠానం బై సమాసోక్త్యలంకారంబు నుల్లసం బాడుచు సద్భావరమ్యం బై పరికరంబుఁ గినియుచు నానార్థనిధానం బై శ్లేషాలంకారంబుఁ జౌకసేయుచుఁ బ్రస్తుతకార్యప్రత్యాయనసమర్థం బై యప్రస్తుతప్రశంసాలంకారంబుఁ జౌకళించుచుం గార్యానుమేయకారణభావం బై ప్రస్తుతాంకురాలంకారంబు నవఘళించుచు వ్యాప్తిసముల్లసితం బై యనుమానాలంకారంబు బెదరించుచు విశేషభావగమ్యం బై పర్యాయోక్త్యలంకారంబు విదళించుచు *విధినిషేధవచనమూలం బై నిషేధాలంకారంబుఁ బ్రతిషేధించుచుఁ బరిహృతవిరోధం బై విరోధాభాసాలంకారంబు విరోధించుచు నకార్యసంబంధం బై విశేషోక్త్యలంకారంబు నవమానించుచు నకారణకార్యవశంగతం బై విభావనాలంకారంబు నిరోధించుచు విలక్షణకార్యోత్పత్తిమంతం బై విషమాలంకారంబు బహూకరించుచు విచిత్రప్రయత్నసంబంధి యై విచిత్రాలంకారంబుఁ బోనాడుచు సూక్ష్మోదారం బై సూక్ష్మాలంకారంబు మన్నించుచుం

‡తాపర్ణ్యం బై-మూ. †సమాధోపాధిష్ఠాన-మూ.

*విధ్యలంకారవిషయ మిందులోపించినదేమో.

‡గారణమాలాలంబం బై గుంభాలంకారంబు ఘటించుచు గృహీతముక్తం బై యేకావళ్యలంకారంబుం గసరుచు దీపకైకావళీయోగం బై మాలాదీపకంబుఁ గికురించుచు నుత్తరోత్తరగుణోత్కర్షం బై సారంబు వెఱపించుచు మఱియు నుపాదానలక్షణలక్షితం బై జహదజహల్లక్షణావ్యాపారద్వయంబు జయించుచు వృద్ధ*నిష్టాపదసర్వనామస్థానం బై సంస్కృతశబ్దానుశాసనంబు ననుశాసించుచుఁ జతుస్సాధనాభిగమ్యం బై ప్రమాణదర్శనంబుఁ జుంబించుచు, నిశ్చితవేదార్థం బై వాక్యశాస్త్రంబుఁ గేలిసేయుచు సద్విత్వం బై ప్రాకృతవ్యాకరణంబుఁ గారించుచుఁ బ్రత్యయసులభం బై ఛందంబు నపలపించుచు స్థిరప్రాణ్యుపకృతిపదం బై వికృతివ్యాకరణంబు నపహ్నవించుచుఁ బ్రకృతివికృతిసంశ్రయం బై మహానాటకంబు నదరించుచు నమితం బై గద్యకావ్యంబుఁ గాకుపఱుచుచు సువృత్తావృతం బై చంపూప్రబంధంబు ననుబంధించుచుఁ గళాస్వరసహితం బై గాంధర్వవిద్యం గంపించుచు నస్తోకహస్తలక్షణమధురం బై భరతంబు గనికరించుచుఁ దనరూపంబు మిగుల వెలుంగ నసముండేని సముం డై యుదరుం డయ్యు సదరుం డై యరిభరణప్రవీణుం డయ్యు నరిహరణప్రవీణుం డై సవిశేషుం డయ్యు నవిశేషుం డై యమానుం డయ్యు సమానుం డై యగదుం డయ్యు సగదుం డై వనవిహారశీలుం డయ్యు నవనవిహారశీలుం డై సోదయుం డయ్యు ననుదయుం డై శేషి యయ్యు నశేషి యై యహీననిద్రాముద్రుం డయ్యు నిద్రావేళరహితుం డై యనర్జునుం డయ్యు నర్జునాధారత మెఱయుచు లోకబాంధవుండు గావునఁ గమలాలయామోదఘటకత్వంబునం దమోహరణపాటవంబునఁ బొటిల్లుచు స్పర్శవిధుండు గావునజగదాహ్లాదకరత నమలినతారావళీమనోహరతం బ్రవర్తిల్లుచు సమవర్తిగావునం బ్రియాప్రియతుల్యయోగదండధరత ధర్మనిర్వాహణధురంధరత నాలంబించుచుఁ గాలుష్యంబు వర్షాసరిత్సరజ్జలకుపితాంగనాహృదయంబులయంద పదనియమాభావవర్ణవైపరీత్యంబులు ప్రాకృతవ్యాకరణంబునంద యస్పష్టాలంకారత సురతమృదితముదితాధ్వనికావ్యంబులయంద విరాగత చుంబితకాంతాధరంబులయంద యసుందరత్వంబు మధ్యమకావ్యంబులంద నీరసత్వంబు వజ్రాదిమణిచిత్రకావ్యంబులంద నిరర్థకత్వం బపుష్టపదంబులంద యకళావత్త్వంబుద్రుతప్రకృతులయంద వక్రత కాంతాఫాలాలకశరవిశే

‡ ఇందుఁ గారణమాలాగుంభశబ్దములు తాఱుమాఱు అయినవి.   *శిష్టా-మూ.

షార్థచంద్రులయందు ప్రవృత్త్యాహారవర్ణాకర్ణాకృష్టధనువులయందు కఠినత లలనాకుచకటితటంబులయందు నీరసకావ్యతర్కోక్తికదంబంబులయందు ప్రదోషత రజనీముఖాసంస్కృతంబులందు యర్థభేదంబు శ్లేషయందు వృత్తిభిద యలంకారశబ్దమనంబులందు నిర్దయత మదనకదనకదనంబులందు స్వపక్షాభావంబు కేవలవ్యతిరేకహేతువునందు దారిద్ర్యంబు మృగతృష్ణామృగేక్షణామధ్యంబులందు కళంకంబు కళానిధియందు చాంచల్యంబు చంచలాక్షీకటాక్షసైంధవఖురాంచలంబులందు యనమ్రత యసజ్యచాపంబులందు యప్రసాదంబు మేఘావృతదినంబులందు యగుణాశ్రయంబు సురతభిన్నహారంబులందు యహిభయంబు పాతాళంబునందు యస్ఫుటత్వంబు వీణాకలకలవాద్యభేదంబులందు మానభంగహేతుత నాయకకృతనాయికాచరణపాతంబునందు పత్త్రప్రకర్షత సముద్రతరంగంబులందు యనభిజ్ఞనిబంధనంబులందు యపాత్రత యుపరత నాట్యరంగస్థలంబులయందు మిథ్యావాదిత యద్వైతవాదులందు యప్రకాశత గుప్తవైతానాగ్నులయందు వికృతభావంబు ప్రాకృతాంధ్రభాషలయందు సమాధి పదబంధయోగీంద్రమానసంబులయందు మెలఁగ నఖిలజనులు నగ్నిమాడ్కి శుచిమంతు లయ్యుఁ దాపకారిత్వ మెఱుఁగక చంద్రుమాడ్కి నాహ్లాదకరు లయ్యుఁ గళంకులు గాక రవిభాతి సాభ్యుదయు లయ్యు నస్తంగతిఁ గానక మేరువుకైవడి నున్నతు లయ్యుఁ గాఠిన్యంబు గనక పయోధిచెలువున గాంభీర్యరత్నాకరంబులు గాంచియు భంగంబులు దెలియక కుబేరువడువున నర్థసంపన్ను లయ్యుఁ బరాశ్రయంబు సేయక యింద్రువైఖరి నిరుపమభోగశాలు లయ్యు దృష్టిభేదంబు లధిగమింపక యనుపపన్నఖేదు లై యనుగతమోదు లై యప్రాప్తపవాదు లై యాశ్రితసాధువాదు లై యనురసప్రసాదు లై యతిప్రియవాదు లై యతిశయితవినోదు లై చెలంగఁ బరిపాలనంబు సంఘటించు సమయంబున.

—: కథాప్రారంభము :—

క. రిక్కలదొరకళ కిది యమ్మక్కనచే యెంత చెలువ మమ్మక్క యనం
జక్కఁదనంబుల కుప్పగు, నొక్కసరోజాక్షి రవితనూభవ యలరున్.

క. అందముగల తలిదండ్రు ల, మందానందమునఁ బెనుప మందిరమునఁ గా
ళిందీనామతఁ బెరిఁగె న, నిందితయమునాతరంగిణీసోదరి యై.

వ. ఇట్లు పెరుఁగుచు నబ్బాల తనశైశవంబున.

సీ. చెలులతోఁ బరివేషములు మేలుతనబొమ్మరిండ్లుగాబొమ్మపెండ్లిండ్లు సేయుఁ
దారకాగ్రహవీథితరుణులతోఁ గూడి యొప్పుగా వెన్నెలకుప్ప లాడుఁ
దనరారు సయ్యింద్రధనువులపై నెక్కి యింతులతోడ నుయ్యేల లూఁగుఁ
గూర్చుకన్నియలతోఁ గూడి కుంభంబునఁ గొమరొప్ప గుజ్జనగూళ్లువండు
మొగులుచాటున*దాఁగిలిమూఁతలాడు,సప్తఋషిబాలికలతోడసరసమాడు
సంచబోదల కెల్ల నాట్యములు గఱపు,బాల నవశైశవారంభవేళలందు.

చ. జలదముపాటునం బొలిచి చాన మెఱుంగయి మిన్నువాఁకయం
‡చలమునవిల్చి యంచయయి, చంద్రుపిఱుందఁ దదీయరేఖయై
మలయును బువ్వుఁదీఁగెయలపాటునఁ గల్పకవల్లి లీలయై
లలిఁ గిరుకించుఁ దోడిచెలుల న్నతి†దాఁగిలిమూఁతలాడుచున్.

క. నీలాభగవత్యంశజ, బాలిక బాలారవిందపంక్తులు దిశలం
జాలం జాల రచించును, లీలన్ శ్రమపడుచుఁ? దనదులేఁజూపుగమిన్.

క. దిన మొక్కచాయఁ బెరుఁగుచు వనజాయతనయన చూడ వన్నెఁదనర్చెన్
మనసిజుఁ డాడింపఁగ గవ్వి,సన దీసిన పసిఁడిబొమ్మచందము మెఱయన్.

చ. మదవతి వాక్యపద్ధతి సమంచితరీతి ఘటిల్లి వర్ణముల్
పదులు గణింప నైదు నొకపట్టున నొక్కొకచోట నాలుగే
పదులు వసించు నొక్క యెడఁ బాయును నాల్గు లిపుల్మఱొక్కెడం
గదిసి మెలంగెడుం దెలియఁగాఁ బదియు న్మఱి నాల్గువర్ణముల్.

క. వైదర్భిమీఱు నెచ్చెలి, వైదర్భీరీత్యుదీర్ణవైభవరసధా
రోదారకవిత యెట్లు ప్ర,మోదావహ గాదు రసికపురుషుల కెల్లన్.

క. పదచిత్రతార్థచిత్రత, లొదవినకవితయు విచిత్రమొగిఁ గనుపట్టుం
బదగతుల సోపమం బై,యది నిరుపమ మగుచు మెఱసె నబ్రముచూడన్.

సీ. సుప్తిఙ్విశేషసంశోభితత్రివిధశబ్దంబులు దోషసర్వస్వ మెడల
శయ్య నమర్చుచు సత్పాకశుద్ధిగఁ ద్రివిధగుణంబుల రీతు లమర
వృత్తులు చెలువార వివిధరసానుగపదవర్ణసమసనప్రాప్తు లొనర
వ్యంగ్యంబు మువ్వన్నె లమర శబ్దార్థవైచిత్రివిశేషము ల్వెన్నుమిగుల
వాగ్బలం బైనకవిత చెప్పంగ నేర్చెఁ, బ్రాఁతచదువులప్రోవుగాఁ రాఁపుఁబట్టి
విమలతద్రీతిమాధురివిన్నయపుడు,కవిగురువులుకవితగురుతయుఁగాంచఁగలరె.

---

* దొంగుడుమూఁతలాడు-మూ. ‡ యంచలదమునిల్చి-మూ †దాగిలిమూచులాడుచున్.

సీ. సంతతసన్మార్గసంచారిణిగఁ జేసె సారసాహారిహంసవ్రజంబు
వీణాక్వణత్పాణి వాణి యంతర్వాణి వాణీవిశేషసర్వజ్ఞఁ జేసె
బంధురగాంధర్వపాండిత్యనిధిఁ జేసె విమలాశ్వవదనసాధ్వీజనంబు
సర్వభారతశాస్త్రగర్వితగాఁ జేసె రమితగీర్వాణపర్వాబ్జముఖులు
కల్పితానల్పసంకల్ప(కావ్య)కథల, లలితరీతులు మీఱఁ గల్పనలు చేసి
దిద్దె నద్దివ్యమునిసతీతిలకకులము, వెలయఁ గాళింది నబ్బాల్యవేళయందు.

సీ. ఉదయవేళల వాణి యురునృత్తబహువృత్తిబోధకగ్రంథము ల్పొసఁగ నేర్పెఁ
దరువాతిమొద ధరాధరరాజనందన మహితాగమోక్తిమర్మములు దెల్పె
దాపిమ్మట రమాతరళాక్షి రత్యలంకారశాస్త్రములు పొంకముగ నేర్పె
నెడనెడ రశ్మిత నెసఁగు పన్నగరాజు శబ్దరహస్యంబు చక్కఁ బలికె
గౌతమవ్యాసకణచరకపిలజైమి, నులు స్వనిర్మితదర్శనంబులు నొడివిరి
మూఁడుమూర్తులముద్దు యాప్రోడ తండ్రి
యంకమునఁ బ్రోదిగాంచు నియ్యబ్జముఖికి.

క. చదువులగని కన్నాయన, చదువులు గ్రహియింపనేర్చు *సవిత్రుతనుజ దాఁ
జదువులు సాకల్యంబుగఁ, జదివె ననుచు వర్ణనంబు చలుపఁగవలెనా.

వ. అంత.

మ. గణుతింపన్ స్మరజీవనౌషధి యనంగబ్రహ్మతంత్రాంకురా
ర్పణసర్వంసహ కామదైవతసపర్యావాహనాకారణా
క్షణ మబ్జాస్త్రజగత్త్రయీవివశకృత్సంమోహనాస్త్రంబు భూ
షణసాకల్యసమానవేష మయి యోషాయౌవనం బొప్పెడిన్.

క. ముంగురులరంగు లలవడె, నంగనపాలిండ్లు మిట్టలై కనుపట్టెన్
అంగముల మెఱుఁగు లెక్కెను, శృంగారముతోడఁ జెలికి సిగ్గును గదిరెన్

సీ. నానాఁట నవయౌవనంపుఁబూఁదోఁటలో రహిమించు మదనాంకురంబనంగ
ననుపమనవయౌవనారంభజలరాశి లలిఁదేరు పవడంపులతిక యనఁగ
సరసలావణ్యవర్షాకాలఘనవాటి రంగుమీఱిన క్రొమ్మెఱుం గనంగ
సలలితప్రాయంపుసానఁ దేఱి లసించు నసమాయుధుని మోహనాస్త్రమనఁగ
బాలశశిరేఖ దినదినం బోలి నెగడి, మెఱయఁ గళలంతకంతకు మిక్కుటముగ
వరుస సంపూర్ణభావత వఱలుకరణి, నమరెఁ గాళింది నవయౌవనాగమమున

---

* సరసతనుజ - మూ.

మ. తెఱపై బాల్యము వోవ బాల యతిదీప్తిం జూడఁగా నొప్పె వా
తెఱసొంపుం గటిపెంపు మేనుజిగి యుద్దీప్తస్తనౌన్నత్యము
న్మరిపంపున్నడతీరు పాదములయొప్పుం గాను లేమిం గనన్
ఓలివాయన్ జళిపింప నమ్మరునిచే నొప్పారుఖడ్గం బనన్.

సీ. కుటిలప్రచారము ల్కుంతలంబులఁ జెందెఁ జపలభావము నేత్రసరణిఁ జేరెఁ
బంకసాంగత్య మేర్పడ ఫాలమున నుండె నతిరాగవిలసనం బధర మంటెఁ
గఠినత్వమెల్ల నొక్కటఁ గుచంబులఁ జెందెఁ బట్టువీడమి నితంబమున నిలిచె
కలుము తెఱుంగముల్ గానుఁదీఁగె వసించె జాడ్యంబు నడపులఁ జాడ నమరె
మురిప మెల్లను సిగ్గులో మునిఁగికొనియె
*గుత్తెఱుంగమి యలనాభిఁ గూడికొనియె
నెలఁత తన బాల్యచేష్ట లన్నియునుఁ దన్ను
బాయకుండఁగ నొప్పె యౌవనమునందు.

చ. అలరువసంత మబ్బినపుడౌ నొకకొన్నిదినంబు లింతె వా
కలుములు నప్పుడు న్సమతకై ‡కొలఁగా మని పల్లవంబు లా
జలజదళాక్షిపాదజలజంబులు గైకొని పూజసల్పు న
య్యలరు లనాఁగఁ బాదనఖరాంకురము ల్గనుపట్టు నింతికిన్.

క. జిగి దప్పి చుక్కగమి యా,మగువపదనఖాలితోడ మార్కొనలేమిం
బగ లుడిగి యుండుటం గద, గగనములో డాఁగి రేయి గననగు నెల్లన్.

గీ. నిలుక డెఱుఁగని చిగురాకుని టదెంత, తాపడిన పద్మరాగమ్ము రాణయెంత
సొగసుఁగెందామరలసొంపుచూలకొన్న, వనితపదములతో సాటివచ్చు నెట్లు.

చ. ఎడసినకాండసంపదల కెంతయు స్రుక్కుచు వాడు టంది తా
రుడుగని వేతకోఁతలకు నోర్చుదొన ల్కలమంపుగర్వముల్
జడిమ వహించెఁ గాన సతిజంఘలతో సరిగాఁగ నేర్చునే
జడమతు లైనవారలకుఁ జక్కఁగఁ జిక్కునె సద్విచారముల్.

క. సరసిజలోచనజంఘల, సరివత్తు మటంచువచ్చి శరములపా లై
యిరుగడలఁ గట్ల పాలై, శరధులు కడు నొగిలెఁ దగనిసాహస మగునే.

క. మృదుపదమై మాధుర్యా,స్పద మై చెలిజంఘ రసము చాలఁ గఁజిలుకన్
మృదుపదమై మాధుర్యా,స్పదమై యలరారు రచనవదువు దలిర్పన్.

---

*గు తెఱుంగమి — మూ. ‡సమతకై కొలఁగా మని — మూ. ౧. సమతకై కొనఁగా?

క. పొరలేక సరస తెడలక, వరపల్లవవితతితోడ*వర్తింపక యి
ద్ధరపైఁ బడి తలక్రిందై, పరఁగిన సరిరాదు రంభ పడఁతితొడలతోన్.

చ. తలవిరియంగఁ బోసికొని తద్దయు నాకులపాటు దోఁపఁగా
జలముల నెప్పుడు న్నిలిచి సర్వశరీరము భూతిలిప్తమై
వెలయఁగఁ బండ్లుఁ బూలుఁగొని వేసర కెప్పుడు మోచ దాఁ దపం
బలవడఁ జేయుచున్నయది యర్కసుతోరుతులా‡ఫలార్థితన్.

క. అతిమృదు వగుసతియూరుల, నతికఠినపుఁగరికరంబు లారసి చూడ
న్మతి రాదయ్యెఁ బ్రతీపమె, హిత మట్లా నుపమ నుడువ నిలఁబ్రాజ్ఞులకున్.

సీ. పూర్వాపరరూపమంజిమస్ఫూర్తిఁ గాంచి
చెలువకటి పాణినీయంబు చెన్నుగాంచుఁ
బృథ్వి విపులాతిహృద్యసద్వృత్త మగుచు
వేదపాదం బనా మదివేడ్కఁ జేయు.

క. నీల తానొట నయ్యాలి, నీలాలక పిఱుఁదురుచినె నిర్జించె నిలన్
వేలాతిగసర్వాంగ, శ్రీలన్ శ్రీగెలిచె సవతిచిట్టక మమరన్.

సీ. దిరదిరం దిరిగెఁ† గుమ్మరసారె రవిజాతపిఱుఁదుతో మురిపంబుఁ బెరుఁగవచ్చి
నట్టేటఁ బడియె మానక సైకతంబులు చెలిజఘనంబుతోఁ జెనకవచ్చి
బలుగిరిదుర్గంబుపా లయ్యె ధారుణి పైదలికటి సరిపడఁగ వచ్చి
రారాపిడులఁజెందెఁ దోరంపుటద్దముల్ పొలఁతిశ్రోణిచ్ఛాయఁ బూనవచ్చి
గండ్లఁబడిపోయె నరదంబుగండ్లు ముగుద
కాంచికాస్థానగరిమంబు గనఁగవచ్చి
పరుషవిషమత్వములు ప్రానుపాటు తమకు(?)
దలఁపనివి(లేవు) బాలానితంబమునకు.

క. అరుదైన చక్రవర్తిత, సరసుల సహవసతి గలదు చాలుదు మనియో
కరము భ్రమంపడి తిరిగెడు, దరుణీమణినాభిసదృశతకు సుళ్లెపుడున్.

క. లలనామణిపక్షంబునఁ, గలిమియు లేమియును నెఱుఁగఁగా నినడుము దాఁ
గలదని తెలియఁగఁజేసెన్, బలునాభీగహ్వరంబు పరిదృష్టంబై.

క. గూఢాగూఢవ్యంగ్యము, రూఢిం గనికనము లమరురుచులు దనర్పం
బ్రౌఢపయోధరమధ్యము, ప్రౌఢులమతి సమ్మదం బపార మొనర్చున్.

*వర్తింపగ—మూ. ‡ఫలాధితన్—మూ. †కుమ్మరసాన—మూ.

ఉ. ఆరమణీశిరోమణికుచాద్రియుగాంతరసీమఁ బుట్టుశృం
గారరసంపుజాలనఁగఁ గానఁగనయ్యెను ముద్దుఁగుల్కు నూఁ
గా రది నిల్వఁగా నయినయచ్ఛతనిమ్న మనంగ నొప్పుచె
ల్వారెడు నాభిగహ్వర మయారె మృగీదృశరూపవైఖరిన్.

క. అరయఁగ మనముల్ దివియుం,బరమాణువుఁ గలదటంచుఁ బరికించిన వే
హారిమధ్యనడుము సంశయ,పరమాస్పద మౌటనెట్లు పాటిలు నుపమల్.

గీ. చారుతర మైననాభిశృంగారసరసి
రసము పెల్లుబ్బి కుచమహీధ్రములనంటె
పాఱునూఁగారుజాలు పైఁ బయలుపడెడు
కరడు లనమించె ముద్దుఁగుల్కుకమలముఖికి.

మ. లలితశృంగారరసప్రవాహ మొనరన్ లావణ్యవర్షాగమా
కలనోద్భూతవళీతరంగములు పైకం దాఁకఁ బెల్లుబ్బును
జ్జ్వలతేజోమయ బుద్బుదద్వయము నాఁ జన్మించె నయ్యింతి మే
ల్వాలిచందోయి మెఱుంగు లుల్లసిలు భాస్వద్బాహుమూలాంత మై.

చ. అరయఁ ద్రివేణికాజల మనంగుఁదు గ్రాఁకఁగ జవ్వనంపు మే
ల్సిరి కడు నించి డింప నొగిఁ జెల్వ(గు)పైఁడి పనంట్లు గుబ్బలా
నురవడి డించు చోఁ దొడఁక నొప్పెడు జా లనఁ గాన నయ్యెడు
న్వరహారినీలమౌక్తికసువర్ణనిబద్ధవిభూషణప్రభల్.

క. అప్రకృతభూధరాదుల, కప్రకృతం బయ్యెఁ జెలువయప్రపుగుబ్బల్
అప్రకృతతయును బ్రకృతత,యాప్రకృతపుఁజన్నుదోయి నెనయుఁ గ్రమమునన్.

చ. కలయఁ బ్రసాద మొప్ప నధికస్ఫుట మై మధురత్వ మొందఁ గే
వలపరుషస్వభావపటుబంధము మీఱ సమస్తభూషణా
వలులు దలిర్ప సర్వరసవాసితఁ గావ్యమునాఁ జెలంగు నె
చ్చెలిచనుదోయి క్లిష్టతనుఁ జేకొని మానదు వో విసంధితన్.

క. ఉరుకుచభూధరపతికిం, గరిఘటములు మిత్రమయ్యెఁ గనకకలశముల్
పరికింప సమతఁ గైకొనె, నరులును సఖిభావ మందె నరుదు తలంపన్.

క. అరిగజకటదారణమున, నురుసుమనఃపంక్తిపోషణోదారతచేఁ
బురణించు మొనలు సూపుచుఁ, దరుణీవక్షోజభూమిధరరాజు కడున్.

ఉ. శంక యొకింత లేక చెలిచక్కనిబాహుల సాటి కేగఁగాఁ
బంకముఁ జొచ్చి కంటకులపాలయి లోఁ బలులేమిఁ జొచ్చెఁ గాఁ

పంకజనాళ లట్లగుట వాని హరించు శుచిత్వవృత్తిచేఁ
గొంకక సత్పథంబు గొను కూఁకిమిగల్గినహంసరాజియున్.

చ. వననిధిఁ బుట్టి సన్మణినివాసము నై హరికేలు వట్టి యా
ధనపతియిల్లు సొచ్చియు ముదంబున మంగళసూత్రవైభవం
బునఁ దనరారనైతి నని పూనిక శంఖము చామకంఠ మై
ఘనత వహించి కాంచు మణికాంచనమంగళసూత్రసంపదల్.

క. నిటలాక్షుఁడు మూలంబున, నట హరిపత్రంబుమీఁద నమరుటకతన
న్వటఫలము ఫలము గాంచెను, బటుగతిసీయింతిచుబుకభావముగొనుచున్.

చ. సరసిరుహాక్షిదంతములసాటికి వత్తు మటన్నఁ గుందము
ల్విరియునుగా నిరంతరము వేసరి చీఁకటిబందిగంబులం
జొరఁబడి వాడుఁగా మిగులసూత్రముల న్సరిగట్ట నుక్కుఁగా
పొరిఁబొరిఁ గందుగా నెఱయ భూరికుచాంతరదుర్గసీమలన్.

గీ. *అక్షయంపుగుణస్ఫూర్తియమరెనేని, ఛిద్రములులేనిగుంభంబుఁజెందెనేని
తరణినందనముద్దులదంతపంక్తి, యాభిరూప్యంబు గాంచు ముత్యాలబంతి.

ఉ. పంచము లంట మే నిది యపాత్ర మటంచు వనాగమాంతశా
ఖాంచలవృత్తి నై చివు రుపాశ్రితమాధవసంగతైకర
క్త్యంచిత మై వధూటిమధురాధరతం జని చెందుటం గదా
కాంచెను సద్విజన్మపరికల్పితసంతతసంగసౌఖ్యముల్.

సీ. జలవాసతపమై(న)జలజంబులకుఁ గళాధరునిరాకకుఁ బ్రమోదంబు లేమ
లలి నట్టితప ముత్పలంబున కగునేని మిత్రవైముఖ్యంబు మిగులుచుండుఁ
గలదు భిక్షావృత్తి గండుఁదుమ్మెదలకుఁ బాయిత్వ మెన్నఁడుఁ బాయకుండు
గగనస్థితవ్రతం బగుచకోరంబున కెన్న దోషాకరునింపు గదురుఁ
గాన చక్కని కాళిందికన్నుఁగవకు, నెన్ననివి సామ్య మేగతి నెనయఁగలవు
ఎట్టికష్టంపుఁదపమైన నిలవిగుణత, గన్నఫలమిచ్చునను మాటగలుగుకల్ల.

గీ. నిచులబంధవరాలోకనిస్ప్రమీళ(?),లమలమాధుర్యరసవైభవాస్పదంబు
లగుచుఁజెలువారుకాళిందిసొగసుఁగన్ను,లన్నలోతమ్ములోయవియబ్జములకు.

సీ. చానకన్నులతోడిసాటిఁబూనఁదలంచి బ్రమసి బేడిసలు గాలములఁబడియె
జెలువయక్షులతోడిచెలిమి సేయఁగవచ్చి పొందమ్మిమొత్తముల్బురదబడియె

---

* యక్షయ్యగుణస్ఫూర్తి—మూ.

ముదితచక్షులతోడ ముసువు సూపఁగవచ్చి కల్వలు నీళ్ల(లో) నుళ్లఁబడియె
మానిని నయనయుగ్మంబు జోడని లేటికొదమకన్నులు భీతి బెదరుపడియె
రమణిరమణీయతరవీక్షణముల తేట, లూనఁబోవుచు మదిరంబులూఁతఁబడియెఁ
బొలఁతి చూపులచెలువమ్ము బెళుకు లొలయఁ
గోరి తేఁటులు బికిరంపుఁగూడు గొనియె.

గీ. చన్పకమునువ్వఁబువ్వనుసరవిఁగూడి, యింతిఘ్రాణంబునకు సాటి నెనయలేక
వంతనంతంతకునుదలవంపుగాఁగఁ, బండుటలుచూడమే ధరామండలమున.

చ. ఎదుట మెలంగువస్తు వొకయించుక కన్పడనీని మైలతో
నదనునఁ బెట్టు తెల్పులకు నబ్బదు నిల్కడ లేదు మార్దవం
బిది కొఱగాదు జన్మ మని యెంచి రతిస్మరదర్పణంబు ల
మ్మదవతిచెక్కులై యెపుడు మానని తేట మృదుత్వముం గొనున్.

క. నవనవరోచిర్నిచయ, ప్రవణము లగుకుందరదన శ్రవణంబులకు
న్నవ తనుచుఁ బల్కఁ దగునా, నవతను సరిగాక మెలఁగునవసంఖ్యనిలన్.

చ. చెలి చెలువంపుఁగర్ణములశ్రీ హరియింపఁగ నేల వచ్చె శ
ష్కులు లకటా వివేక మొనగూడక యయ్యపరాధ ముత్కటం
బిల నొనగూడె వాని కది హేతువుగా జను లెల్ల నిప్పుడున్
సలసలఁ గ్రాఁగునూనియలఁ జాలఁగఁ జాలఁగ ముంచి యెత్తుటల్.

క. కలకంఠిమృదుకటాక్షాం, చలరమ్యద్యుతులు నిండు శ్రవణద్వయి యొ
ప్పలు నించు*చీరసంబున, విలసిల్లెడుకూపయుగళివిధముం గొనుచున్(?)

చ. జలమరుపద్మనీలజలసంభవకైరవఖంజరీటప
క్ష్యలిహరిణాక్షిమీనహరిణాంకపతత్త్రుల దృష్టిమాత్రనే
తొలఁగఁగఁజేయుఁ గన్ను లని తోయజసూతి నవాఖ్యసంఖ్యల
న్నిలిపెను బార్శ్వయుగ్మమున నేర్పున నా సతివీను లింపగున్.

ఉ. తియ్యన కాని యొండు మతితీ రొకయింతయుఁ గానరాదు నే
నయ్యలివేణికన్బొమలయందముఁ జెందనటంచుఁ జప్పనై
యొయ్యన బెండు గైకొనుచు నుండు మనోజునిచేతిసింగిణీ
యెయ్యెడఁ బిల్లపిల్లతర మించుకయేనియుఁ జేగఁ జెందెనే.

క. కనఁ గన మిగిలెడుమధురిమ, గనఁ జెలికన్బొమలతీరు గానక మరుచే
ననచెఱకువిల్లు ప్రాణము, గనఁజాలక కాదె నిలువుఁగన్నులుపడియెన్.

---

*చిరసంబున—మూ.

క. పున్నమనాఁటినిశాపతి, కన్నియనెమ్మోముసాటి గనలేక కదా
సన్న మగుఁ దజ్జయంబును, మిన్నాఘాలంబు గాంచు మెఱుఁగులబలిమిన్

ఉ. తమ్ములమేలు పూనమిని దక్కులవెన్నెల మేనఁసోఁకిన
న్నెమ్మివహింపమిం గలుగునింద తొలంగఁగ నిందుఁజందురుం
డెమ్మెలతమ్మియుం జెలువయింపులనెమ్మొగ మోముఁ బూనెఁ గా
తమ్ములమేలు మేల్సొగసుఁ దాలుచు లేనగుతేటవెన్నెలన్.

గీ. నవతు గనఁడయ్యెఁ బూర్ణదోషాకరుండు
బహుబుణగ్రస్తజలజముల్ ప్రతిమకావు
పరిహృతాశేషదోషమై భవ్యకాంతి
వైభవము గాంచు నెచ్చెలివదనమునకు.

క. ఎన్నఁ బ్రతిబింబభావా, పన్నం బగు ముకురమునకుఁ బోటిలు నేలా
*గన్నన్న స్వమత బింబత, గొన్న వికర్తనతనూజగొనబు మొగముతోన్.

గీ. కాంతివారాశి యగుభానుకన్యమోము
జిగి యొకించుక యప్పగాఁ జెంది యొక్క
రేయి చెలువొంది యది దీర్పలేమిఁ బోడము
పాపము కళంకమై విధుఁ బాయకుండు.

గీ. బహుళపక్షపాతభావితుఁ డైనట్టి, చందమామ జడుఁడు సాటి యగునె
సమతఁబూని శాస్త్రసర్వస్వవిదురత, వఱలుచుండుచెల్వ వక్త్రమునకు.

చ. పగ లిది రేయి సాక మఱి పక్షవిభేదము గాంచ కెప్పుడుం
దగులు మహోదయస్ఫురణఁ దార్కొను నక్కనికూర్మిపట్టి మే
ల్సొగసుల నెమ్మొగంబునకుఁ జొప్పడునే సరి యంచుఁ బల్కఁగాఁ
దొగచెలి కాని దోషములు దూఁకొనుపానిఁ గళంకభావితున్.

క. కనఁజనియె ముకుర మిందుఁడు, కొనవ్వంజనియె మాఱుకొన్నఁ గజనియెన్
వనజంబు గాని నెచ్చెలి, గొనబుల నెమ్మోము సాటి గొన విజ్జగతిన్.

గీ. అమరు బింబానుబింబైక్య మరసిచూడ, నరుమబింబానుబింబులకైక్యవృత్తి
కంబుకంధరముఖదర్పణంబుతోడ, నైక్యమొనగూడెఁ జంద్రున కబ్బురంబు.

ఉ. సాటికి రానినీలములు సోనల రాపడెఁ బొఱుఁబోతులై
తేఁటులు పోయె మేఘములు దీనత మొల్లలు (వెట్టెఁ) జామరల్
గాటపుఁడొల్లఁబొ టూదవెఁ గన్పడెఁ బల్వగఁ గేకిపింఛముల్
పాటలగంధికొప్పుసిరిప్రాభవ మెన్నఁ దరంబె చూడఁగన్.

*గంగన్న సమతబింబత—పూ.

గీ. అఖిలసుమనఃకదంబకాభ్యర్హితంబు, నీరజాప్తతనూభవనీలకబరి
దానిసవతంచు నేగతిఁబూనవచ్చు, జగముకై నీరములు మోయుజలవహంబు.

క. అమరెడుకీల్జడ స్రగ్ధర, కొమపమిగులు పిఱుఁదు దలఁప గొనబగువిపులే
కమనీయతనువు చపలే, రమణీమణి యాకార వృత్తరత్నాకరమే.

క. చెలమా సుధ కధరము చం, చలమా కనుదోయి కుచము చాలితకనకా
చలమా వైపుల్యజితా, చలమా జఘనంబు ఘనము చానకు నెన్నన్.

క. రాకాచంద్రుని నగు నా, రా*కాంత మొగమ్ము కెంపురాకావికి మే
రా కామినియధరము చిగు, రాకా పాదంబు సురుచిరాకారమునన్.

క. †నాకము నగుఁ గానమ్మై, నాకము(జిగి)గుబ్బ యలపినాకము బొమ యా
లోకముల సుదతి హరిణా, లోకము నిందించు నౌర లోకము మెచ్చన్.

క. ధరమా కుచ మాబలుఘన, ధరమా నూఁగారు ‡నీరదాయకధారా
ధరమా కచంబు స్వర్ణవి, ధరమాధరమా మెఱుంగు ధరణిజఘనకున్.

సీ. ఇంపారుకీల్జడ యింద్రనీలముఁజేయు మధురంపు మోము పద్మంబుఁజేయు
ముత్యాలసరిఁ జేయు ముద్దురదశ్రేణి రుచిరంపు మోవి విద్రుమముఁజేయు
శంఖంబుఁజేయును జక్కనికంధర గుబ్బలు బంగారుకొండఁ జేయు
భూమిచక్రముఁజేయుఁ బొందైన జఘనంబు తనరుమధ్యమ్మనంతంబుఁజేయుఁ
గలికిపాదంబు పద్మరాగంబుఁ జేయుఁ, జాననిలువెల్లఁ దప్తకాంచనముఁజేయు
వెలఁదిఁగొనియాడు మాటలు వేయునేల, రమణిలావణ్యమొగిసముద్రంబుఁజేయు

సీ. జలధరమాలిక జగజంపుకీల్జడ చంపకమాలిక సరసనాస
భ్రమరవిలసితంబు కొమరారుకనుదోయి మత్తకోకిల యగుమంజుగళము
శిఖరిణి నైమించుఁ జెలువౌ రదశ్రేణి స్రగ్ధరయగు గుబ్బచన్నుదోయి
యమరువిద్యున్మాల యగును దనూయష్టి మత్తేభగతియగు మంజుపదము
అలభుజంగప్రయాతమై యారు దనరు, బంధురంబయ్యె సర్వాంగభవ్యలక్ష్మి
యరసిచూడఁగఁబం కేసుహాస్తసూతి, విశదలావణ్యమహిమసద్వృత్తమయ్యె

సీ. రమణిలావణ్యంబురాశిలోఁ గనుపట్టుఁ దేఁటులగుంపులు దెలివిమీఱు
మువ్వన్నెచందురుల్ ముద్దులమీనము లుసిరము లుంపెంగ సొంపునింపు
ముక్తాఫలశ్రేణి మురువంపుఁబవడంబు శంఖంబు గుబ్బలు లసరసనాళ
లందంపుఁజిగుళులు పొందైనజలనీలి బలువైనహ్రదము నిబ్బరపుదీవు

---

* కాద్య మెఁగము—మూ. † నాకమనగాకా—మూ.
‡ నీలఘ్రావకధారాధరము—మూ.

లబ్బురపువలపులీనెడునట్టిరంభ, లరిదిగావించు కూర్మంబు లధికమృదుల
పంకజాతంబు లసమానభాసమాన, కాంచనచ్ఛాయ నెపు*డొదవించుతీవె.

వ. ఇట్లు నిండుజవ్వనంబున దేవాసురమనుష్యలోకకాంతాపరావకామనీయ
కలక్ష్మీలీలాయతనంబును సర్వలక్షణైకలక్ష్యంబు నగునమ్మోహనాంగి నిఖి
లవిద్యావిజ్ఞానవిమలాంతఃకరణ యని విశేషించి సకలజనపరమాహ్లాదైక
కారణం బగుసంగీతశాస్త్రంబున మిగులఁ బ్రవీణ యగుట యారసి యారసి
కనీలవేణీముఖ సఖీజనంబులు తద్విద్యాపాటవంబుఁ దలిదండ్రులగు ఛా
యాసూర్యులకు డెందంబుల కమందానందంబుగాఁ దెలుపం దలంచి యొ
క్కనాఁడు.

సీ. మేటిమిన్నేటిపొన్నీట మజ్జనమార్చి చిన్నివెన్నెలవన్నెచీరఁ గట్టి
పొంగుసిబ్బెపుఁజన్నుబొంగరంబులమీఁదసొగసుగ్రొంబట్టుకంచుకముదొడిగి
నెఱికప్పుసిరి నొప్పు నెఱికొప్పు చెలువంద నందంపుఁబూదండ లమరఁ జుట్టి
రిక్కరామొక్కపెన్నిక్క చక్కఁగఁ జేసి చొక్కునెన్నుదుటఁ జేర్చుక్కఁ బెట్టి
కలువగమి కెగ్గుగలిగించుకన్నుఁగవకుఁ, గలికి కటి†నిగ్గుమిన్కులకాటుకయిడి
యలరు నాణిముత్తెపుసరులటుత నిలిపి, తీర్చి రీతి వెలఁదికిఁ గూర్చుచెలులు.

క. కాయమ్మున నాభరణని, ‡కాయమ్మ సఖీజనంబు ఘటియించుచనన్
మాయమ్మ సాటియగు, న్నాయమ్మకు మిగులు సవతు మాయమ్మనుచున్

వ. తదనంతరంబ.

క. ఏచ్చేయము నీవిద్యకు, నచ్చెరువడి నేఁడు సత్సభాన్వితుఁ డగుచు
న్వెచ్చని వేలుపు విలిచెను, ముచ్చటగా నీదుపాట ముదిపము చూడన్.

వ. అని విన్నవించిన.

ఉ. వచ్చె సఖీప్రయత్నమున వారిజలోచన వెన్కముందటన్
హెచ్చు కచాదిభారమున నెమ్మెలుకొనొఁగుల్కఁ గొప్పడా
లొచ్చెము లేనిచీఁకట్లుల నువ్వతిల న్వడి జెళ్కుమోముఁనం
దచ్చపుముల్కనవ్వు జిగి నందపువెన్నెలచాయ లొల్కఁగన్.

ఉ. కాంచెను గాంచనాంగి దనుఁగాంచినదక్షు సమస్తవిష్టపా
దంచితచక్షు నాశ్రితజనావనదక్షిణనిస్ఫురత్కృపా

---

*డొదవించితీవె—మూ. †కరెసిగ్గు—మూ.

‡కాయంమ్మనసఖీజనంబు సంఘటియించెన్—మూ.

సంచితవీక్షణం బ్రాగ్వచనసారతనూరుచిదుర్నిరీక్షు నా
కుంచితసద్వపుస్త్రితయగోపనపక్షు హతాసపక్షునిన్.

చ. కని కరమొప్ప మ్రొక్కిననుఁ గన్నియ నాదరణానువృత్తితోఁ
గనుఁగొని సన్మనోజ్ఞముఖకంజము రంజిల సత్కరంబుల
న్ననుఁదు కవుంగిలించుకొని యింపుగ మూర్కొని తచ్ఛిరోజము
ల్ననుపడఁదువ్వ చిట్లను నపారకృపారసవార్ధిఁ దేలుచున్.

సీ. పవడంపుఁదీవె రా బంగారుబొమ్మరా పొదలెడురాయంచబోద రావె
గుణరత్నరాశి రా గొనబుఁబూబంతి రా కొమరొప్పుముద్దులగుమ్మ రావె
యతివమేల్బంతిరా యందాలకుప్ప రా యొజ్జపైనక్రొక్కారుమెఱుప రావె
యప్పచ్చికొండ రా యతనువాలమ్మ రా సొగసైన చందురుసోగ రావె
ప్రాతి మైసట్టి నాతపఃఫలమ రావె, లలిత మైనట్టినవకల్పలతిక రావె
రాణగాంచిననాయింటిలక్ష్మిరావె,తలఁపులోనగూర్చు ననుఁగన్నతల్లిరావె.

ఉ. బంగరు లీనుచూపు గలబంగరుబోటికి సాటియైన మా
బంగరుకొండ వచ్చెఁ గులపావనసద్గుణవార్ధి వచ్చె నా
కొంగుపసిండి వచ్చె మదిఁ గోరినభాగ్యము వచ్చె వచ్చె మా
ముంగిటికామధేను వని ముచ్చట దీరఁగఁ బల్కి వెండియున్.

క. తల్లివి గద కన్యామ, తల్లివిగద సొగసుఁగులుకుఁదనముల సిరిమే
ల్తల్లివి గద సురభూరుహ, వల్లివి గద మమ్ముఁ బ్రోవ వల్లినిభాంగీ.

క. ఒప్పులకుప్ప నినుఁగ, న్నప్పటినుండియుఁ బ్రమోద మనుజలరాశిం
దప్పక మునుంగు నాకుం, జొప్పడె నభ్యుదయ మెన్నఁ జోద్యము జగతిన్.

గీ. అమ్మ నినువంటిపట్టి మాకబ్బెఁ గాన, చాయచాయకు మర్యాద

—(ఇక్కడఁ గొంత గ్రంథము లేదు)—

దములాలాపలఁ దనర
గేయవాక్కర్త్రి యనుపేరు గేలుకొనఁగ, వీణ వాయించె నవ్వేళ నేణనయన.

గీ. †తత్పదముభాతి మంగళార్థంబు గీతి, కది పరాత్మవచించుట నంచు నెన్ను
శాస్త్ర మాగీత మగ్గీతశాస్త్రవేత్త్రి, కబ్రమే భావిసన్మం(గళార్థ)మగుట.

క. రూపవతి గీతిభూషణ, దీపితమై మెచ్చుగాంచుఁ దీవ్రం బుపమా
క్షేపములు వడయునని సభ, నాపాదించుచును మోదమందిరి విబుధుల్.

---

*వృష్టితో—మూ. †తత్పంచాతి—మూ.

ఉ. ఛాయలు వేయు గల్గునెఱిసామికిఁ జాయలు వేయి రెక్కరో —
ఛాయలఛాయ జెం   సాతపత్రఁ ఘటిల్లె మే
ల్చాయలకెన్న మిక్కుటపుఁజాయఁ బ్రవర్తిలె ముద్దులాఁడి యా
ఛాయకుమారిగీతి (గనె) సంగతశీతలమాధురీస్ఫురత్.

వ. అయ్యవసరంబున విశ్వంభరాసర్భరభారాయమాణ దుర్మానకంసాదినృశంస దు(ష్టసర్పగారుడ)మణి యగుశ్రీకృష్ణదేవకపటయాదవశిరోమణి ముఖచంద్రబింబరుక్చంద్రికాడంబరంబున విజనయనజీవంజీవంబులకు సంజీవనంబపేక్షించి విరించిపథావధి యగుద్వారవతీపథంబు నాత్మశరణపూతచరణ(సరోరుహ) విన్యాసంబున ధన్యమూర్ధన్యంబు గాఁ గటాక్షించి తత్కటాక్షసమాక్షిప్తగౌరవ పరభాగసందానితమహాభాగవతద్విగుణితహరినామానుసంధానబంధురరోమహర్షాస్రకంచుకసముదంచితసర్వాంగనయును

నందామృతధారాప్రవాహంబున నపగతమోహాదిదోషపంకాంతరితతాలఘూకృతంబు నణుపరిమాణంబు నంతఃకరణంబు దేలియాడ మగిడి సత్యలోకంబు స్వాలోకవిషయంబు చేయం దలంచిన (జగ)ఝంపుకూటిజడదారి గ్రహరాజగృహరాజంబు సమీపంబున సమీచీనతానసధ్రీచీనతదనూనవీణాగానామృతంబు కర్ణకూపంబులనిండారనబ్బురపడిచేపడిన వీణియవదలి కదలక మైమఱచి పరచితహ(?)ంబునందె(న)నిమందపడి (?) డెందంబు వసంబు గాక మసల మెల్లమెల్లనం దేర్చి కూర్చుండి శిరంబుఁ గంపంబుతోఁ గూర్చి తర్జని నాసికం జేర్చి తనలో నిట్లని వితర్కించె.

ఉ. ఎక్కడిలోకమేఁ గనని దెక్కడిగానము (నాకుఁ గ్రొత్తగాఁ
దక్కిన)దిట్టిగాన మొకతావున నైన వినంగ మృగ్య మ
మ్మక్కయి దెంతచోద్య మహహా ననుఁ జొక్కఁగఁజేసె నద్దిరా
యక్కమలాక్షుకీర్తనమునందును డెందము డిందఁ కుండెడిన్.

క. జౌరా మును వింటిఁ బయిఁ, పారావారజకు సాటి(పద్మాక్షి కుమా)
రీరత్న మయ్యె సూర్యున, కారూఢిగుణాఢ్య * నీలయతులాంశం బై.

క. అక్కన్య సకలవిద్యల, దిక్కులఁ దనసాటిలేక దీపించును బెం
పెక్కు మిగుల గీతములన్, లెక్కింపఁగరాని మాధురీగుణ మనుచున్.

క. ఆతరుణి యపుడు తండ్రికిఁ, జేతం (బిగుసొత్తు సేవస్సే)మఁగఁ జోలుం
బ్రీతిగ నచ్చెలిఁ గనుఁగొన, కౌతుకః జన నాదు డెంద మెనయ దటంచున్.

* నీళయతులాం— మూ.

వ. ఇట్లూహించి.

సీ. సంగతతత్పురుషపదనిష్ఠాస్ఫూర్తి నలరారుపాణినీయం బనంగ
సిద్ధసాధ్యవిశేషబుద్ధస్వరూపతఁ బ్రాకృతవ్యాకృత (ప్రక్రియనఁగ)
జ్ఞాతాత్మరీతి నిర్ధూతాంజనాత్మత సాధ్వలంకృతివిశేషం బనంగ
సరళస్థిరకళాప్రశస్తిసద్భావత సరసాంధ్రశబ్దశాసన మనంగ
నరుగుదెంచెను నారాయణాభిధాయ, కాష్టవర్ణమనూత్తంసకాభిధాన
చతు స్వరస్వరవిశేష, హరిమహాతికరుండు శుభాకరుండు.

సీ. చంద్రోపరి సితాభజలవాహరేఖనాఁ దగుఫాలగోపిచందనము దనర
నైరావతాలింగితాభ్రభాఫగాబ్జలతాలినాఁ బసిఁడిజంద్యములు మెఱయ
సగ్రకాశ్మీరకింజల్క సముదయం బన జటాసమితి వెలుఁగఁ
గలధౌతనగమధ్యగతనీలవేదిక నాఁ గటిఁ గృష్ణాజినము దనర్పఁ
గల్పకస్కంధపరిణద్ధఘనలతమాల, వల్లి యన వీణ భుజమున వన్నెమీఱ
నలుదిశల మేను తెఱపి వెన్నెలలుగాయ,వచ్చె నారదుఁడవ్విభావసునికడకు.

ఉ. దూరమునుండి రా మునికిఁ దూర్ణము బంగరుగద్దె డిగ్గి బ
ల్గారవ మొప్పఁగా నెదురుగాఁ జని భక్తిభయాంచితంబు ల
వ్వారిగ సందడించుమది వారిజబంధుఁడు సాఁగి మ్రొక్కెఁ ద
చ్చారుపదాంబుజాతములు సాధుకరద్యుతు లంటి రాజిలన్.

క. మ్రొక్కినఁ *జెయ్యులసాకిరి,మక్కువఁ గైగ్రుచ్చి యెత్తిమది ముదమలరన్
అక్కలహాశనమునినగు,మొక్కలుచొక్కటముగాఁగ మొగమునసమరన్.

క. దీవించె నీకు దుర్లభ, మేవస్తువు లేదు దేవ నిడకుండఁగరా
దేవస్తు వక్షయం బగు, నావస్తువు నీకుఁ జుట్టమగు నిజ మనుచున్.

వ. ఇట్లు భావిశుభంబుఁ దెలుపు పలుకు వలుకు తొలిపలుకులగమికానిగాదిలి
కొడుకుం గడగనని వేమక గడలుకొన ముందట నిడుకొని వచ్చి యచ్చె
రువులకు నెలవగు తననెలవునకుం దెచ్చి దచ్చిదిక్కు లచ్చంపుఁ బచ్చివె
న్నెలలు సొగసు ముసుంగు లొసంగు మగతొమానికంబుల పెద్దగద్దియ
నుంచి యవంచితభయభక్తి వినయాతిశయ మ్మగునాశయమ్మున నమ్మహాశ
యునకు నిర్విశేషమ్ముగా నిజకరకుశేశయమ్మున సదాశయోచితంబు లగు
నుపచారంబులు చేసి యా బేసిగుఱ్ఱంబులతేరి నెఱదొర దొర సెఱుంగని

* జైవ్రులసామికి. మూ.

కొప్పులకుప్పం దనకూతుం బిలిచి యప్పా యిప్పారహితునకు ప్రోక్షం
జిక్కంబడని దొక్కటియుఁ జిక్కదు మ్రొక్కవలయు నని ప్రోక్షించిన
నక్కారుణికపురుషమణి పురుషశిరోమణిపాణిగృహీతివి గమ్ము పొమ్మా
యని దీవించి యనుపం బిదపఁ దదనుమతి నమ్మహామతి నిజానుగతసభా
జనంబుల యథాపూర్వోచితస్థానంబుల వసియింప నియమించి తాను
దత్సమీపతలంబున దివ్యభవ్యనవ్యహేమముక్తాఫలాముక్త నిర్ఛిద్రభద్రాస
నంబునం గూర్చుండి యుండెఁ దత్కాలంబున.

చ. *తొలుతటిపల్కుబల్గనులు దుష్టతమోహరణప్రవీణమాం
సలమహిమాన్వితుల్ల్మహితసత్పథవృత్తినిరూఢభావు లా
కలితదిగంతరాళరుచిగాఢతనూరుచిరుల్ సభాస్థలిం
జెలువలరారి రిద్దఱును జేతనజాతము లబ్బురంపడన్.

క. అన్యోన్యకాంతివైభవ, మన్యోన్యముఁ గప్పఁ జిహ్న లవిషయములుగా
నన్యునియం దన్యభ్రమ, మన్యాయత్తంబుగాక యలవడె సభకున్.

క. నిండునెలఁబోలు మునిమా, ర్తాండుని మార్తాండుఁ జూచి హరికైదువుపే
రుండెడుపులుఁగులు భ్రమచే,నొండొండ ముదంబు ఖేద మొందునుమిగులన్

గీ. అట్టియెడఁ దమ్మివిడిమట్టుపట్టుదిట్ట, పట్టి యగుమౌని కనియె నవ్వోట్ట జేజె
గీటుకొనుహాసమున మోమునీటుగుల్క, మాటమాటకునమృతంబు తేటలొలుక.

క. నీరాక రాక సమ్మద, నీరాకరమునకు సుగుణనీరాకర యీ
నీరాక గాక యా(ప, న్నీరా)కరమునకుఁ దేప నేనెఱుఁగుదునే.

వ. ఓసుదర్శనకరశుభకరపదభక్తిమత్సుదర్శన నిదర్శనసమధిగత నిఖిలదర్శన
కాలత్రితయపవిత్రతావ్యంగ్యవ్యంజకంబగుభవదీయదర్శనసమంజససంజీవ
నౌషధంబున మదీయతాపత్రయంబపత్రపానిఃయంబయ్యెడు మజ్జననంబు
పరార్థభావంబు నొందెడు మత్తేజంబు వేలొల్లంఘనంబుననలరారెడు మద
భ్యుదయం బనస్తమయంబై చెలువారెడు మదీయనివాసంబు విష్ణుపదంబు
నం జెన్నుగాంచెడు మదధికారంబు గ్రహాతీతంబై యొప్పారెడు మచ్ఛత్రం
బు కాంతిపర్యాయంబై వెలుంగొందెడు మత్సంతానంబు సమందతఁ గాంచి
యు నమందత దైవారెడు నీరేడుజగంబులఁ దేజోవంతులకు దృష్టాంతంబనై
మెలంగెడు భాగ్యంబు నాకుఁ బొసంగెడు సమాధిమత్కళానిధినిరుపాధి

*తొలుతటిబల్కు-బల్క్-నచుః మూ.

కకృపాపయోధి వగునీమసన్నిధికి గమనంబుఁ గమకంబగు. మత్పురాతనా గణ్యపుణ్యపరిపాకంబ యని యరసి నిర్ణయించుకొని యెద నధిగతపరమా ర్థతకు నవాప్తసర్వకామతకుఁ గేవలపదంబైన భవాదృశులకు మాదృశ రాజసజనంబు ననుసరించి యత్కించిదర్ఘప్రదానంబునకు సంప్రదానత గొ నుట గగనకుసుమంబు గనుటయె సిద్ధంబని సిద్ధాంతీకరించెదవం గా దేని దేవరచిత్తంబు కుతుకలీలాయత్తంబై యదర్థంబు విషయీకరించి సర్వా ర్థమూర్ధాభిషిక్తంబు సేయ నవధరించెఁ దదర్థంబు భవత్సన్నిధాన వైభవ సమాసాదితసంపత్సాకల్యకల్యతం దగుభవజ్జనుసవిధంబున నస్తిత్వఖ్యా తంబు సంయోగంబు గాని కారకత్వం బంగీకరించు నని నిస్సంశయంబుగా సంకల్పించెద భవాదృశ్యుదృక్పారతంత్ర్యంబునం బ్రవర్తిల్లు నద్దోవందారు నకు నెందేని స్వాతంత్ర్యం బతంత్రం బవుట చిత్తగించి వాచావిషయత త్ప్రకాశకక్రియం బ్రసరింపఁజేయ దయసేయవలయు నని పునఃపున ర్విరచిత ప్రణామంబులం బ్రార్థించిన.

గీ. ఇట్లు* వేపాదములసామి యింపునింపు, మధురభాషల భాషింప మౌని వినుచు
హరికథాసుధ యానిన యపుడు గాంచు, మోద మందుచు నత్తమోభేదికనియె.

ఉ. ఓయిసమస్తలోకనిచయోదయహేతునిజప్రకాశ భ
వ్యాయతకీర్తి నీకు నిటు లాడఁగఁ జెల్లునె యన్యు నట్లు నీ
వాయతనంబ వైతివి చరాచరసంజననావనక్రియా
పాయనిదానమూర్తులకు భద్రకరాగమరూపవైభవా.

క. మిన్నా దేవత యనుచు, న్నిన్ను నుతింపం బనేమి నిగమావళులం
గన్నట్టి త్రిపదయే నిను, సన్నుతి గావించుకొనుచు సార్థక మయ్యెన్.

క. వెన్నునిఁ గన్నులఁ జూచుట, నిన్నుఁ గనుంగొనుట మాకు నిజ మొక్కటియే
యన్నలినాక్షుఁ గనుంగొని, నిన్నుం గనవచ్చినాఁడ నీరజమిత్రా.

క. ఇంకొక్కటిఁ జెప్పెద నే, వంక న్వినవరిది గాన వైఖరిచే నీ
బొంకపుఁగూఁతురు నను నీ, వంకకు రప్పించెఁ జుమ్ము వనజాతసఖా.

క. నీలాలక యిది నీలా, లీలావతియంశ నవతరించిన దగుటన్
నీలాపతికా ద్రోక్కెడు, †లీలాయదుమౌళి ముద్దులేమం బ్రేమన్.

క. ఈరీతిఁ బల్కు వీణా, పారీణయతీంద్రువచనబంధమధురిమా
సారములు చెవులు సోఁకిన, బౌరాకారములసామి పలికెం బ్రీతిన్.

*వేయుపాయములసామి మూ. †లీలాయమౌళి-మూ.

చ. హరిపదపంకజాతయుగళాంచితభక్తిపరప్రవేక యా
హరి మనుజాకృతిం బుడమి నందుటకుం గత మెద్ది యమ్మహా
పురుషునిఁ జెందఁజేయఁ దగుపుణ్యపుసాధన మెద్ది రూప మ
ప్పురమున కెట్టి దింతయు నపారకృపాజలరాశి తెల్పవే.

క. అన విని వీణాముని య,య్యనునిఁ గనుంగొనుచు నగుచు నిట్లను సౌరా
వనజాప్త నీదువినయము, విని కని యెఱుఁగము సమస్తవిబుధులలోనన్.

గీ. వేదమూర్తివి నీవె కా వేదవేద్య, నెఱుఁగఁజాలవె యెట్టైన నెన్ని చూడఁ
బరహితజ్ఞానమార్గప్రవర్తకులకుఁ, బ్రష్టృభావంబు భూషణప్రద మనఘ.

క. వనజాక్షుభక్తిభరపా, వనుఁడవు నీవెంతభాగ్యవంతుఁడవు బళీ
నినునుండి తత్కథాస్మృతి, నెనసితి *నిటనాదుపుణ్య మే మనవచ్చున్.

క. దిన మొక్కనిమిష మయిన, న్వనజాక్షుస్మరణ మెలఁగ వానివృజిన మ
ద్దినకృతము సుకృతమగు స్ప, ర్శనవేధిస్పర్శ నినుము సౌవర్ణమె కా.

చ. తలఁచిన విన్న మానసము తద్దయునుం గుముదంబురాశి యై
పులక †లెసంగుఁ గన్నులఁ బ్రమోదజలంబులు పొంగుఁ బూర్ణతా
ఫలితమనస్కులౌ పరమపావనమానుల కైన నద్దిరా
బళిబళి వాసుదేవుకథఁ బోటిలుమాధురిసార మెట్టిదో.

సీ. సౌశబ్దసంగతి సడలుకావ్యమురీతి విజ్ఞానహీన మౌ విద్య మాడ్కి
సాధుదానము ‡లేనిసంపద కైవడి వరశాంతి నెడయు తపంబుభాతి
కంఠరక్తమానుగానంబువడువునఁ బాలనసేయని ప్రభుతచాయ
శ్రద్ధానురుద్ధత జాఱుకర్మము క్రియ రాగంబు గాంచని రతిపరుసున
సిద్ధపాండిత్యవర్జితసేవ §తేవ, భూరిపరిమళ మందనిపువ్వుపోల్కి
వాసుదేవునిపదభక్తి వదలువాని, జన్మము నిరర్థకం బగు జలజమిత్ర.

చ. అలపరతత్త్వ మెంతటిమహాత్మునికైనఁ దరంబుగాదు దాఁ
దెలియఁగ నెట్టిదిట్టలను దెల్పఁగిరాఁ దెలుపంగ శక్యమే
జలరుహమిత్ర యట్లయిన సంగ్రహసూక్తుల నాదుబుద్ధికిం
దెలిసినయంత దెల్పెద సుధీవర తప్పక యాలకింపుమీ.

---

*నిజనాడుపుణ్య—మూ. †లోసంగు—మూ. ‡చేయుసంపద—మూ. §క్రేవ—మూ.

గీ. ఈప్రపంచంబునకుఁ దొల్త నెసఁగుచుండు
సచ్చిదానందమయ మాత్మ(సంగ)రహిత
మననుగతరూప మవ్యవహార్య మఖిల
మానసంచారశూన్యంబు భానుమంత.

గీ. అప్పరంబు సిసృక్షచే నమరి త్రిగుణ,మాయఁ గైకొని సగుణత మఱగి సర్వ
కారణవిచిత్రకార్యసంఘాతరూప, మగుచు నారాయణాఖ్యత నలరుచుండు

సీ. తత్స్వరూపావాప్తి దనరు జ్ఞానంబున జ్ఞానంబు భక్తిచే సంభవించు
వేదాంతవిద్యచే వెలయును సద్భక్తి యవ్విద్య గురుసేవ నందవలయు
సద్గురుసేవ నిష్కామత్వమున నబ్బు నది చిత్తశుద్ధిచే నమరు నద్ది
కాలుష్య మణఁగినఁ గలుగుఁ దద్రాహిత్య మలవడుఁ బాపక్షయంబు గాఁగ
నట్టిపాపక్షయంబు మేలానవచ్చు,దాన యాగాదిసత్క్రియ లూనఁ గలుగు
నవియుఁ దన్నాశకరశక్తి దవులుటరిది, కర్తనిష్కామమానసుఁ గాంచకున్న

క. భక్తియె స్వతంత్రకరణము,ముక్తికి నని కొంద ఱంద్రు భూరివివేకుల్
*భక్తిసుసాధ్యజ్ఞానమె, ముక్తిద మని కొంద ఱంద్రు భూరివివేకుల్.

గీ. అఖిల మాత్మేష్టదేవత యనెడుబుద్ధి,నిరతిశయభక్తి బ్రహ్మమై పరఁగు నంత
యనుమనీషయ జ్ఞానంబునగునుగాన,జ్ఞానభక్తులకైక్యనిశ్చయము మాకు.

గీ.కమలబాంధవజ్ఞానయోగమ్ముభక్తి, యోగమన రెండుబలునావలొప్పచుండు
ఘోరసంసారవారిధిపారమంద,ననుచుమునికృతులొకకొన్ని యమరఁబలుకు.

గీ. అరయ శ్రవణాదికక్రమాయత్తమవును, జ్ఞానయోగమ్ము తదితరజ్ఞానవిభవ
ఘటకమవుచుండు భక్తియోగం బనంగ,భావమీగతిఁ బలుకు నిబంధనలకు.

వ. విను మప్పరమేశ్వరుం డగునారాయణుండు లోకరక్షణపరాయణత్వంబు
నం దత్తత్కాలంబుల నానారూపంబులు దాల్చుచుండు నందువిశేషించి.

సీ. ప్రాఁబల్కుగమిఁ దమ్మిపట్టితోఁగూర్పంగ జగమంత పృష్ఠదేశమునఁ బూన
ధరణిఁ గొమ్మునఁదాల్ప దనుజుఁగొమ్ము వగుల్ప బలి నధోభువనంపుఁబట్టుసేర్పఁ
కృతవీర్యజాదిభూపతుల విదారింప వనధిమధ్యం బరావణము సేయ
ముష్టికాదులఁద్రుంపఁబురసత్త్వముహరింపయవనసంహారవైభవముగాఁగ
జలచరాకృతిఁ గమఠతఁ జటులకిటిత,నరమృగేంద్రతఁ గుబ్జతఁ బరశుధరత
రాఘవతహాలితబుద్ధతలలితహయత,నఖిలజనములుగొనియాడనతఁడుగొనియె

---

*భక్తిసాధివజ్ఞానమె — మూ.

గీ. తపన యిత్తఱి నప్పరతత్త్వ మవని, భారకారులఁ గంసాదిఘోరదనుజ
నికరములఁద్రుంపవసుదేవునికిజనించి, వఱలుచునుగృష్ణుఁడనద్వారవతివెలుంగు.

వ. అతనిమాయాబలపరిగృహీతదివ్యమంగళవిగ్రహంబునకు నుపమానంబు దు
ర్గ్రహం బన నసంశయం బేమియయినం గీర్తనధ్యానాదిసాధనంబులం బా
పక్షయార్థు లగుమాదృశు లగుదాసులకుం దదుపమానకల్పనసాహసంబు
న నల్పదోషంబుఁ గాదని విచారించి నాయథాశక్తి నమ్మహాపురుషు నంగ
సౌందర్యం బీషత్కాలంబు గీర్తించి కృతార్థత గాంచెద సావధానుండవై
యవధరింపుము.

సీ. ఇంద్రనీలచ్ఛాయ నెనయు దేహమువాఁడు ముద్దుగుల్కెడునవ్వుమోమువాఁడు
ఘనశంఖనిభ మైనకంఠంబు గలవాఁడు చక్కని వెడఁదవక్షంబువాఁడు
జయలక్ష్మి లీనునాజానుబాహులవాఁడు దనరారు సింహమధ్యంబువాఁడు
జవసంపదల మించుజంఘలు గలవాఁడు తమ్ముల మించుపాదములవాఁడు
కటిని జెన్నొందు బంగారుపటమువాఁడు, ధాతఁ గన్నట్టినాభిపద్మమ్మువాఁడు
ప్రబలు శ్రీవత్సకౌస్తుభప్రభలవాఁడు, చక్కఁదనముల *కిల్లైజరుగువాఁడు

ఉ. క్రిందయి రేక మోచి పరిఖిన్నతఁ గృష్ణునిపాదయుగ్మ మిం
పొంద భజించి యంబుజము లొక్కెడఁ దత్సుషమాంశ లేశ కా
ప్తిం †దనరారఁ బద్మములపే రది వోనిడి తత్సమంబుగాఁ
గొందరు పాదపద్మ మని కుంఠితబుద్ధులు గారె లోకముల్.

ఉ. అంగుళులే దళంబులు నఖాళులు కేసరము ల్పదప్రపీ
ఠాంగణనమ్రదేవమకుటాంచితనీలమణీరుచు ల్చల
ద్భృంగములై చెలంగఁ గడుఁ దేజిలుశౌరిపదాబ్జముల్ శుభా
ళిం గరుణించి భక్తులకు లేములు వాపుఁ దమోనివారకా.

ఉ. అంగజుమేల్మిషంగయుగ మాకృతి కేము సమానవైభవం
బుం గయికొంటి మింక సరిపోలము కాంతి నటంచు నల్గులం
‡బృంగి తపించి తత్తనువు వీడిన నాదొన లీడుగా వన
న్నంగతి నయ్యుదాద్వహునిజంఘలసొంపుఁ దలంప శక్యమే.

చ. తన కుపమానవస్తు వికఁ ధారుణి లేదని కావె గెల్పుపెం
పున ధరియించు మేల్చిరుదు §హో యిదినాఁగ మణీవినూత్నకాం
చనమయనూపురార్భటి నెసంగెడుఁ దద్ఘనజంఘ లెంచ న
వ్వనజభవుండుఁ జాలఁడు దివాకర తత్ప్రభ నెన్న శక్యమే.

---

* ఇల్లై-మూ. † దనరారిపద్మములు-మూ. ‡ బ్రుంగి—అని యుండుట న్యాయ
మైనను గొన్నిప్రాచీనప్రయోగములిట్లుకనఁబడుచున్నవి. బ్రుంగి... బోవిడి-అనుట సరళ
పద్ధతి. § మేల్చిరదపోవెద-మూ.

చ. ఊడుగనిడాలు మీఱు హరియూరులతీరిక మేటిసాటికిం
గడఁగి సమంబుగా కనఁటికంబములుం బొరవిచ్చి పోయెఁ బ
ల్విడి సెడి దానఁ జేసి "కదళీ న కదాచన" యన్నిషేధ మె
క్కుడు వడి నిల్చెఁ గాదె తమకుఁ జగతీస్థలియందు భాస్కరా.

గీ. విద్యుదావృత ముద్ధురవృత్తిశోభి, దీర్ఘఘంటానురణనసందీప్తిరత్న
పదలసద్గుణలలితశోభామిళితము, పద్మదళనేత్రు నుత్కటిబంధ మమరు.

క. ఘన మగు నేని జడంబగుఁ, దనయాశ్రయ మట్లుగాన స్థైర్యము గొనరా
దని మెఱుఁగుఁదీఁగ హరికటి, ఘన మజడంబనుచుఁ జేల కైవున నిల్చెఁ

ఉ. దండినజాండభాండములతండము లుండఁగఁ దత్పిచండస
న్మండలియందునుండి గరిమ న్వెడల న్మగుడం జనంగ బల్
గండి యొనర్చిరో యి దనఁగాఁ దనరెఁ హరిదివ్యనాభి *యు
ద్దండత నల్వఁ గన్నవిరి తద్దయు నొప్పఁ(చునుండ) భాస్కరా.

చ. తనదు విచిత్రశక్తికి నిదర్శనమై తనరారఁగాఁ బ్రవ
ర్తన మృగరాజభద్రగజరాజులఁ గొనున యానరీతియం
దు నలవరించి మించె నసఁ దోఁచును దద్విభుమధ్యయానము
ల్గనుఁగొని యెన్న నచ్చెరు వగుఁ హరిసుందరభావ మిద్ధరఁ.

చ. కవిబుధచంద్రలోకహితకారకమంగళజీవకేతువై
భవత రిపూత్కరంబు గెడపం గడుఁ గూడిన కాలసర్పయో
గవిధిఁ బ్రకాశమందెడు నఖండ†లసద్భుజదండకాండవై
భవముల నొప్పు మాధవునిఁ బ్రస్తుతిసేయఁ దరంబె భాస్కరా.

చ. అమర ధరాంబరద్వయమునం దెసలారుగుణంబునందు ది
వ్యములు(?)సురారివైరిరశనాకృతి దాలిచెఁ గాని(దా)ననం
తమణిసితాసితార్యగురుధామ వినూతనచంద్రసౌమ్యభా
వముఁ గనఁజాలునే రశనభావము లోనఁ దలంప భాస్కరా.

ఉ. కలికితనాన నోట మిటు గన్పడె నాపను లింకఁ జెల్ల వం
చలవలరాజు చేతినిశితాసియుఁ బల్కయు నాన ముంగిట
న్నిలిపి స్వజన్మదేశమున ‡నిల్చెను నాఁ గనుపట్టు నారును
స్సలుకటురంబు నల్లయదుకుంజరుఁ డొప్పెఁజుమీ యహర్పతీ.

---

*యుండంపత్త-మూ. †లసద్భుజ-మూ. ‡నిల్చెననా-మూ.

క. చతురాస్యవదనమారుత,గతిచే వక్షమున కెగసి కనుపడునాభీ
వితతపయోరుహకేసర,వితతి యనం గౌస్తుభంబు వెలయుఁ హరికిన్.

క. ఒత్తుటలువడుచు మార్దవ,భృత్తయు *సుస్వనత లేక వెలవెలఁబోచున్
రిత్తవడి శంఖ మచ్యుతు,కుత్తుకనై పొలిచి నిలిచె గుణనిధి యగుచున్.

క. మంజుభుజకీర్తిహారా, సంజితధనవళిమము భూమిసాకల్యధురా
రంజితము కంసదానవ,భంజనుకే లమరు శేషఫణిసన్నిభ మై.

చ. తను వెలగాఁ గొనుం బసిఁడి దాస మెలంగుటఁగాని చెల్వు లే
దని యలకెంపు తద్విభుశయద్వయమై నవరత్నకోటికాం
చనతను †వీయఁ బుచ్చుకొనసాగి విదోషసదోషభావతన్
గొనబు వహించుఁ జూడ్కులకుఁ గోరిక లీరిక లీనుచుండఁగన్.

క. అకలంకగోవిలాస, ప్రకటత దోషానిరుద్ధభావతఁ గొనుచు
న్వికసించు తన్ముఖంబున,కకటా దుష్టములు నెలయు నబ్జము సరియే.

చ. తమిగొను ముద్దుకై తలఁచు తామరసాలయకన్య కన్యకా
భ్రమ జనియింపఁ దచ్చనకుఁ బన్నన నిద్దపుఁదళ్కు మించుట
ద్దము లనఁ దోఁచు జూపఱకుఁ దద్దయు మేల్నునుజెక్కు లౌర చి
త్తమునను వాక్కునం దలఁపఁ దత్ప్రభ సన్నుతిసేయ శక్యమే.

క. బలుగండ్లు వోవఁ బవడము, జలజాక్షుని మోవి యయ్యె సాగె నట వధూ
విలసద్రదనక్షతములు,తొలఁగ దెచట బాధ రాగదోషము గొన్నన్.

చ. ఘనవదనాలవాలమునఁ గన్రువచస్సుధ నాటుదేరి చి
న్నినగవువెన్నెలం గలసి చిక్కనయప్పవడంపుమోసులో
యన రదనాళి యింపొనరె నాదటఁ దత్కిసలం బనంగఁ గృ
ష్ణునిమధురాధరంబు గడుసొంపు వహించు నిలింపవందితా.

క. కమలాహితవరకాంతులు, శమితతిమిరజూర్తు లమలసత్పథవర్తుల్
భ్రమితోరుతారకంబులు, కమలాక్షునియంబకములు కడుఁ దనరారున్.

ఉ. భవ్యతరంబుగా భరణభారవలాంచితవృత్తియుక్తమై
నవ్యపయోజజాతయమనం బయి యుత్పలమాలికాకృతి
స్తవ్యము గాంచి రాజిలును దైత్యవిరోధిశుభేక్షణాళి త
ద్దివ్యదుదారవైఖరులు తెల్పఁగ నా కగునే విభాకరా.

---

*స్వస్వనత-మూ. †విష్వ-మూ.

క. శివిఁ శ్రుతిపదగము లై, భావింప సువర్ణశబ్దభరణాంకము లై
నైవాఁటి మంగళమహో, శ్రీవృత్తము లగుచుఁ బొలిచె శ్రీపతివీనుల్.

క. హరికప్పుబవిరిగడ్డము, *సౌరిదిగ నవ్వదనచంద్రుఁ జుట్టుకొను దళ
త్స్ఫురరాజనీలశోభా,పరిపంథిస్ప్రభలఁ దనరుపరివేష మనన్.

క. హరిచెక్కుల సొంపారెడు,గురుతరనవపద్మరాగకుండలరుచి శ్రీ
తరుణీకృతచుంబనవి,స్ఫురదురుతాంబూలరాగముం దలఁపించున్.

గీ. విషయగంధరాగవిఖ్యాతిచేఁ జెన్నారు, కమలపత్త్రనేత్రు ఘ్రాణమునకు
విషయ మనఁగరాదు వివరింపఁగా గంధ, ఫలిని†గంధమాత్రఫలిత మగుట.

క. గుణవృద్ధు లగుచు రాజిలు,ఫణిరాజశయానుబొమలు పరికించునుగా
గుణిగణము వక్రమే‡యిది,గణుతింపఁగ వక్రతమమెకా‡యిదియనుచున్

క. చక్షుశ్శ్రియమృగమదతిల, కాక్షీణసులక్షణైకహారి యగ్గురమా
ధ్యక్షునలికంబునకు నప,లక్షణవక్రంపునెల తుల యనం దగునే.

గీ. ప్రథమనైవడి సత్కళాప్రథ వహించు,దీపితాకారమై సంవృతి కెన యగును
శక్యమే సన్నుతికి యదుసార్వభౌము,లాలితచ్ఛాయమృదులనిటాలతలము.

గీ. మహితజలధరమాలికామైత్రిఁగాంచి,వఱలుచుండెడుహరివాలబంధమొప్పు
లఘుగుణౌజ్జ్వల్యముఖ్యాత రాజిలంగఁ,జాల రహిఁజెందుచంపకమాలి కమర.

గీ. అతనిసౌందర్య మతనికళ్యాణగుణము,లనవశేషంబుగా నెన్న నలవిగాదు
వదనములు నాల్గు గల్గినవాని కైనఁ,దలలువేయింట మెలఁగెడుచిలువకైన.

ఉ. అట్టిసమస్తలోకనిధి యట్టిజగద్ధితవేషధూర్వహుం
డట్టిదయాపయోవసతి యట్టితమోపహనామకీర్తనుం
డట్టివిచిత్రరూపఖని యట్టిమహాద్భుతకార్యకర్త నీ
పట్టికి మేలుప ట్టయినపట్టు సుమీ పరికించి చెప్పితిన్.

క. మదిలోపల నిక్కార్యము,వదల ననౌచిత్య మచట వదలదును వదా
వదవదనవనజములు సమ, పదభాషితభూషణంబు పద మందదుగా.

గీ. అబ్జబాంధవ యింతపర్యంత మిట్లు,హరికథాగోష్ఠి సమయ మత్యంతమధుర
మగుచు వెడలెను సత్యలోకానుసరణ,వాంఛ దీర్పంగ నానతీవలయుననిన.

*సౌరిదిగనన్వదనచంద్ర- †గంధమాత్రఫలిత-మూ. ‡రెండుతావుల 'యిది' యనిమోకటు.

గీ. ఇట్లు బలు *పోటునాటలనింపుగాంచు, మించుజడదారిరతనంపు మేలుమాట
లాలకించి ముదంబాత్మఁ జాల నించి, యినుఁడుసద్భక్తిఁ బల్కె మొల్లనహసించి.

ఉ. ఆంతర పాతకంబుబలు పాఱుప నేరుపు గల్గె సాకు నే
కాంత మనంత మానుదయ మంది తనంతపదంబు గంటి శ్రీ
కాంతుసుధాతికాంతకథఁ గర్ణయుగం బొగిఁ దన్పి తీవు వా
క్కాంతతనూజ నమ్రజనకల్పకభూజ సుధీజనోత్తమా.

క. ఏకగుణహాని యెఱుఁగని, జోక విశేషోక్తియందు శోభిలు నమృత
శ్రీకలితసామ్యదార్ఢ్యము, లోకహితాచార బోధలులితవికారా.

గీ. అనఘ మీరానతిచ్చినయట్లు నడచుఁ, గాక యీజనుఁ డన్యథాగతి మెలఁగునె
వైదికోక్తికి మీవంటివారిమాట, కరయ సత్యత నీరెంటి కర్థమొకటి.

వ. ఇట్లు వచించి విరించితనయునకు సవినయంబుగా నమస్కరుండు నమస్క
రించి యతం డరుగఁ గొంతద వ్వనుగమించి మగుడఁ దదనుజ్ఞ భరించి తిరిగి
వచ్చి కూఁతుం గాంచి గ్రుచ్చి కౌఁగిలించి మెచ్చుగా ముచ్చట దీర న
మూల్యభూషణాంబరంబులు ధరింపించి తక్కినసీలవేణీముఖసఖీజనంబులకుఁ
దగిన సభాజనంబులు సభాజనదృక్సభాజనంబుగాఁ గావించి యయ్యింతి*మె
లపుటింతులతో నంతిపురంబునకు ననుపుటయు.

క. పరమార్థరూప వినము, †చ్చరమార్థవిధానదక్షసంస్మృతనామా
సురమాన్య మాన్యచరితా, పరతరమానీంద్రహృదయపంకజభృంగా.

గద్యము. ఇది శ్రీమద్రామచంద్ర చరణారవిందమిళిందాంతఃకరణ పోలూరి
మాధవయజ్వసముజ్జ్వలత్కృపాకటాక్షాసాదితపాండిత్యాభరణ ప్రభంజన
వంశాబ్ధిరాకాశశాంక నిరంతరారాధితవిచక్షణశశాంక అభినవనన్నయ
భట్టారకాహ్వ§బలపత్త్యాహ్వయకవిమహోపాధ్యాయభట్టారక ప్ర
ణీతం బైనకాళిందీకన్యాపరిణయం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమా
శ్వాసము.

---

*పోటినాటల-మూ. †మేలుపుటింతులలో. ‡చరమార్గవిధాన. §బిలపత్త్యా-మూ.

శ్రీ

కాళిందీకన్యాపరిణయము.

—: ద్వితీయాశ్వాసము :—

క. శ్రీమైథిలీమనోహర, కామితఫలదాయ సుజనకల్పమహీజా
శ్యామలవిగ్రహ నుతసుత్రామా సాకేతధామ దశరథరామా! ౧

వ. దేవా దివ్యచిత్తంబున నవధరింపుము. ౨

క. తనతండ్రికి నారదుఁ డా, వనజాక్షునిచరితములను వర్ణింపంగా
విని మనము నాటి కామిని, తనకుం దగినట్టివిభుఁ డతండని తలఁచెన్. ౩

ఉ. ఉల్లము రంజిలం దనుఁ బయోరుహ*నేత్రలు గొల్వవచ్చి తాఁ
దల్లికి మ్రొక్కి యాయమ ముదంబున సేస లొసంగి దీవనల్
తెల్లముగా నొనర్ప నొకతీరునఁ గైకొని యొయ్య నొయ్యనే
పల్లవపాణి యందుఁ దగుబంగరుగద్దియఁ జేరెఁ జెంతతోన్. ౪

చ. వనజభవేంద్రచంద్రధరవాఙ్మనసాతిగమై వెలుంగు కృ
ష్ణునిలలి సొంపునింపు జిగిసోయగము న్విభవంబునుం ద్రయీ
తనునకు నారదుండు తదుదంతము సాంతముగాఁగఁ జెప్పఁగా
వినిన మెలంత కచ్చువడి వేగమె నిల్చె హృదంబుజంబునన్. ౫

చ. తలఁచినయంతనే మిగుల దర్పకుఁ డేఁపఁగ నంతకంతకు
న్వలపులు చింత వంత బలవంతపుఁగాఁకలు వింతసేయఁగాఁ
జెలుల కెఱుంగనీక తనచెక్కిటఁ జెయ్యిడ నేరకుండె నా
జలరుహపాణి మౌగ్ధ్యమునఁ జెయ్వులు దక్కుచు లోనఁ గుందుచున్. ౬

ఉ. వీనుల విన్నయంతయును వెన్నునిచక్కఁదనంబు సంతత
ధ్యానము సేయుచో నతనియాకృతి కన్నులఁ గట్టినట్లయై
మానుగఁ దోఁచినంతటన మానిని సిగ్గున మోము వాంచినం
గానమి నంతలో వగచి కన్నుల నించును బాష్పపూరముల్. ౭

చ. నెలఁతకు వెంటనే మరుఁడు నెమ్మదికొల్మి వియోగవహ్ని రా
ల్గొలుపను మించఁగా వెడలు క్రొత్తతిగాడ్పున వేఁడియూర్పు పై
ద్గొలఁకెఁ దదుద్గతాభినవధూమఘనాంకురపాళినాఁ బయిం
బులకలు నిండెఁ ద్రద్రసముపోలికఁ గ్రమ్మె శ్రమాంబు చెక్కులన్. ౮

---

*నేతృలు-మూ.

చ. తఱుఁగక నే మెలంగినను దామర*కంటికి మోముదమ్మిలో
నెఱెఁ దొవరంగు పొం గిడెను నీటరి సాటి యటంచుఁ బల్కఁగా
నుఱియలు లోఁగ వైరి యిఁక నుండఁగ నీతము గా దటంచుఁ దా
నఱువఱ లయ్యెఁ జెమ్మట నొయారపుఁగస్తురిబొట్టు మోమునన్. ౯

ఉ. క్రమ్మిన చెక్కుక్రొంజెమట గన్రుకరంబులఁ గ్రమ్ముచన్ గను
ర్వుమ్మెయి పైఁడిదువ్వలువ మూఁత దలిర్పఁగఁ గోరిక ల్మది
న్నుమ్మర మేనియు న్నఱుఁగుఁ బూని త్రపావశత న్వయస్యలం
గొమ్మ యెఱుంగనీక యటు గొంత మెలంగెఁ బ్రమోహమగ్నయై ౧౦

క. ఈగతి విన్నంతనె మను, లాఁగక రేఁపన్ హృదంబుజాప్తపునస్సం
ధాగరిమన్ గరితకు న్నాలోఁ గనఁబడియెన్ రమేశురూపం బెల్లన్. ౧౧

ఉ. శౌరియచింత్యరూపపటుసంపద సింగిణి గాఁగఁ దక్షిణో
దారత నారిగా హారప్రధానమనోహరసౌమనస్యశృం
గారము లంపకోలలుగఁ గైకొని మన్మథుఁ డేయఁజొచ్చె నే
పార శిరీషపేశలము లైనతలోదరిసుప్రతీకముల్. ౧౨

ఉ. ఈయదుసార్వభౌముకథ లిట్టివి భావభవానుమోదదం
బై యెదఁ బాయకుండె సఖులార సదా యతనుప్రభావమో
హో యని వారువారుఁ బ్రకృతోక్తు లన న్విని ముగ్ధ గావున
న్నాయెడఁ గూర్చి పల్కు టని నాననతాననయై వసించుచున్. ౧౩

వ. అంత నగ్గద్దియనుండి ముద్దియ దిగ్గన లేచి. ౧౪

సీ. శుక్తికానిర్ముక్తముక్తికంబులరీతిఁ గన్నుల బాష్పాంబుకణము లొలుక
జాలాంతరవిలోలచక్రద్వయములీలఁ జన్గవ పైఁటలోఁ జౌకళింప
ఘనసంఘనిర్గతకరకలకరణిగాఁ దుఱుమున నరవిరు ల్దొరఁగుచుండ
సారసోపరిహిమజలబిందువులపోల్కి మోమునఁ జెమ్మట మొల్లలెత్త
నడుము గడగడ వడఁకఁగ †బెడఁగుగడవ
నుడిగెపుఁబడంతు లుడిగెను లొగిఁ బరాకు
చేయుచును జెల్వకైదండ సేయ నదియు
నిచ్చగింపక యింటికి నేగి యచట. ౧౫

* కంటుక—మూలము. † బెగడు కదువ—మూ.

—: కాళిందివిరహావస్థ :—

క. కసికాటుగ భుజియింపుచు, విసువున నేతెంచి పాన్పు వెసఁ జేరె మనో
రసజాతతీవ్రవిరహాభ, రసమున్సహతాప యగుచు రమణి రయమునన్. ౧౩

చ. ఎడయనిమోహవేదనల నెంతయుఁ గుందుచుఁ గృష్ణురూప మే
ర్పడ ననులేఁతకల్పతరుపత్రముమీఁదట వ్రాయు వ్రాసి యిం
పడరఁగఁ జూచుఁ జూచి తనయక్కునఁ జేరిచి ముద్దుగొంచు నా
పఁడతుక నమ్మదిం బొడమి పాయనిప్రేముడి రేఁప నెంతయున్. ౧౪

క. వనితకుఁ దాపజ్వర మెచ్చినచోఁ బ్రియుకథల రతిని జెందుచు ననిశం
బును మెలఁగ నయ్యపథ్యం, బునఁ గాదే మిగులఁ దాపమున్ గలుగకైనన్.

గీ. సంతతధ్యాతహరికథాసరసిలోన, నెప్పుడును దేలుచుండు నాయిగురుఁబోణి
కదియ సుమ్ము వియోగతాపాహికజ్వ, రాంకురంబున కగుహేతు వాదిమంబు.

సీ. తళుకొత్తుచెక్కుటద్దములకాంతులతోడ మందహాసంబులు మంద మయ్యెఁ
జెలులతోఁ జేయుముద్దుల ముచ్చటలతోడ శృంగారరచనలు రంగు దప్పె
నుడుగక వెడలు నిట్టూర్పులగమితోన కన్నీటిముసుగులు గడలుకొనియె
సతిమనోహరరుచిరాకారములతోన మేల్మిబంగారునెమ్మేను డస్సె
మోహదశతోన కోరికల్మించుకొనియె, వెడఁదకన్నులతోఁ జేష్టవిప్పువదలె
బడలికలతోన చెమటలు వొడమఁ జొచ్చె, విరహవేదన నక్కాంత వేఁగుచుండ.

క. గురుతరమదనజ్వరవి,స్ఫురణం
జూడ నప్పుడు, శిరశిఖసంతప్తకనకకళికకు సరియై. ౨౧

వ. ఇట్లు దినదినప్రవర్ధమానవిరహవేదనాదోదూయమానమానస
న నిట్లని వితర్కించె. ౨౨

చ. నిగమగణోక్తికిం బరమనిర్మలమానసవృత్తికి న్సదా
సొగియనియట్టి కృష్ణపదసూచితవస్తువుఁ గాంతు (నే నెదన్)
పయోనిధి నీఁదఁగోరెద
న్నిగుల సుధాంశుమండలము మిన్నక చేతులఁ బట్టఁ గోరెదన్. ౨౩

గీ. అమ్మచెల్ల మహావిరక్తాగ్రయాయి,
ధికరాగసదావృతస్వాంతులైన, మాదృశులకబ్బుననుచు నమ్మంగవచ్చు.

క. చిత్తము గోరిన నబ్బలు, విత్తము లభియించునెడ దు
వత్తరమై తాపవహ్ని వారకపుట్టెన్. ౨౪

సీ. నిఖిలగాయకగాయినీదుర్లభం బైన యింపులపాట నా కేల యబ్బె
నబ్బుఁగా కేమి నా
నంపుఁగా కేమి నే నగ్గతి వినిపింప నద్దివ్యముని యేల యటకు వచ్చె
వచ్చుఁగా కేమి యవ్వాసుదేవస్వామిలాలితచారిత్ర (యేలచెప్పె)
యచ్యుతునిఁ గోరె నీకోర్కి యజ్ఞరచిత
కావ్యశైఖరి విఫలతఁ గాంచి హాస్య,పదము గానున్న దిం కేటిబ్రతుకుత్రోవ.

ఉ. కన్నజ
విన్నయతండు దీర్ప మదిఁ బెట్టునొ పెట్టఁడొ పేర్మిఁ బూన న
న్నన్నలినాక్షుఁ డియ్యకొన నయ్యెడునో మఱి కాఁడొ యిట్టినా
బన్న ౨౭

గీ. వేఁడి వేలుపు.కృష్ణుని వేఁడఁబోవ, గురుత కొంచించు కాంక్షయే కొఱఁతపడిన
గౌరవము వోవు నని చెప్పఁగాఁ బనేమి ౨౮

ఉ. చక్కనివారిలో మిగులఁ జక్కనిచానలు చాలఁజాల న
చ్చక్కఁదనాలకుప్ప యదుచంద్రునిఁ దామె వరించి రన్న నే
నొక్కతెఁ బోల నెట్లు
సౌఖ్య మీవిరహ మెట్లు తరించెద నేను దైవమా. ౨౯

క. అరయఁగ బహుకాంతాజన, వరణాస్పదమైన వరుని వరునిగ మదిలో
ధాత దా నఘ మొందున్.

*   *   *   *

వ. ఇట్లూహించువేళ నబ్బాలయూహాబలంబున. ౩౦

ఉ. కన్నియయంగకమ్రదిమ గన్నులఁ దన్మయి జయింప బల్వెత
న్నిన్నక పంచతం గొనుచు మేల్గొనఁ దన్ను భజించు నమ్ములం
దిన్నఁగఁ దెల్వి చేసి పగ దీర్పఁగ వేళ యిదంచు మన్మథుం
*డన్నువ వెంట నంటుచు రయంబున లోఁగొనె నైదుబాణముల్. ౩౧

ఉ. తమ్ములుఁ గల్వలు న్మను బృథగ్గతి సాటికి రాక నీటిలోఁ
బమ్మి తపం బొనర్చి మెయి వాయుచు నెచ్చెలికన్ను లయ్యెఁగా
యమ్మదనప్రతాపతపనావృతిగాఁ దమ చేష్ట వాయమిం
జుమ్మరవిప్పు మోడ్పులను జూడఁగ నయ్యెడు నింతి నేత్రముల్. ౩౩

---

* డన్నువవెంట- మూలము.

క. కలువలుఁ దమ్ములు సరిరా, మెలఁగుట కోర్వంగ లేక మెలఁతుకకన్నుల్
*బలుకోపుగ దుర నిద్దుర, నొలయవును వికాసభావ మొందవుఁ దలఁపన్.
క. కాంతకు మదిఁ బుట్టుకుతల, పోంతలతో వేఁడియూరుపులతో మరుబ
ల్లోంతలతో మయిపూఁతల, రోంతలతో రేలు హ్రస్వలు ప్తము లయ్యెన్.
క. కృశగాత్రి యనుచు నెప్పుడుఁ, గుశబుద్ధులు పిలువఁ బీనకుచయుగంబుల్
కృశతఁ గొనె బుధగణోక్తులు, వశమే తప్పింప నెట్టివారికి నైనన్ ౩౭
క. రవణములు †మీఱిపడియెన్, ధవళేక్షణమేనుకీఁగ దాఁ గృశియింపన్
రవళి యిటు మాకుఁ జెల్లదు, తవిలెన్యూభష్యతయె నిల్వఁదరమాయనుచున్.
క. తరుణికిఁ గ్రమమున రుచితో, నరుచులు మిక్కుటము లయ్యె నతివకురుచిగా
మరువేదన దినదిన మ, చ్చెరువుగ నంగంబు లెల్లఁ జిక్కఁగసాగెన్. ౩౮
క. ఆసమయంబున గుణవతి, యాసురచనసాధ్వలంక్రియాసాహిత్యా
బీసడ చేసి నిజేష్టర, సాసన్నస్వాంతవృత్తి యైవర్తిల్లెన్. ౩౯
ఉ. ఉత్తమగాత్రి కట్టియెడ నుత్తమ మయ్యెను గేశపాశ మ
త్యుత్తమ మయ్యెఁ జిత్తము మహోత్తమ మయ్యెఁ గటిప్రదేశ మే
కోత్తమ మయ్యె మోహనపయోధరయుగ్మము చిక్కనంగను
ల్మత్తచకోరలోచనకు మధ్యమ వైఖరిఁ గాంచెఁ జిక్కుచున్. ౪౦
చ. విరహనిదాఘకాలమున వేమఱు మోము వడంకసాగె ని
ర్భరహృదయానురాగరసవారిఘను ల్వయి కుబ్బ నూర్మికో
త్కరములు కంకణాకృతులఁ దాల్చె నెలంతకు నొత వింత యి
ట్లరయ ఘటింపలేఁడె ఘటనాఘటనాకృతి మారుఁ డెంతయున్. ౪౧
గీ. మారనాశింధముఁడు తాపభారవహ్నిఁ
గ్రాఁచి తనతూపు మొనవాఁడి ‡కమ్మి యచ్చు
చేత సంఘర్షణము సేయఁ జిక్కిచిక్కి
కనఁగనఁగుఁ జెల్వాలలితాంగకనకలతిక. ౪౨
గీ గోకులాయతచేష్టసంకోచ మొదవె, నెమ్మిపురివిచ్చెఁ గాలుష్య మిమ్మ కొనిమొ
హంసజాతాంగయాతనాయత్తమైన, యతనుశరవర్షమవిరళంబగు నంబరగ.
మ. స్మరదావాగ్ని హృదంతరాళము దహింపం బైకిఁ బొంగెక్కు ని
బ్బరపునూ్భతి యనంగ నంగమున ధావళ్యంబు దైవాత్త భీ

* బలుకొప్పు— † మీరుపడియెన్— ‡ కలిమియచ్చు— మూలము.

కరతత్కామశరప్రవర్షణమునం గన్పట్టు దూర్వా(తృణాం)
కురపుఁ *జొంపమనంగఁ దీప్పు నెఱపెన్ గుంపై నెఱు ల్లోమునన్. ౪౪

గీ. ధార్తరాష్ట్రవినాదంబు లార్తులాదవ, మీఱఁగాఁ బాండురాజకుమారగోచు
లినుగ సద్వర్గమామోదమంద మెలఁగ, నతనుశరశయ్య గాంగేయసుతను †వారగ

క. పువ్వులవిలుతుని పువ్వుల, యువ్వుల ననుఁబూలబంతి యువ్వులు మఱచెం
బువ్వులు నవ్వులు మఱచె, బువ్వులు దవ్వులను మఱచెఁ బూఁబోణి తగన్.

సీ. తనువున నవమహాధనచేలము ధరింప దమలంపు మృగమదకర్దమ మలఁదను
మోహనప్రాలంబముఖమాల్యములు గొన దతిరుచిరలలంతికాము లిడను
భృంగీకనకధారణాంగీకృతికి రోయు నశనవాంఛకు దూర మగుచునుండుఁ
దాంబూలరుచు లానుతలఁపుఁగో మెలఁగను చనువులపై భ్రాంతి మొదవనీను
హీరమయపంజరాంతర చారుకీర, శారికారావములు వినఁ జేరఁ జనదు
చిత్తపద్మనికేతన శ్రీనివాస, మాపజాలంబులోఁ జిక్కి రుచిరగాత్రి. ౪౭

గీ. అతనుసుమహేతిసముదయం బతనుకుచను
నతనుసుమహేతిసముదయం బయ్యె నపుడు
అతిఘనాబ్జసుచిస్ఫూర్తి యబ్జనయన
కతిఘనాబ్జసుచిస్ఫూర్తి యగుచు మెలఁగె ౪౮

క. అతిసూక్ష్మాంబరకుసుమో, ద్గతగంధము లానుపూర్వికము లేకుణకన్
అతిసూక్ష్మాంబరకుసుమో, ద్గతగంధము లానుపూర్వి గతిఁ గనవయ్యెన్.

లయగ్రాహి. ఆటలకు ముందెసఁగుమాటలకు
నింపౌనరుపాటలకు లేనగవుతేటలకు నెమ్మే
నీటులకుఁ గప్పురపు వీటులకుఁ బూఁబఱపుఁ
జోటులకుఁ గేళివనవాటులకుఁ గూర్పుం
బోటులకు రేనిమరపాటులకు రవణముల
కోటులకు బోనముల నేటులకు శారీ
చాటులకు సౌధముల చోటులకుఁ గిళులయల
వాటులకు బాల యొలెవాటులకు రోసెన్. ౫౦

గీ. అంతరంగము మాధవధ్యానపటిమ
కలితమై యొప్పఁ దద్వశగతము లగుచు

* జొంపమవారి— † వరగె— మూలము.

నఖిలవిషయులు మెలఁగ బాహ్యాంబుమఱచి
యయ్యయోగిని యోగిని యనఁగఁ బరఁగె. ౫౧

క. అదిమఱచె నిదియుమఱచె, న్మదవతి యని పలుక నేల మది హరి నొకనిం
గదియించి మఱవదెప్పుడు, నదియిదియన నేమి బాహ్యమాతయు మఱచెన్.

గీ. సర్వకార్యాంతరాయంబు సంఘటిల్లు, ప్రియసఖికొన్న ననిచూచి ప్రియమాని
ప్రియవతియాత్మలోని యాభీప్సితంబు, కన్నతండ్రికి వినుపింపఁగాఁ దలంచు.

చ. నగుఁ దల యూఁచుఁ గన్మొగుచు నల్గడఁ జూచు వసంతు లేచు బ
ల్విగగొను మ్రొక్కుచుం బొరలు వాడును శౌరిఁ దలంచి వేఁడు మై
గగుర్పుఁ జేర్చు నుస్సు రను గద్గదపాటు గనుం జెమర్చు నిం
పగుచెలిఁ బిల్చుఁ బల్కుడువు నంబుజలోచన మన్మథార్త యై. ౫౪

శా. రంభారూపిణి చెట్టవట్టుకొన నారంభించు శ్రీకృష్ణుడో
స్తంభం బంచు గృహేంద్రనీలరచితస్తంభంబుఁ దచ్చారువ
క్త్రాంభోజం బని గేహకుడ్యఖచితప్రాంచన్మహాదర్పణం
బంభోజానన ముద్దులాడ మొగ మొయ్యం జేర్చుఁ గామార్త యై. ౫౫

శా. నేత్రమ్మీలన మశ్రుచైత్యవిరతం నిష్కంపతాం స్విన్నతాం
గాత్రం యాతిచ హృష్టరోమచయతాం కంపైకసంపన్నతామ్
పాత్రం దుశ్చ్యవిసంగతే ర్భవతి సద్వక్త్రం చలైశ్వర్యభా
క్చిత్రాత్మప్రభవామణే స్సమజని గ్రీవా హ్యయోగక్రమాత్. ౫౬

క. మదనాసమశరమయ మని, ముదమున లోకంబు లెల్లఁ బొగడుట నిజ మై
యొదవ మదనాగగామిని, మదనాసమశరమయంబు మానక యయ్యెన్.

క. అరయఁగ సస్ఫుటతాసుం, దరతాన్విత మగుచు సాధుతా భావిత మై
తరుణీమణివచనము ప్రాగ్వరచితసరసప్రబంధవిధములు దెలుపున్. ౫౮

గీ. విషమశరశరవేదనోద్విగ్న యైన, వెలఁదిమైఁదీఁగ భారతీవృత్తిఁ గనియె
నట్టివేళన పంకేరుహాక్షసూతి, విన్నని మొగంబు భారతీవృత్తి వదలె. ౫౯

గీ. వాక్కుతోడుత నత్తేటచెక్కులాఁడి
చాలఁజాలంగ నెడసెఁ బాంచాలిపొందు
చిత్రమొనరంగ నవ్వేళఁ జెల్వమేను
చాలఁజాలంగఁ గొనియెఁ బాంచాలిపొందు. ౬౦

గీ. విషమబాణుండు విషమాస్త్రవేధ సేయ
నతనిమూఁడు మహాతపం బదరికాయ
నతసిసేనాఘునార్భటు లరిది డాయ
మోహనాకార బలు వైనమూర్ఛ మునిఁగె. ౬౧

—: కాళిందివేదనకుఁ గారణము నీలవేణి యడుగుట :—

వ. ఇబ్భంగి ననంగదశాలింగితాంగి యై పొరలు యమునాతరంగిణీసోదరిం గని సఖీసుముఖు లందఱు గుంపులు గూడి కూడనిమనంబున గుజగుజలఁ బోవ వారల వారించి యప్పించుఁబోఁడి విషాదంబు నివాదం బై సంభవిల్లుటఁ దన్నిదానం బిద్ది యని నిదానింప నంతఃకరణం బకరణంబుగా నేర దిది యే మొకో తెలియఁ దగు నని సఖీజనంబులు నెఱుంగకుండ రహస్యంబుగా నీలవేణి యయ్యలివేణి డాయం బోయి. ౬౨

ఉ. అల్లన లేవఁగాఁ దిగిచి యంకతలంబునఁ జేర్చి కన్నులం
జల్లఁగ జాఱునశ్రువులసంతతి కైవనఁ బాపి పెన్నెఱు
లెల్లన గుంపుదీర్చి చనుమిట్టలపైఁటఁ గుదిర్చి కౌఁగిటం
జల్లఁగ దార్చి చెక్కుఁగవఁ జక్కఁగ నొక్కుచు మేను దువ్వుచున్. ౬౩

క. అమ్మవు గద రెండవమను, సమ్మవు గద కాఁక దేఱ నట్టియుదిరిమే
లొబ్బెమ్మవు గద మరు నాఱవ, యమ్మవుగద యనుచు ముద్దులానుచుఁ బలికెన్.

క. కన్నియ విశ్వంభరుకుడి, కన్నన రాజిల్లునట్టి ఘనుఁడు గదా నీ
కన్నట్టితండ్రి గావున, నెన్నఁగ దుర్లభము నీకు నెద్ది జగములన్. ౬౫

సీ. వ్యాకోచనలినంబు వన్నె తక్కువగాఁగఁ గన్నులు విప్పవే వన్నెలాఁడి
యుదితరాకాచంద్రు నొఱపు కొఱంతగా మో మెత్తి చూపవే ముద్దులాఁడి
కలికి చిల్కలపల్కు కులుకు లుల్కులఁ జెందఁ దేటగాఁ బల్కవే నీటులాఁడి
తఱపివెన్నెలరంగు తలఁపులో మెలఁగంగ గొబ్బుగా నవ్వవే గుబ్బలాఁడి
విన్నఁదన మేటికే నీకు వింతలాఁడి, యేమి కన్నీరు నించెదే యించులాఁడి
వగకు నింతకుఁబనియేమిసొగసులాఁడి, తెలుపవే తెల్లముగమోవితీపులాఁడి.

గీ. మగువ యక్లిష్టముఖపద్మమండలమునఁ
బాయకుండెడు బిందుసంపాతమునను
మాధవులు దేల్పఁ దలఁచి లో మాంకుఁ దెలియఁ
బలుకఁగాఁ జిత్త మిడదమ్మ పైఁడిబొమ్మ. ౬౭

శా. కొమ్మా నీవిధ మెంతయుం దెలియ మాకుం దోఁచ దేమమ్మ నీ
విన్నై లోపలఁ గుందుచున్నఁ గని మా కెంతే భయం బయ్యెడు
న్నెమ్మి న్నీ కొనఁగూర్చు నెచ్చెలిని నే నిన్నంటి యుండంగ నో
యమ్మా చెప్పిన దోసమే యెఱుకసేయన్రాదె యే వింతనే. ౬౮

క. ఏమైన మున్ను నాతో, నేమంబునఁ జెప్పుదుండు నీ కిపు డీవిం
తేమమ్మ తెలియఁ బలుకవు, తామరసదళాక్షి యింత దాఁపుర మేలా.

గీ. అతివ నీప్రాణపద మైనయట్టివస్తు
వితతిఁ బోఁ గొట్టికొన్నట్టివిధము దోఁచు
చున్నయది నాకుఁ జూడ నోసన్నుతాంగి
మాయ వెట్టక యెఱిఁగింపుమా నిజముగ. ౭౦

క. మానుగ నాకన్నను నెన, రైనచెలు ల్నీకుఁ గలరె యరమర సేయం
గా నేల తెలుపు నీతం, డ్రానసుమీ నలువతండ్రియానయుఁ జుమ్మీ. ౭౧

ఉ. ఈగతి నీలవేణి కమలేక్షణియాన మెలంగఁ బల్కఁగా
నాగజయాన సిగ్గు మది నాఁటఁగఁ గొంకుచుఁ గొంత దేఱి చే
తోగతిఁ బ్రేమతోడ వగ దొట్రకొన న్మను నారదుండు దా
నాగరుడధ్వజుం దెలుపు టాదిగ నంతయుఁ జెప్పెఁ జెప్పినన్. ౭౨

వ. విని యక్కాళిందీకీరవాణికి నానీలవేణి యొక్కింతవిచారించి యిట్లనియె. ౭౩

క. ఇంతీ యింతటిపనికిం, జింతింపఁగ నేల యొకటి చెప్పెద వినుమీ
యెంతైనఁ దల్లిదండ్రుల, వంతుసుమీ కూఁతుఁ దగినవరునిం గూర్పన్. ౭౪

వ. అదియునుంగాక. ౭౫

గీ. బాల్యమున మాతృపితరులుఁ బ్రాయమునను
మగఁడు *ముదిమిని దనయుండు మగువ కరయ
నధిపు లగుదురు తదధీన లగుటఁ గాన
మానవతులకుఁ దమయిచ్చ మలయఁజనదు. ౭౬

క. జనకాధీనలు కన్నియ, లనుట నిజం బాట వారలనుమతి సేయం
జనుఁ గాని తమకుఁ దామే, పనుపడి వరుఁ జేరఁ దగదు బాలల కెందున్.

వ. కావున మావలన నీవిధం బెఱింగి నీతండ్రి యగులోకలోచనుం డుచితో
పాయంబున శ్రీకృష్ణదేవుని రప్పించి నీమనోరథంబు సఫలంబుగాఁ బెండ్లి
సేయు నంతకు ధైర్యం బవలంబించి యుండు మని పల్కిన నీలవేణికిఁ గా
ళింది యిట్లనియె. ౭౮

* ముదిమించు-మూ.

—(కాళింది నీలవేణికిఁ దనయభిప్రాయంబుఁ జెప్పుట)—

ఉ. కూఁతురు పుట్టినన్ జగతిఁ గోరికతోఁ దలిదండ్రు లెల్లెడన్
భాతిదనర్చు మేల్వరుని బంధులలో వెదకంగఁ జూతు రి
ట్లీతటి *సప్రయత్నగతి నిట్టివిభుండు లభించు నప్పు డ
య్యో తలిదండ్రు లేలొకొ నయోచితిఁ గూర్పఁగఁ జాల రంగనా. ౮౯

ఉ. తల్లి ధనాఢ్యు సశ్రుతునిఁ దండ్రియు బంధులు సత్కులీనుఁ గా
నెల్లరు నోదనప్రదుని నెన్నఁగఁ గన్నియ రూపవంతుఁగా
నెల్లెడఁ గోరు నిన్నియును నేడ్తెఱఁ గల్గినకృష్ణుఁ గూర్పలే
రుల్లము రంజిలం దన కయోచెల యిట్టి యయోగ మారఁగన్. ౯౦

శా. ఎన్నాళ్లో గొలె నాకుఁ గూర్మి గలవారేకా చెలు ల్వీరలై
నన్నున్ డెందమునందుఁ బొందుపఱుపంగాఁ జాల రై రక్కటా
నన్నుం గాంచిన తండ్రిగా తపనుఁ డైనం దాఁ బ్రసన్నుండుగా
కున్న న్వెన్నుని మన్నన న్ననయఁగా నూహించువా రెవ్వరో. ౯౧

చ. తమమది నెన్ననో వరుని దార్చినకన్యలబుద్ధి నెట్లుగా
నమరునొ యంచుఁ గాదె జను లట్ల స్వయంవరక్లప్తిఁ గాంతు రిం
తమనికితంబు లేక యిటు నాథుని మాధవుగాఁగఁ గోరికొం
టి మది గరంగి తండ్రియు వడిన్ ఘటియింపఁ డి దెట్టిభాగ్యమో. ౯౨

ఉ. కాఁకలు ముంచికొన్న మెయి గాంచినవానికి జన్మమంది నేఁ
గాఁకలు ముంచికొన్న మెయి గాంచితి హేతుగుణంబు గార్యము
న్సోఁకదె తప్పనంటిఁ గొఱనోములు నోఁచిననాక యిట్టి బ
ల్కాఁకలు గాక యూజమున కాఁకలు గాంచెనె సూర్యజాత నై. ౯౩

చ. గ్రహములు గన్నవారు గ్రహరాజకుమారిక సాటి గాంతు రే
రహి నని తోడ నాడఁగ విరాజిలుదు న్మది నట్టివారె ప్ర
త్యహ మవియుక్త లై కువలయాప్తశిలామయసౌధవీథిలో
బహువిధసౌఖ్యము ల్గనఁగఁ బంకజలోచన నేనె చూచెదన్. ౯౪

వ. అని యిట్లుత్తలపడి పలుకు నమ్మత్తకాశినిచిత్తంబు పురుషోత్తమాయత్తం
బగుట యెఱింగి యన్నీలవేణి యప్పువ్వుఁబోఁడి కిట్లనియె. ౯౫

*సంప్రయత్న - మూ.

క. ఇపు డేను బోయి రవికిం, గృపపుట్టఁగఁ దెలియఁబలికి కృష్ణుని బిలువం
జపలాక్షి పంపి వచ్చెదఁ, జపలత వోనాడి స్థిరతసంధిల*వమ్మా. ౮౬

గీ. అనిన సమ్మతించి యతివ ధైర్యంబూని, చలన ముడిగి కొంత శాంతిఁబొంది
స్నానపానవిధులు సలుపుచు నొకరీతిఁ, జెలులఁ గలసి మెలఁగి చింతదేఱ.

ఉ. అంతట నీలవేణి చెలు లందఱ కవ్విధ మెల్లఁ జెప్పి మీా
రెంతయు నాటఁ బాట మఱి యొపుల గానవిశేషవైఖరిన్
ఇంతికిఁ గృష్ణుపై మమత యించుక యైనను దోఁపకుండునా
వింతలు చూపుచుండుఁ డిట వేగమె ధోఁ జని వచ్చునంతకున్. ౮౮

—(నీలవేణి ఛాయాదేవికిఁ గాళిందివృత్తాంతముఁ దెలుపనేగుట)—

సీ. అని నీలవేణి య ట్లతివలతోఁ జెప్పి కాళింది నూరార్చి కడఁకమీాఱ
నతిరయంబునను ఛాయాదేవికడ కేగి సరవి నాయమ కుపచారవిధులు
సలుపుచు సుతవార్తఁ దెలిపి వేవెలుఁగున కావార్తఁ దెలుపంగ నవసరంబు
వడయక సందడిఁ బడియుండె నిచటఁ గాళిందియుఁ దమకూర్చు లేమగముల
యాటపాటల వింత సయ్యాటములను,హంసగతులను గేకినాట్యములఁజిలుక
పలుకులనుమఱపుపుట్టింపఁబడియుఁబడక,వంతమరుఁడేఁపమ్మస్థావస్థఁజెంది.

చ. బయలును గౌఁగిలింపఁ గయిబారలు సాఁచు వికావిక న్నగుం
బయఁటఁదొలంగి కన్పడుఘనస్తనగుచ్ఛము లప్పళించుచు
న్నయమఱి పాదుదప్పి ధర నల్గుడు గైకొను పువ్వుఁదీఁగెఁ బో
లి యొరలి సజ్జపైఁ బొరలి లేచు వగ న్మరుబారి కగ్గమై. ౯౦

క. చదల శశాంకుని గనుఁగొని, మదిలో శ్రీకృష్ణు వదనమండల మనుచున్
ముద మొదవ సువదనామణి, వదనం బొగి వాంచి ప్రేలవసుధన్ వ్రాయున్.

వలపులు గుల్కు పంకజము వారిజలోచను వక్త్రమంచుఁ దా
వలపులు బల్పు గైకొనఁగ వాసనచూడఁ దదంతరాళిన
మ్మెళదళి వే చుఱుక్కునఁగ మెత్తనివాతెఱ నంట నొచ్చెరా
తలతలలోరి ధూర్త యని తన్వి మొగం బెగఁ ద్రిప్పు వేమఱున్. ౯౧

చ. చెలువలు మేనిపూఁతకయి చెంగటఁ బెట్టు మృగీమదంబుఁ దాఁ
నొలయక †యొల్లమిాఱె వికచోత్పలలోచన రోషవీక్షణాం

---

* గమ్మా. † నొల్లమిారివెనుకఁ వికసితోత్పల-మూ.

చలములఁ జుర్చురం గను నిజప్రియనీలతనూపమంబుగా
మలయజగంధి గన్గొను సమందరసావహదృష్టిలీలలన్. ౯౩

క. ఘనసారరజముఁ జూడఁగ, వనజేక్షణ వెఱచి శౌరివరహాసశ్రీ
తనరు నని తలఁచి వేమఱుఁ, గనుఁగొను నొకకొంతతడవు కడుమోదమునన్

ఉ. సిగ్గున మోము వాంచి నునుఁజెక్కులఁ జెమ్మట గ్రమ్ముదేఱ మే
లగ్గుమిటారిగుబ్బచనుజక్కవ లుక్కున నిక్కి గ్రక్కునన్
లొగ్గక పైఠణీఱవికలో నుమటారఁగ సారసాక్షి చే
నిగ్గులతమ్మి ద్రిప్పు హరినిద్దపుఁగైసుడివాలు *డంబుగన్. ౯౫

సీ. మృదులఫాలమునందుమృగమదంబుధరించి యొమ్మునఁజారురత్నమ్ముఁబూని
నాసికాగ్రమునందు నవ్యమౌక్తిక మూని కరమున రత్నకంకణము లూని
కరతలంబున వేణుకాండంబు ధరియించి నెమ్మేన హరిచందనమ్ముఁ దాల్చి
కంఠదేశమున ముక్తాస్రజంబులు గూర్చి రాణించుపీతాంబరంబు గట్టి
కొంతతడవు సుఖింపదు కోమలాంగి, యాత్మనాయకకమలాసహాయవేష
సముచితాలంక్రియావస్తుసమితిఁగొనుచు, నార్తిచేఁగొంత సేపునకవియుఁగినియు.

గీ. మాధవునిపొందునకు నేను మనసుపడితి
నింపు గాకున్న నతఁడు నన్నేలఁడేని
అక్కటా యిద్ది కథయు దృష్టాంత మగుచుఁ
బరఁగునో యేమొ యిల రసాభాసమునకు. ౯౬

సీ. ఏగతి నతనిపొం దే నందనవ్యెద బహువల్లభాప్రియుఁ బడయ నేమి
నీరజాక్షుని గన నేన పోమెద వేగ నీయెడ నింకేమి సేయుదాన
నిదెతానెవిభుఁ డిటకెలమినే తెంచెఁగా యితనిమోము గనంగ నెనయుదుమతి
వేళంబ కావలె వెన్ననిత్తోఁ బొందు నింతలో సీసౌఖ్య మేల కల్గు
నిట్టిచెలువున మెలఁగెడు నింతివిడుచు, మనసు గైకొన వెఱ్ఱియే మాధవుండు
ననుచు మన్మథవేదన నబ్జవదన, భావభేదంబులను జాల బడలుచుండు. ౯౭

క. ఇట్లు దరిలేనివేదన నింతి యొఱల, నింతనంత మెలంగెడు నిగురుఁ†బోండ్లు
మిగులవగనూరుమనసుల మేలుదక్కి, భామ వినకుండ మెల్లనఁబల్కుకొనిరి.

గీ. తలఁప జగతి నయోగఖేదంబు గాంచు
వెలఁదులను గన్నయది లేటా వినఁగ లేదొ

*దంబొగిన్. †బోట్లు.

మనచెలి యయోగవేదన గనంగ నరిది
గడనసేయకు విరహదుఃఖంబు నైన. ౧౦౦

క. మగబొమ్మఁ జూడనొల్లని, మగువ మగఁడు గావలె నని *మరుగుచు వేర
మ్మగుసిగ్గు మూలముట్టుగ, దిగఁద్రోచెను గాక యింతతీండ్రము గలదే. ౧౦౧

చ. అనుచుఁ దొడంగునిందుముఖుఁ లందఱు నెవ్వగఁ జెంది యె†ట్లొకో
వనరుహపాణి నివ్వెతలఁ బాపునుపాయము నీలవేణి వ
చ్చినతరువాత నన్నియును జెల్వగుఁ జేరకపోయె నంచు ని
ల్వనఁ దలపోయువారలకు లోలవిలోచన డాసి నిల్చినన్. ౧౦౨

వ. ఇట్లు నిలిచిన నచ్చెలు లందఱు నీలవేణి మనమాటలోనె వచ్చె. నింక నేల వలవనివలవంత చింత లనుచుఁ గచ్చుకొని తన్నుఁ జుట్టుకొని గజిబిజిపడు నగ్గజగమనలం గసరుకొని తనతరువాతిప్రోడ యగుశుకవాణి నిది యేమి యో యని యడిగిన నప్పడంతి యప్పొలంతి కిట్లనియె. ౧౦౩

(కాళిందివిరహమును శుకవాణి నీలవేణికిఁ జెప్పుట)

ఉ. కప్పురవిడ్య మొల్ల దొసఁగన్ జిలుగున్ జిగివల్వ గట్టఁ గా
నొప్పదు చామరంపువిస రోపఁగఁ జాలదు పూలదండలం
గొప్పన నున్పఁగానియదు క్రొన్నిలుటద్దముఁ జూడ ‡దింక నే
మప్పరొ యూడిగంపుఁబను లప్పను లన్నియు మానె నింతికిన్. ౧౦౪

చ. దిరిసెపుఁబువ్వవంటి నునుదీఁనబంగరుమేను కాఁకచేఁ
దెరలఁగఁబాఱె మైనసదుదేర విభూషలు జాఱెః §జెయ్యులుం
గఱకటివాఱె గుబ్బచనుగట్లు వణఁకఁగ వేఁడియూపుల్
దఱచులు మీఱె నీకొలఁదనం గనరాని విరాలిఁ గూరెడిన్. ౧౦౫

క. ఎక్కుడితాపము చెలువకు, నక్కజ మిది చూడ ముక్కునందలిముత్యం
బెక్కుడునూరుపుఁగాఁకల, స్రుక్కుచు బలవైరినీలరుచి స్రుక్కించెన్. ౧౦౬

ఉ. చక్కని పెన్నిటిం గొన విచారము సేయఁగఁ గార్యసిద్ధికి
న్నిక్కము చాలఁ దప్ప నటునిల్వఁగ నంటునఁ గందు దీనిమే
నెక్కెడ నిట్టితాపభర మెక్కడఁ గప్రపుఁదావు లీను నీ
చక్కనికొమ్మ నెమ్మనము చాల మహానలకీల లీనెడున్. ౧౦౭

*మగనిమఱువేరెమ్మగు- †ట్లకో- ‡జింతయే- §చైవులు-మూ-

చ. అలికులవేణిసన్ముఖమునందు వసించుద్విజాళి నాఁగు మే
ల్గల పవడంపుఁగోటగు చొకాటపుమోవిది వేఁడియూర్పులన్
బలువిశిఖంబులం బగులువాఱఁగనేసె మరుండు వానిపై
నిలువది యంత నీ యియున నిక్కము గా మన యీసుదీప్తమున్. ౧౦౮

మ. చ్యుతసంస్కారతఁ గాంచి రక్తిమ గుణస్ఫూర్తి న్నివారించి సం
తతపారుష్యము మించి సద్రసమృదుత్వంబు ల్విసర్జించి సం
గతిఁ దప్పించి వ్రణంబు మించి కుకవిగ్రంథంబువోలెం గటా
సతిదంతచ్ఛద మొక్కహాస్యపదతం జాలించె వీక్షించితే. ౧౦౯

చ. హృదయమున *న్నివిష్టజగదేకభరాతతకుక్షి శౌరి దాఁ
గదలక యుండుటం బోడమెఁ గావలె మేన నలంత సేద ని
మ్ముదితకుఁ దత్పదానుగతభూరిభుజంగవిషాగ్నికీల లో
వదలక నిల్వఁగాఁ బొడము వక్త్రవినిస్సరదాశుగావళుల్. ౧౧౦

క. అనలంకృతి వ్యాకీర్ణతఁ, గని యక్రమమై పతత్ప్రకర్షం బగుచున్
వనజాక్షికచకలాపం, బనభిజ్ఞకవిత్వరీతి నతిఖిన్న మగున్. ౧౧౧

క. అక్క యిక్కాంత చింతకు, నక్కడిమే రకట చెక్కు నెడయదు హస్తం
బక్కుసుమధన్వుఁ డేయం, జిక్కినవిషతూఁడుఁదమ్మిచిలుక మ్మనఁగన్. ౧౧౨

ఉ. పంజరమధ్యసీమ శుకభామకుఁ బల్కులు నేర్ప దంచకు
న్నంజలు గూర్ప దున్నదశిఖాన్వితపాళికి నాట్యవైఖరుల్
రంజిలఁ జూప డింపు లలర న్నశివీణియ మీటి పాడ ది
మ్మంజులవాణి †నొందిలిక మాతరమా తరలాక్షి చెప్పఁగన్. ౧౧౩

ఉ. అంగన కంగజాతదశ లంగమునం గడుఁ దోఁచె సందియం
బుంగనలేదు కృష్ణుకడ మోహము దాహము దాఁకె నేలయం
చుం గనుపించుకోక సతిచుట్టు మెలంగితి నీవు వచ్చి తిం
కం గర మారయం దగునుగా యనఁ జెల్లెలి కక్క యిట్లనున్. ౧౧౪

గీ. వినుము శుకవాణి నీకన్నమునుపు నాకుఁ, దోఁచె నేఁ జెల్లయీ చెల్వ దోసమేమి
యువత యేనియు నెన్నని ‡యవ్వనాఢ్య, భావరేఖావిలాసవిభ్రమము లెల్ల.

ఉ. కన్నులఁ గన్న వీనుఁగవఁ గ్రన్నన విన్న నటంత నే వడిం
గ్రొన్ననవిల్తుఁ డమ్ము విలుఁ గూర్ప నెడ న్మొగిలేక పైఁడిజం

---

*న్నివిష్ట. †నిందలిక- మూ- ‡యౌవన- అనుట యుక్తము, గాని, పాదాదియందు యౌవతయనుటకు యువతయని ప్రయోగించుటచేఁ గవిప్రయుక్త మిదియె యేమో. కాని ప్రామాద్ధికము.

టన్నగు కన్నె గేదఁగి తుటారిమిటారికటారిఁ దాఁగటా
కెన్నికఁ దీసి యాయమున నే యదరంటఁగ దానిఁ గ్రుమ్మఁడే. ౧౧౯

గీ. అయిన నిట్టిమాట యా వెలందుక యొద్ద, ననిన డిల్లగుడుచు నట్లు గాన
నరయుదము పసుఁడని యతివలందఱు దాను, నింతియింటికేఁగి యెదుటనచట.

క. కనుఁగొను నెడ నచ్చేడియ, తనమది మదనానలంబు దరికొని కాల్పన్
వనటం బొగులుచుఁ గృష్ణుఁడు, తనకన్నులఁ గట్టినట్లు దనరినఁ బెలుచన్.

—। కాళింది మనసునఁ దోఁచినకృష్ణుని బ్రార్థించుట. ।—

క. పలుకుం జెలి నునుముంజేఁ, బలుకుంజిగి ముద్దుఁజిలుకపలుకులఁ బ్రోవం
బలుకుఁగులుకొలుకుపలుకులు, పలికెం బాలుకర్మాక్షిచిలుకు భావముదోలఁక్.

ఉ. కాయము మారుబా(ణముల) గాయముల న్వగఁ జెందె వేఁడఁగా
దాయవు మోముఁ జూపవుగదా యనుగుండియ పూనిఁ యేఁపఁగా
నాయము గాదు సిగ్గు విడ నాయముగా దని మిన్నకుండఁగాఁ
జేయదు పాప మీవలపు చిత్తము తత్తఱ మాఱఁ జేరవే. ౧౨౦

సీ. ఇపుడుగా కనుగల్వ లింపుసొంపులు మీఱి వెలసె నీరాకకు విబుధచంద్ర
యిపుడుగా యీమేన నెనయుతాపం బాఱె నినుఁజూడ సత్కాంతినీరవాహ
యిపుడుగా హృత్పద్మ మెసఁగె సామోదమై సరస నీవు మెలంగ సాధుసూర్య
యిపుడుగా మానసం బేర్పుఖేదతమంబు స్రుక్కె నీచే సుతేజోమహితాశ
యిపుడుగా కామినీమాత్ర మెనయలేని, సౌఖ్యసంపదఁ గైకొంటి సన్నిధాన
యిపుడుగా సౌమనస్యంబు నిరవుకొనుచు, సొబగు మీఱఁగ నలరెద సురభిచరిత.

సుగంధి. మానరా చలంబు నిన్ను మాని యన్యుఁ బూనరా
పూనరా నిజార్తి మాన్పఁ బుణ్యమొందు గానరా
కానరా కృపం దనర్చి కావు నేను దీనరా
దీన రాసికీర్తి లేదు దేవ నీకు దానరా. ౧౨౧

ఉ. చొక్కితి నీదు ముద్దుజిగి చొక్కపుఁబ్రాయపు రూపు మేల్మికిం
జిక్కితిఁ గమ్మఁదేనె జడిచిల్కుపలుఁ (జిమ్మొడు) మారుబాకికిం
దక్కితి నీకు వాఙ్మయసుధారసధారలు గ్రుమ్మరింపఁగా
గ్రక్కున గారవింపు బిగికౌఁగిట జాగిటు లేల యేలరా. ౧౨౩

చ. మనమొగి సర్వకాలమును మానక నిన్నె భజింపఁ దద్బలం
బున భవదాకృతిం గనియెఁ బుణ్యవరేణ్య మనంబు కూర్మియున్

మనసిజవేదనాభరము మానుగ దేవరకేల లేదొ యి
ట్లనఁ దగు నెట్లు నీవు ఘటితాఘటనాకృతివాడ వీశ్వరా. ౧౨౪

చ. స్థిరత గనంగఁ జాల దొగిఁ జిత్తము బాహ్యవిశేషవస్తుసం
సరణము గాంచు నంచుఁ బలుజంపులు సేయుచుఁ బ్రోవకుండెదో
యరయ నణుప్రమాణ మగునట్టిమనంబు సమస్తకుక్షివై
పరఁగెడు నీవు ముంచికొన బాహ్యముఁ జేరఁ జరింప నేర్చునే. ౧౨౫

ఉత్సాహ. వగపు జాఱ వగలు మీఱ వలపు లూరఁ జేరరా
నగవుసోన మొగముతోన నలువుపూనఁ బల్కరా
తగవు మానఁ జనదు గాన తలఁపులూనఁ గూడరా
బిగువుఁజన్ను లురముచెన్నుఁ బెరయ నన్ను నంటరా. ౧౨౬

క. కరుణ వొడమ నీకరణిం, గరుణ న్వనతఁ బలుక మదిఁ గనఁబడు మాయా
తరుణుం డూరకయుండినఁ, దరుణీమణి హృదయసీమఁ దలకొనునలుకన్.

గీ. నెనరుచేఁ బాలొసంగెడునెలఁతపాలు, విసముగాఁదలపోయుచుఁబిన్ననాఁడు
అకట తెగటార్చుపనివాఁడ వౌటఁ దెలిసి, వెండి నినుఁగోరుటెల్లను వెఱ్ఱిగాదె.

చ. కలనయినం బరుం గనుట గానని వ్రేతలనెల్ల శీలముం
దొలఁగ విరాళి ముంచి రతిఁ దోఁగఁగఁ జేసితి వాదియందు ని
వ్వల బతిమాలినం దిరిగి వంగియుఁ జూడ వటన్న విన్కని
న్గలయఁగఁ గూడ దా వలపు గట్టిగఁ బట్టెన దేమిసేయుదున్. ౧౨౯

క. అగుణుఁ డరూపుఁ డనాముం, డగుట న్నాకతఁడు లక్ష్యమా యని శ్రుతులే
తెగి చాటి చెప్పఁ దెలిసియుఁ, దగని తగులునకు మనంబుఁ దాఁ బరువెత్తెన్.

చ. మునుపటిపుట్టుక న్భువనమోహిని మైథిలకన్య (కూర్మి) నిం
డినతనభార్యఁ జిచ్చున వడిం బడఁ జేసెను నిర్దయాత్ముఁడై
నను నిపు డమ్మనోభవునినారతబాణపరంపరాహుతా
శనఘనకీల మ్రంద నిడఁ *జాలఁడె తాళఁడె వీఁడు జాణఁడే. ౧౩౧

గీ. ఒఱలు చిట్లు కృష్ణునోడ బెఱుంగకదూఱు, కొనుచు మోహావశతఁగూరుచున్న
తరణితనయఁ జూచి తరుణులు మది మీఱు, నార్తి డాయవచ్చి యతివ కనిరి.

క. వచ్చె మనసీలవే ణిదె, మచ్చికఁ గను విచ్చి చూడు మనికిత మెల్లన్
విచ్చును సత్యం బాడెద, మొచ్చెము లే కిచ్చ లెల్ల నొదవెడుఁ దల్లీ. ౧౩౩

*జాలెడు-మూ.

వ. అని పలుక నచ్చిలుకలకొలికి యించుక కన్నువిచ్చి హెచ్చు మనోజవేదనాభరంబున. ౧౩౪

చ. అదె సఖులార పట్టఁడు మదంతరశాంతినితాంతరాగసం
పదలు హరించి చోరుఁడటు మాయముఁ జెందు నటంచుఁ బ్యాఁగా
మదితరో వింటె యా నవ్వును ముద్దియకో యని తారకాణగా
మది సరిపుచ్చుకొంచు నడుమానని నెవ్వగ నీలవేణియున్. ౧౩౫

ఉ. డాయఁగవచ్చి యమ్మరుకటారికి డాయఁగవచ్చు నెచ్చెలిం
బాయసికూర్మిఁ గౌఁగిటికిఁ బాల్పడఁజేయుచుఁ దల్లి చింత నీ
కీమెడ నేల చింతిత మొకించుకనాఁడు సహింపఁ జేకుఱుం
గాయజునాన నానకృప గల్గఁగఁ గల్గని దేమి నీకగున్. ౧౩౬

క. పరమాణుమధ్య వినుమా, పరమాణుద్రష్టలేని పట్టఁగ నిది మా
తరమా యనఁదగునట్టిది, పరమార్థం బైన దొరకుఁ బరమార్థముగన్.

క. తరళేక్షణ పరిమాణ, స్వరసంధిక్రియ విపత్తిఁజను పటుధైర్య
స్ఫురణము తద్ధస్తాంచ, త్స్వరసంగతి సాటి శోకసంగతి కమరున్. ౧౩౭

గీ. ఇట్లు నీలవేణి యెంతేని నెనరునఁ, జెలులతోడఁ గలసి చింతదేర్చు
చుచితమైనయట్టియుపచారములు చేయు, చుండియించు కెడయనొకదినమున.

క. ఇంతి యయోగవ్యథచే, నెంతయుఁ దెలుపెక్కు మేన నెనయు త్రియామా
కాంతద్యుతులుం దెలియు ని, తాంతోష్ణిమచేత మిగులు తాంతతకలిమిన్.

క. మొగు లెఱుఁగనిబలుచిత్తడి, మిగుల నొగిలెఁగన్నుదోయిమెలఁతకు దానన్
మిగులుచు నమ్మోయితాపము, తొగకంటికిఁజిత్రమరయఁదొలఁగక నిలిచెన్.

—(కాళింది చెలుల మొఱఁగి యుద్యానమున కేగుట)—

వ. అప్పు డమ్మోహనాంగి సొంపు దొఱఁగి కుసుమశరుండు కుసుమశరాసనంబు గుడుసువడ భసలగుణంబునం బొసంగించి మించి కుసుమశరవిసరంబులు విస్మృమరగతిం గసరి ముసురుకొనఁ బరఁగింప వెఱఁగుపడి విరహపరితాపశరధిఁ దరియ దరి లే దని తదుద్భటభట చటులమహాటవిం బడి వడిం దద్విశిఖశిఖశిఖాసంఘాతంబుల నిడి యొడలు విడుతు నని కడిందిసాహసంబున నుడిగంపుఁబడంతులఁ గూర్మిమడంతుల నెఱుఁగ నీయక యొంటిఁ బడుకింటిలోని పాన్పు డిగ్గి వెడలి చనుసమయంబున. ౧౪౨

క. అత్యుద్ధతకుచజఘన, ప్రత్యక్షం బగుచుఁ గ్లేశపడు నవలగ్నం
బత్యంతదుర్బలం బై, యత్యుద్ధతు లొదవఁ బేద కబ్బునె సుఖముల్. ౧౪౩

చ. వెనకువాలంతు లత్తెరువు వేగఁ గన న్నుమనో వ్రజంబు దాఁ
బెనునెఱిగుంపుటి ర్లోరసి పెల్లు వధుం గఠినంపురత్నముల్
సను *నటుసేయఁ దద్గుణము సన్నను దత్కృతి కేల చాలెడుం
గనుఁగొన †నట్టి నైకగుణగామిత సక్షణులందు వింతయే. ౧౪౫

క. వలఁ బాసిన జక్కవకవ, వలె జాలియ నెడయు మేలు బంగరుబొంగ్రం
బులు వోలెఁ గుచము లగపడ, బలుత్రొమ్ముపయి న్నెలంగుపయ్యెదజారున్.

చ. తెలివకుఁ గెంపుఁగంట నెఱత్రెవ్వని బాష్పకణాబు లత్తఱిన్
మురు వగుఁ ద్రొల్తఁ గావి తెలిముత్యములై మఱి వెండి యూర్పుఁ బె
క్కఱిమినఁ గందుమోవిపయి నాని వెసం ‡గయిపెక్కుఁ గెంపులై
నెఱిఁ జనుగట్టులన్ దొరసి సీటుకుఁ గ్రాఁగిన పొన్నజంబులై. ౧౪౬

గీ. కన్నె కైదండ లేక మున్నన్నఁడేని, నడుగు పెట్టఁగఁజాలని యబల తెంపు
కతన లేనిదిజవమూనికడఁగినడచె, నహహపూఁబోణులధికసాహసలుగారె.

ఉ. అంతము లేని పంకజభవాండము లొక్కెడఁ దాల్చుకుక్షి మే
ల్వింతలమాయ గ్రొల్లని నవేద్యమహామహిమంబుచే నణు
స్వాంతమునందు లీలగ నహర్నిశమున్ భరియించునట్టియ
శ్శాంతకుఁ దోడు గావలెనె కంతుఁడు తోడుగ నొంటి వ్రీడాకునే. ౧౪౮

వ. ఇట్లు చని యంత, ౧౪౯

క. నవరసఫలరుచిశోభిత, కవిరాజను సుప్రసాదఘటితము నగుచున్
ధవళాక్షి సన్మతం బగు, కవిసత్కృతిఁబోలు కేళికావన మొందెన్. ౧౫౦

స్రగ్ధర. చిగురాకుఁజిచ్చుమంటన్ జిగిదళుకొని పిఁజించి పూఁగమ్మనుమ్ముల్
మొగిసుళ్లుగట్టి మింట న్మసరు తెరువునం బువ్వుఁదేనెల్ జడి న్మం
పఁగ మేల్సంపంగిపుప్పొంబడువు రవితతు ల్పర్వఁ గల్పాంతకాలం
బుగతిం బొల్పారుకోనం బొరపడుచు వడి న్మూర్ఛిలంబాఱియంతన్ ౧౫౧

ఉ. తెప్పిఱి యెట్టకేల కిటు దెర్లినఁ బైపయినుండి పూవిరుల్
గుప్పిల నున్నమేనునను గొబ్బున బొబ్బలు లేవఁ గ్రిందటం
బుపొప్పిడి సోఁకి పాదములు పొక్కఁగఁ జేతులఁ దోఁగితోఁగి చే
యప్పటియట్లు పొక్కినను హాయని యూర్చుచుఁ బొర్లిపొర్లి యున్. ౧౫౨

ఉ. అంతట నొయ్య లేచి చరణాబ్జములం గనకాబ్జపత్రపున్
దొంతర దానినూలుకొని నూల్కొనఁ గట్టి జరంగుచు నద్ధిం

*నిటుసేయసద్గుణము-మూ †కంటి-మూ- ‡గటి పెక్కు-మూ వ్రీడా నే.

జంతిలె నక్కటా యొకలు చెచ్చెర పీకఁ దలంచినన్ క్షణాం
బింతట నిల్వఁగా దొరగునే మొ యిటేలొకొ దాఁటి వచ్చితిన్. ౧౫౩

వ. అనుచుఁ జింతింపుచుఁ గనువిచ్చి కనుంగొనఁ గట్టెదుట నంత. ౧౫౪

ఉ. తామరతూఁడునాళములఁ దార్కొను తుమ్మెద యున్నగుంపు లు
ద్దామతఁ గూర్చి నల్లగిసెతావులపుప్పొడిమందు గూరియున్
హేమలత ల్మనోగ్నిశిఖ లేరుమజానకిత్రా డమర్చి యా
పై మొగరంబుగట్టిన తుపాకులపె ల్లెలగోలుమూఁకలున్. ౧౫౫

మాలిని. చికిలితళుకుఁగత్తు ల్జిల్గు జాళ్వామొలామా
నికరపుఁబరుల న్రాణించుగేదంగిపువ్వు
ల్గుకఱకుమొనయీఁటె ల్గుంపుగాఁ గూడి యచ్చో
బ్రకటత నెలగోలుం బారు వెన్కం జెలంగన్. ౧౫౬

సుగంధి. పచ్చజాతిడాలుతెక్కపక్కెరల్ చెలంగఁగాఁ
బెచ్చుపంచదార మెక్కు బీరుమీఱు రంతులన్
గ్రుచ్చి పాంథవైరకోటి గుండెలల్ల వ్రేలఁగాఁ
బచ్చిదేటిమారుతేజిపౌఁజు లొప్పె నాదటన్. ౧౫౭

ఉ. తుమ్మెదసర్పిణ ల్మొరయ దూఁకొని పుష్పరసోరుదానముల్
గ్రమ్మి భరమ్ముగాఁ గురియఁగాఁ జిగురుంజిగి మేలుధాతుచి
త్రమ్ముగ నొప్పఁ బుప్పగమి దట్టపుడాలు మెఱుంగుఁగత్తులై
ప్రమ్మగఁ గుంజకుంజరపుఁబంక్తులు రంజిలె *నక్కజంబులన్. ౧౫౮

మత్తకోకిల. వల్లిరక్షిపినద్ధచక్రనిబద్ధకోకిలఘంటికా
వేల్లదారవకీరఘోటకవిస్ఫుటోదయకేవలో
త్ఫుల్లసూనశరాసబాణమనోజ్ఞతూణసమగ్రతా
సల్లలత్తరుచిత్తభూరథసంఘ మాదట నొప్పగున్. ౧౫౯

శా. నానాసేనల నీగతి న్నవనసన్నాహ్యాత్మజైత్రక్రియా
త్రానూనంబుగఁ జైత్రమంత్రివరుఁ డాయత్తంబు గావింపఁ దే
జోనవ్యుం డసమాయుధుండు నిజవిస్ఫూర్తి న్విడంబించిన
ట్లైనం జాన యిఁకెట్లొకో తెలియవం చాత్మ న్విచారింపుచున్. ౧౬౦

మత్తకోకిల. ఇంకనొక్కయుపాయముం గల దీశఁడుం దనప్రాణముల్
గొంక నొక్కతఁజేన్ హరింపుమఁ గూరి కాటియ వెట్టకే

*నక్కరంజులన్ - యా.

నంకి లంతయుఁ దీర వేఁడెద నాతనిం బ్రియమందఁ ద
త్సంకటేషుశరాగ్నిదుస్సహశయ్యపై నొడ లేర్చుచున్. ౧౬౧

క. మారుదయ చాలు నతనికి, మాఱువలుక వెఱచు నొక్క మాఱును దేఁటుల్
మారుతములు శుకపికభా, మారుతములు మదనదహనమారుతము లొగిన్.

వ. అని నిశ్చయించి. ౧౬౩

చ. పసిఁడిమిటారిగట్టుదిగువం దగునెత్తమునం దఖండ మై
పొసఁగు మెఱుంగుఁజచ్చదరపున్ జిగిరత్నపుమేలుచట్టు పైఁ
బసగలకోనలోఁ దళుకుబంగరరంటులతోఁట కోటలో
ముసరి జవాదిపుగ్గువలపుం దగ సూరెలపై బుగుల్కొనన్. ౧౬౪

శా. పూవుందేనియకాల్వచెంత విరిమావు ల్పొన్నచా ల్కంచెగాఁ
గ్రేవ న్సంపెఁగగోరఁటల్ బెరయుచక్కి న్మల్లెగుర్వెందపూఁ
దీవల్లుం *బలుద్రాక్షకప్పుగల †పందిళ్లంటులోఁ దమ్మిపూ
బావిం జెల్వగుచల్వచప్పరముగప్రంపుంబలుందిన్నె పై. ౧౬౫

శా. కందర్పుం డిరవొందఁ బాంథవనితాకాం ×తాంగధాతువ్రజం
బందంట న్వడిఁ గ్రుచ్చి త్రిప్ప వెస నాయాధాతువు ల్గ్రిమ్మ నం
దందం బొందగు చెందొవ ల్మొదలుగా నల్లేర్చి పువ్వుమ్ము లా
రం దాఁ బాన్పు రచించి యందుపయిఁ దాఁ బ్రాయోపవేశంబుగాన్.

వ. ఒడలిడి యుడుకుచుఁ బడంతుక పొడ గడలుకొన నుండి తనమనంబున.

చ. తనమదిలోన నుంచుకొనఁ దాపము దుర్భర మయ్యె మేనుసన్
ఘనవనవహ్నిగ్రోల నగు ‡కాఁకకు నేగతి సైఁచె నొక్కొ య
వ్వనజదళాక్షుఁ డక్కట యబద్ధము దోఁచెఁ §జరాచరాత్మయా
ఘనున కిదేలయబ్బు మయిఁగాఁక మనం డిడునంచుఁ జింతిలున్. ౧౬౮

ఉ. అక్కట వేగిరంపడుచు నందితి నమ్మనునంపసెజ్జలో
నక్కొనుశౌరి ఖేదపడునేరమి వచ్చె నటంచు లేచుచుం
జిక్కునె యిట్టివేదనకు శ్రీపతి యాశరరాశిమీఁదఁ దా
నక్కొని సౌఖ్యమొందె నని నెచ్చెలి (వ్రాలెను) సెజ్జ మెల్లనన్. ౧౬౯

గీ. మదనునాఱవయమ్మన మ్రగ్గునెలఁత, యాత్మవైషమ్య ముడిపిన దైన నింతిఁ
బాన్పుపై ఖరిచే బాధపఱిచె నమ్ము, లెనయునౌచిత్య మిల నచేతనము లెట్లు.

వ. ఇవ్విధంబున వనంబునం గుసుమశరశయ్య మెలంగు మెలంగ నంతనక్కడ.

---

*బయిద్రాక్షు †పందిళ్లంటులో ×తాంగధాధువ్రజ ‡కాఁగతకు §జరాచరాంతమ్మూ.

ఉ. సుందరయూన యిందుముఖిసుందరమందిరసీమ లేమికిం
దందరఁ జెంది సుందరులు తద్విభ మంతయు నీలవేణికిం
పొందుగఁ జెప్పినం జెలులఁ బుక్కనఁ జూచుచు నుల్కి నెమ్మదిం
గొందలమంది హా యెటుసుఁ గోకరుచామణి యేగెఁ జెల్లఁబో. ౧౭౩

క. అని చెలుల దూఱుచును మది, వనటం గూరుచు లతాంగి వడి నచటచటం
గనుఁగొని చొప్పరయుచుఁ జెలి, ఘనతరశృంగారవనముఁ గనిచొచ్చె వెసన్.

చ. అడుగులజాడఁ జూడ మలయానిలపోతవిధూత మైనపు
ప్పొడి పయి సంతతం బొదవు పూవిరితేనియ వానఁ గానఁగా
నొడమిఁ బువుంబొద ల్చిగురుమావులు తావుల జొకమోక చొ
ప్పడు నిరవు ల్కొలంకుగమిపజ్జలు నన్నియుఁ జూచి యంతటన్. ౧౭౪

ఉ. ముమ్మర మైన మైసెక లపూర్వపుటూర్పు కడింది వెట్టయుం
గ్రమ్మఁగ మిక్కిలిం గమలి కన్నుకు నిగ్గడ తీవెజొంపముల్
*గ్రమ్ముడి జాఱుపువ్వులును గుబ్బచనుంగవ వీడురత్నముల్
కొమ్మపదారవిందములు గూడఁగ నోఁచినత్రోవఁ దెల్పఁగన్. ౧౭౫

క. అత్తెరువునఁ జన నొక్కెడఁ, జిత్తభవుని యంపసెజ్జఁ జేరి బలువగల్
కుత్తుకబంటిగ నొంటిగఁ, జిత్తము తత్తఱముఁ జెందఁ జింతిలు దానిన్. ౧౭౬

చ. పగలొనరించు జేని సెక ప్రమ్మిన లేఁదొగతేనె రేకతోఁ
దగవున కేగుదాని సెకదాలుపువేలుపు సోఁక జొకవో
నొగిలినపూలదండ వగ నూల్కొను దాని నసుంస్మృతాంగి యై
జిగి × విడనాడు కాకవిత చిన్నతనంబు వహించు నెచ్చెలిన్. ౧౭౭

సీ. వీనులు మూయ వచ్చి † వె (సవంగు) ఘుమ్మువీఁకఁ గలకంఠకలకంఠగానతతికి
ముసుఁగు వెట్టఁగఁ బూని వెసఁ ద్రోచు బతియంటమాధుర్యమాధుర్య మధువిస్మృతికి
సీత్కరించియు వెండి ‡ సీత్కరింపమిఁ జెందుఁ బల్లవపల్లవభల్లహతికి
వడఁకియు మగుడ గొఱను పాఱు మలయాగమలయాగమసమీరచలనకృతికి
నిట్లు దొలుదొల్త భయపడి యెఱిఁగియుంతఁ, దనువు దొఱఁగంగఁ దలఁచినదానికకట
మారుచెయ్యుల కేలొకొ మాఱుకొనఁగ, ననుచు వెచ్చగ నూర్చుచు నడలు దాని.

చ. కనుఁగవ విచ్చి చూచు మదిఁ గన్పడుఁ గృష్ణుఁ డటంచుఁ జెంగటం
దనరుతమాలసాలరుచిధట్టము దార్కొను రిత్త కౌఁగిలిం

---

*గ్రమ్ముడి-మూ- కురుముడి- లక్ష్మీపతిగారి భారతవ్యాఖ్య- క్రొమ్ముడి యనివ్యవహారము.
× వడనాడు † వె...ఙ్గళు- ‡ సీత్కరింపఁగ.

చిన(దనచేతిలో(బడమి(జెన్నటి కన్నుల నీరు *నించి వం
(డి) ననలపాన్పు(జేరి విధి(దిట్టుచు వెచ్చగనూర్పు నెచ్చెలిన్. ౧౭౯

క. ఉసుగనికన్నీర్వఱదం, బడి జాఱెను శయ్యా(జూచి పాపపుదైవం
బొడలిచట విడువ ×నీయదు, చెడ(జూచెను(గటకటాయిసీయనుదానిన్.

ఉ. అత్తమొలం జెలంగెడుమహావసనంబు కరంబు చేగచే
హత్తి హరింప మున్న మన సాదినవా(డవు మచ్చుబోటులన్
రిత్తమొల న్నెలంగ విహరించుట నీమది కెగ్గు దో(చునే
దత్తురకా(డ యంచన(గ(దట్టియ నీవొనరించు టెన్న(డో. ౧౮౧

ఉ. పల్లవవృత్తి నీ వధరపల్లవఘాతకు మ్రొగ్గ నేటికో
పల్లవమున్ హసించు జిగిపట్టెది యంచునో తత్సనూనసు
న్వల్లభ. పంచమిాఘుటన వర్తిల(జేసితొ యంచు నే నన
న్నెల్లన(బంటి మోవి గొని మేలగు కెంపుగు నించు టెన్న(డో. ౧౮౨

చ. కలికిమిటారిగుబ్బచనుగట్టుల ప్రేగున కోర్వ(జాల వి
చ్చలు క్షణమాత్ర నామెడ(బొసంగ(గ నిల్పుదునో సుధారసం
బు లొలుకనీక మోవి పలుమోపున నానుదునో యి(కేమి కా .
వలె నది గూర్తురంచు(దమిహాఱ(గ నిట్లలరించు టెన్న(డో. ౧౮౩

చ. తల(పున నిల్పుచు న్మనత(దాలిమి నిల్ప(గలేక కౌ(గిట
న్నిలుపున గ్రుచ్చి మోముపయి నెమ్మొగ మూ(దియు మోవి తేనియ
ల్పలుమొన లాని చెక్కు(గవ(బల్మఱు గీటుచు నంత(గేలిమై
యలరులపాన్పుపై(†బెన(గియాడుట యెన్న(డోకో మనోహరా ౧౮౪

చ. మగని ‡మెఱుంగు(జేల మిటు మార్పడ(గట్టితి వాత(డు న్రయ
మ్మున భవదీయవస్త్రము(ను బూనె నెఱుంగ రిదేమి వింత యిం
త గలవటే సమూటములు నాతిరో సన్నకుసన్న పోయి పూ
ర్వగతి(బొసంగరాదె యని రామ లనంగ మెలంగు టెన్న(డో. ౧౮౫

చ. అని పలవించుదాని(దను వారయ నెంతకడింది యోజ ది
ట్లును విడ దార యం చిటునటుం బొరలాడెడుదాని నింక న
న్గనినఖరాత్ము దూఱికొన(గా(బవియేమి దయుం దొ(లంగె(గా
నెనరుది నీలవేణి యని నెవ్వగవెల్లి మునుంగు పైదలిన్ ౧౮౬

---

*నించవె......ననల. × నివ్వాను ‡ పెనుపవాపుట- మూ. పెన(దువానుఖింపుటు నన వచ్చును. † మెలంగుచేల-

గీ. సకలభూషణలక్షణసంగమంబు, పీఁచనాడుచుఁ జూడ్కికి వింత యగుచు
లలితవైఖరి గనియునబ్రంబుగాఁగ, సదృశవస్తు నిబంధన సడలు దాని. ౧౮౭

చ. అనయము మారుఁ డేయుపువ్వుటమ్ముల నెమ్ములు గాఁడి వాడి నె
మ్మనమున వంతఁ జింతిలుచు మక్కువఁ జెక్కిటఁ జేయుఁజేర్చి నె
క్కొను (పెను)వేఁదురందు ననుఁగున్నవలారతనంబుఁ జూచి గ్ర
క్కున భయవిహ్వలాత్మ యయి క్రొమ్మెఱుఁగారు మిటారికత్తెలన్. ౧౮౮

ఉ. సందడి చెందకుండ నొకచాటున నుంచియు నీలవేణి తా
ముందుగఁ బోయి కౌఁగిటను ముద్దియఁ *జేర్చి ముఖాంబుజంబుపైఁ
జిందునునుంగురుల్ లతగఁ జేరిచి చెక్కిట నిచ్చలంబుగాఁ
బొందిన మేలు కేల్దిగిచి పొందుగ విందులు సింద నిట్లనన్. ౧౮౯

ఉ. అమ్మకచెల్ల చెల్వ క్షణమైన వయస్యలఁ బాయ వెన్నఁడై
నమ్మటి వారికన్నఁ దమి నాపయి నెక్కుడు గల్గుదాన వీ
విమ్మెయి నొంటి రాఁ దగునె యాకడుగోలవు నీకడింది చై
దమ్ము లిఁ కేమనందగుఁ బదమ్ములు పుప్పొడి కెట్టు లోర్చునే. ౧౯౦

ఉ. పల్లవసంగతి న్నెలఁగుపంచము లుండెడుచోటు మాటకే
యిల్లడ మైన బేరజము లీఁగెడుమాటు విషాళిపాటు లం
పిల్లెడితావు చూడఁగనె బెట్టు హరించెడిక్రొచ్చు హెచ్చి సొం
పిల్లెడునిక్క యక్క యిది భీతిల కిచ్చటి కేలవచ్చితే. ౧౯౧

క. నగువారి నెఱుఁగవైతివి, తగ వారడిపాలు సేయఁ దలఁచితి వయ్యో
మగువా యింతటి కట్టిడి, తెగు వాను మటంచు నెవరు దెలిపిరి తల్లీ! ౧౯౨

క. శయ మానుచుఁ జెక్కిట సం, శయ మానఁ బనేమికుసుమశరువలననయో
భయమా నవలా నీకు న,భయ మానలినాక్షుఁ డిచ్చుఁ బరమార్థముగన్.

చ. సకియ మరుండు నీదుకనుసన్నలవాఁ డటె యొక్కకుత్తుకై
పికము శుకమ్ము నీపలుకుఁ బేరిమి దాఁటఁగ లేదు నీదు న
డ్డి కనుగుణంబు నంచగమి; తీవి వసంతుఁ డలంతి నీవనీ
పకుఁ డటె సడ్డచేయుచు భవాదృశ కిట్టులు రాఁగ నష్టమే. ౧౯౪

క. మొదట ననంగుఁడు మదనుం, డదనున విరియంగఁ బాఱునట్టివి శరముల్
వదల వవి మృదులవిషమత, మదనువలన భీతి నీకు మది వలదమ్మా. ౧౯౫

* దెచ్చి.

ఉ. నీరపరాగదోషముల నీటుం దొలఁగఁగఁ దాఁ బయోరుహం
బీరుచిరంపుఁ గన్నులను నీ డనఁగూడక యుండుఁ దొల్తఁ ద
న్నీరజజాతికిం దపము నేఁడు ఫలించెఁ గదే కటాకటా
నీరపరాగము ల్గలిగి నీ టఱు నీకనుదోయి సాటిగన్ ౧౯౬

చ. చెలువరొ పూవుఁదేనె బలుచిత్తడి నైనను మాన కెప్పుడు
న్నలయుమ ముండుఁ బుప్పొడిని మారను నేగతి నోర్చెనమ్మ సం
కులమదబాభరప్రకరకుట్టన నైనఁ దొలంగ కెంతయుం
గలయఁగఁ బస్వు తేనెజడి*కారియ మారియ దాని నైఁచితే ౧౯౭

సీ. జలమున జీవించుజలజనాళంబులు దిమ్ముందగతులు సంధిల్లుచోటు
నతిరక్తముఖత సంతతసత్ఫలచ్ఛిద నడుకల్లరులు నబ్జాదనిక్క
కనుగొంపుగదురఁ జొక్కపు లేఁజిగుర్చొత్తిచి మనుపిసాసలు చెలఁగుచాయ
మలినచ్ఛదముఁ బూని మధుమాత్ర వాసన సొక్కుమత్తాళి పెంపెక్కువంక
యాటను మెలఁగంగఁ గటక టేమిటికి వచ్చి
తో ఘనమృణాలభుజకాండ యోసుబింబ
దశనవసన యోకిసలయతరుణచరణ
యోసురభిళాంగి నెమ్మది నోటలేక.

చ. మెలఁతరొ కృష్ణుపై మనసు మెత్తని దొంతకడింది యమ్యెనే
కలితమృదుత్వసంపదల గాదిలి చందురమామ యాదిగాఁ
గలసుకుమారవస్తువులఁ గా దను నిచ్చెలువంపు మేను నేఁ
జెల యిటువంటి బల్కటికి చేష్టలఁ బెట్టఁగఁ బట్టె నక్కటా. ౧౯౯

క. గురుశిక్షచే మహాగమ, గురుమర్మము గనియె మున్ను గురుకుచ యిపుడుం
బరికింపఁ గనియె మన్మథ, గురుశిక్ష మహాగమంపుగురుమర్మంబుల్ ౨౦౦

గీ. అతిఘనాగమసంబంధ మతివ కమరె
నతిఘనాగమసంబాధ మబలఁ గన్న
యినుఁడు చెందఁడొ చాయయు నెనయలేదొ
కారణగుణంబు కార్యంబు గనఁగరాదొ. ౨౦౧

గీ. కృష్ణునందు సరాగత గీలుకొన్న
యింతి కపరాగసాంగత్య మెట్లు పొసఁగు

---

*కారయు.

నెన్నఁగఁ బరాగ మెపుడు సహించునింతి
కిపుడు దాని సహించుట యెంతయరుదు. ౨౦౨

గీ. విమలి వర్ధ్యర్జితపదార్థవేత్రి నీవు, తండ్రిఁ బోలుచు మమ్ము సంతాపపడఁగఁ
జేయ నేటికిఁ దల్లియా ఛాయఁ బోలి, చల్లఁజేయవె మమ్ములఁ జంచలాక్షి.

వ. ఇట్లు పల్కుచు నాలోన. ౨౦౩

ఉ. అక్కట యెందునైన హరిణాక్షులు చక్కనివారిఁ గోరరో
మక్కువ వెఱింగి తండ్రి గరిమం బ్రియుఁ గూర్పఁగ వేరమింపరో
చక్కఁగఁ గూడి యిట్టిపలుజాడలబూమెలు చూచినారమా
యక్కరొ నీకుఁ గల్గెనని యాడెడు చేడెలఁ జూచి వారలన్. ౨౦౪

చ. కనలుచుఁ బల్కి పల్కు కసుగందని ముద్దులగుమ్మ యమ్మనీ
మనమునఁ గోరుకొన్న యలమాధవు నీధవుఁగా ఘటించు నీ
జనకుఁడు *నేఁడొతేపొ యతిసౌఖ్యము నొందెదు తెల్లవాఱినం
గనుఁగొనువారు మెత్తురు వగల్గొని తెంపున కిట్లు చొత్తురే. ౨౦౫

చ. పొలఁతిరొ యాఁడుచందమునఁ బుట్టినవారికి నెల్లఁ గోరికల్
గలయవె నీకె యన్నటులు గా దిఁక నేమని యంటివేని పైఁ
దొలఁకఁగ నీక కూర్మి మదిఁ దొట్టిన గుట్టుగ మట్టు సేయుచు
న్నెలఁగుపొలంతి యెన్నఁదగు మేటి నెలంతలలోనఁ బైదలీ. ౨౦౬

క. కన్నుల నీ కేటికిఁ దెలి, గన్నులచెలి కొన్నినాళ్లు గడవం దగవే
కన్నుల మూఁతం జేకొని, కన్నులవిల్తానిబారి గడచెదు పిదపన్. ౨౦౭

మ. అని సిగ్గెక్కఁగఁ బల్కినం దరుణి యయ్యబ్జాక్షికంఠంబున
న్ననుఁగేల్దమ్ములు గట్టిగాఁ బెనఁచి కన్నుంగోనఁ గ్రొవ్వేఁడినీ
ర్దొనఁక న్వాడినమోము దమ్మి చెలిముద్దుం జన్నుఁబూబంతులం
దను వొత్తిల్లఁగఁ జిక్కఁ జేర్చి ‡రహించిందం బల్కు మందంబుగన్. ౨౦౮

†ఉ. కాఁకలుమించు మేనగలకట్టిడితండ్రికిఁ బుట్టునాకు మై
కాఁకలుగాక (సౌఖ్యములు గల్గు) నె యక్కట తప్పనంటిఁగా
కాఁకల కోసమై కొఱఁతగాంచిన నోములు నోఁచునాకు బ
ల్గాఁకలు గాక యాజమున కాంచెనె కాఁకలు తత్తనూజయై. ౨౦౯

ఉ. సానలుపట్ట నోర్చు నినుచక్కని కూఁతురఁ (గాళియోరగా)
నూనవిషానలచ్ఛటల కోడని §యేటికి ముద్దుఁజెల్లెలన్

*నేడెరేపె ‡రక. మూ †చూ ౧౩౬వ పద్యముపోలిక. §యట్టికి- మూ.

హాసకి మూలమై జగతి నాడిక కోర్చినఁజేసితోడఁ గా
నేని భరింప నావశమె యిట్టి యయోగదవాగ్నికీలలన్. ౨౧౧

చ. ననుగనినట్టివారలకె నాపయిఁ గూర్మి యొకింతలేక య
వ్వనటఁ దోలఁగఁజేయుట యవాస్తవమై యిటు లుండుకోఁగని
ప్పని మది మీకుఁ బట్టదని పొల్పడి చెప్పఁగనేల యిద్ది మీ
కనభిమతంబ యేని రుచి*యబ్బునె గ్రక్కున నీదృశోక్తులన్. ౨౧౨

క. అటువంటితల్లిదండ్రుల, నిటువంటి యనుంగుఁజెలుల నే నందుటఁగా
యిటు లాప దెడసి కోరిక, చిటుకురు మనకుండ నమరి చెలువందితిఁగా.

ఉ నీలరుచు ల్దొలంకు సురనిమ్నగచెంగట దర్శచంద్రికన్
మేలగుదచ్చినాదముల మెచ్చుగ నప్రజకన్నమూకు లే
వేళ నుతుల్ ఘటింతు రతివేలమదీయమనోవ్యథాభిదా
తాలసతం జనించి యతిలాలితిఁ జెందెడు మీదుకీర్తులన్. ౨౧౩

సీ. కన్నవారికిఁ జెప్పి కరుణ వుట్టఁగఁజేసి తలఁపు చేకూర్పరే తల్లులార
మీరైన హరికి నామేనితాపముఁ దెల్పి యతని నిం దంపరే యమ్మలార
మున్నిట్టికార్యంబుఁ జెన్నుగా ఘటియించు చెలువల వినరటే మెలఁతలార
భాగ్యవంతుల కిలఁ బ్రాణదానము మించు పుణ్యంబుగలదటే పొలఁతులార
నే విశేషించి మీదాన నెలఁతలార, మనసు మీదెంతకటికియేసుగువలార
యనునయంబునఁ దీరునే వనితలార, తాళఁజాలను మీయాన తరుణులార!

సీ. వెతకింతకైనఁ దాళితి నయో నేఁజెల్ల నేనెంతకటికినే నీలవేణి
యాఁడుఁబుట్టుకఁ జెందినట్టి యింతులకెల్ల నీలాగు లేదటే నీలవేణి
యెటువంటిపని యైన నీడేర్పఁగల వని నెమ్మి నమ్మితి నిన్ను నీలవేణి
కూర్మిచే నుండెడు కొమ్మలలోఁ జాల నెనరుదానవుగదే నీలవేణి
నీదు నెన రెందుఁ బోయెనే నీలవేణి, నేర్పుచేఁ గార్య మీడేర్పు నీలవేణి
యేల యీవట్టిమాటలు నీలవేణి, తాళ హరియాన యిఁక నేను నీలవేణి.

ఉ. చక్కెరవిల్తుఁ డేయుసుమసాయకపంక్తిఁ దృపాభిమానముల్
గ్రక్కునఁబోకమున్నె చెలికత్తియ మొత్తము సేయఁ నారడిం
జిక్కఁగఁ †బల్కు లంగడికిఁ జేరకమున్న ప్రియంబుగాఁ బ్రియు
న్నక్కున గారవింపఁ గలయంతకు నోఁచితినంటె నెచ్చెలీ. ౨౧౪

*యబ్బదె †బల్కులంగడికి

సీ. మాధవాధరసుధామాధుర్యమునఁ దేలు వంశంబుజన్మంబు వడయనైతి
హరిభుజాంతరవాసనిరతి నింపార హారమణిస్వరూప మై యమరనైతి
యాదవమౌళిమోహాసితాపాంగకలాపంబు నై యేని యొప్పనైతిఁ
గమలామనోనాయకమనఃప్రియోద్దామమాధవినై యెట్లు మలయనైతి
నకట వీనిలో నేదైననొకటియైనఁ,బొంగు ను బ్రియాంగసంగమాభంగసుఖము
తపనసుతనై తిఁ దాపంబుఁ దలఁగనైతిఁ, జెలులు మీ చేతిరట్టు చేసలయనైతి.

క. వలపు పగవారికైన, న్వల దది యెటులన్న నట్టి వలపున మేనం
దాలఁచెడుఁ బ్రాణము లీగడె, నిలుపుట యేగండమయ్యె నిక్కము చెలువా.

గీ. ఒరులవెత యొరు లెఱుఁగ రౌ నుర్వి ననుట
నిజ మనుఁగుఁజెల్వ లే రవ్వ నెఱపఁజొచ్చి
రకట మదితాప మిటు మీను నరసి తెలియఁ
బడదు మోచ(వాఁడెఱుఁ)గుఁ గావటిభరమ్ము. ౨౧౯

చ. పతులను గోరు నెల్లరకుఁ *బాటులివే యయినట్టులైన నీ
సతులు చెలంగి నన్ను నెకసక్కెము లాడుదు రే యిదంత నా
కత యగుఁబోలు నె ట్లయినఁ గానిము ప్రాణము లిప్డు మేన ను
న్నతఱిఁ గదా యిఁకెవ్వరు ననంగల యాడిక లబ్జగోచనా. ౨౨౦

గీ. ఔర యప్రస్తుతప్రశంసాన్వితంబు, పల్కునను వ్యాజనిందానిబద్ధసూక్తి
లలితసంగతభావ నేర్పాలయనన్ను, మీను నవ్వుట యెఱుఁగనె మెలఁతలార

గీ. వనిత యర్థాంతరన్యాస మొనరు నెట్లు, మదికి నిరపేక్షవస్తుసమర్థనమున
మదికి నింపగుఁ గాదె సామాన్యఘటిత, భవ్యవస్తువిశేషసంబంధ మమర.

సీ. కలదన్నఁ గలవానిఁ గలిమిచేడియతేనిఁ గరమున సుడివాలు గలుగువానిఁ
గడలినుండెడువానిఁ గరిఁగాచువగవానిఁ గరుణసిల్కెడుచూపు గాంచువానిఁ
గలికినవ్వులవానిఁ గౌస్తుభద్యుతివానిఁ గనఁగ నశక్యమా కతలవానిఁ
గనకంపురుచు లీనఁగలపచ్చడమువానిఁ గలుగుకాలంబెల్లఁ గలుగువానిఁ
గన్నెప్రేతలవయసులు గొన్నవానిఁ, గన్నుయింతయు నవలీలఁ గన్నవానిఁ
గన్నులను†మంచుసెకమించుగన్నవాని, గాంతుగా నోఁచునకాంత కాంత కాంత

చ. అలదమయంతిఁ (బోలె) నను నంచితపుణ్యనోనర్పు మన్నలుం
దలఁపుము మాధవాప్రకృతతాకథనస్ఫుటభాగ్యగా నహో

*పాటియిదే †మించు

విలసితయానమాత్రమున విస్మృతి నొందకు మంచకైవడిన్
వెలయుము తత్కృశోపకృతి వేగనొనర్చి క్రియాసరూపతన్. ౨౨౪

వ. అని తరణితనయాతరణి యయోగశిఖిశిఖారణి యై పలుక నప్పలుకులు (ములుకులు) వోలె మదికి నులుకుచిలుక నచ్చిలుకలకొలికి యక్కలికికి ధైర్యంబు గుదుర నెనరు గదురం దియ్యందనంబు ముదుర నిట్లనియె. ౨౨౫

సీ. పంచత్వమే కొను బాణము ల్గాంచిన యతనుండు నిన్నేమి యనంగలండు
*ఘనవైరమున మందగతిం బూని వెల్లనా రాయంచగమి యేమిసేయంగలదు
మధుసేవనంబున మాట వ్రాను పికాళివలనిభయం బేమి వచ్చు నీకు
మధుపత్వమున భూరిమాలిన్యగుణవృత్తి దేయభృంగములు నీతెరువురావు
బహుళపక్షవిరోధి యా పంకజారి, జడత గుణగంధమాత్రంబు వడయుగాలి
వెక్కసపుమాటలాడుచుం జిక్కుం జిలుక, యంతమాత్రంబునీకేలవంతతల్లి.

గీ. చెట్టు చెట్టున కొకకొన్ని చుట్టుకుండుం
జెలమ చెలమకు నొకకొన్ని సేకుచుండు
మదనుసేనలు నీవంటిమానవతుల
ధైర్యకంచుక మగలింపం దలంచునెట్లు. ౨౨౬

మ. వెడతూపుంగమి నూలుపోంగునను శీవింగట్టుదుం దుంటవిల్
గడికండ ల్పడ గానుగాడి రసముం గావింతు మీనాంకమున్
మడువంటం బడంద్రోచి గాలములం గ్రుమ్మంజేసి కందర్పునిం
బడంతీ దుర్బలుం జేసి పుచ్చెద భయోత్పాతంబు నీకేటికిన్. ౨౨౭

వ. అని యాలిడిలం బలికిన నప్పలుకులయెడ ననాదరంబు చేసి వెడనవ్వు నవ్వి యవ్వీరింబోండి నీలవేణి కిట్లనియె. ౨౨౮

చ. కలికిరో ప్రోడచేడియవు గాన నెపం బిడి యోట దీరంగాం
బలికితి వింతె నీకు మఱుమాట వచింపంగం జాలం గంతుపూ
ములుకుల మున్నె నాయెడలు మోహము దాంకి తొలంగుం బ్రాణముల్
బలువగ నిల్పి తింతవడిం బట్టంగలే నింక నిక్క మోచెలీ. ౨౩౦

ఉ. కన్నులు మూసినప్డు పొడకట్టిన (నాథునిం) గౌంగిలీరయం
చున్నదువంగ నోరెగువం జూడంగ†నీ దపు డేడనుండియో

*ఘనవైభవమున- †నీథవుడే

పన్నుచు వచ్చు నాదుప్రతిబంధము వీడయు నంతలోనె మే
నున్నునుచుం జలించును గనుంగవ విప్పఁగ మాయ (మా) సఖీ. ౨౩౧

మత్తకోకిల. నీవు నాయెడఁ గూర్మి బోటివి నెమ్మి నాపయిఁ గల్గినం
బూవుఁబోఁడిరొ నామకోరికఁ బొల్చు నొక్కరహస్యమే
చూవె నీమది నెంతలే దని చూడ కప్పని వేగమే
చేవ దప్పక తీర్చ దేనియుఁ జెప్పెద న్వీను తత్క్రియన్. ౨౩౨

వ. అది యే మని యంటివేని. ౨౩౩

శా. సాక్షాన్మాధవగాత్రసంగతికి నోఁచం గావునన్ దీని క
జ్జాక్షుం గస్తురివన్నె జృంభితసువర్ణాంభోజపత్రంబుపై
నక్షీణస్థితి వ్రాసి నన్ను నదదీయాంచన్మహాహారస
ద్వక్షోమధ్యమపీఠి రూఢిగ లిఖింపం జూచి యైనం జెలీ. ౨౩౪

క. బిత్తరి చిత్తములోపలి, యుత్తల మొకకొంతయైన నుడిపెద నిటుగాఁ
జిత్తము నిలుపంగదవే, యుత్తమసుకృతంబు నీకు నొనరు నటంచున్. ౨౩౫

చ. పలికి గళన్మరందరసబంధురగంధరసాంధబంభరా
కలితరవంబులం బ్రసవకమ్రవినమ్రరసామ్రతామ్రకో
మలనవపల్లవగ్రసనమంజుకషాయితకంఠ కాకలీ
కలకలకంఠనాదములఁ గ్రిక్కిరి తటాలున నుక్కిరి యుక్కిరియున్. ౨౩౬

వ. అప్పు డప్పల్లవపాణి కపటగోపికాపల్లవాయల్లక మెల్లం...దురంతసంతాపంబున నెంతయు నొల్లంబోయిన నీలవేశి తోడి నీలవేణులం గూడి కటకటంబడి చింతించి యీయింతికి సంతాపంబు బలవంతం (బలంతుల) నంతంబుఁ జెంద నేర దీయెడఁ గొంతకొంత శాంతింపఁ బొంద శిశిరోపచారంబులు పచరింపం దగు ననినఁ దత్సహితలై తత్సహితలు తత్క్రియాయత్తచిత్తలై రయ్యవసరంబున. ౨౩౭

—కాళిందికిఁ జెలులు శిశిరోపచారములు చేయుట—

ఉ. తావుల మోక*మావిగమితావుల గొజ్జగనీరుయంత్రముల్
క్రేవలఁ జిల్కఁగాఁ జిగురు †గేదఁగిపూదడిగట్టి వట్టివేర్
పై వటిలారు చెంగలువపందిరి చెందొవరేకనంటి క్రొ
మ్మోవులచందువాపాగడమొగ్గల నిగ్గులచప్పరంబులోన్ ౨౩౮

*మామిగమి †గేదడిపూదడి

సుగంధి. కప్పురంపుఁదిప్ప నొప్పఁ గమ్మపైఁడిశయ్యమే
ల్పుప్పొడి న్రచించినట్టి పువ్వుసెజ్జమీఁదికిన్
అప్పడంతిఁ దెచ్చి, తెచ్చి రంబుజాక్షు లందఱుం
జెప్పరాని వేగ మూని శీతలించు వస్తువ్రల్. ౨౩౯

ఉ. సారసచందనైణమదసంకుమదాగురుకేసరాళిక
ర్పూరపరాగకుంకుమసముజ్జ్వలపల్లవహల్లకాచ్ఛక
హ్లారతుషారనీరబిసహారసమంజసపుష్పమంజరీ
వారము లాదిగాఁ గొనుచు వచ్చి కరం బరువారు నేర్పునన్. ౨౪౦

చ. మలయజకర్దమంబొడల మాటికి కలంది మృణాలవల్లరీ
వలయచయంబు లంఘ్రులను బాహువులం గదియించి వేసలి
న్నలయఁగఁ దెల్లదమ్మి యిడి పెల్లుగఁ గస్తురి కంధరంబునం
గలయఁగఁ బూసి యింతి శిరక్రైవడిఁ జేసి రనంగభీతికిన్. ౨౪౧

చ. మృగమదచర్చ యంతటను మేన నలంది పరాగరాగసౌ
భగకదళీదళంబుఁ గటిపై నిడి చెందొవపువ్వుటెత్తుఁ బొ
ల్పుగ నెదనుంచినప్డు సతి వొల్చె ననారతశౌరిభక్తియో
గగురునిజాంతరంగ మగుఁగానఁ దదాకృతి దాల్చెనో యనన్. ౨౪౨

ఉ. అంగజుఁ డంగనాఘనహృదంతరకర్పరసీమ స్నేహము
బ్బంగి నభంగురం బగుచు భాసిలఁగా దశపై దశాంతరం
బుం గదియించి త్రోవఁ బరిపూర్ణతఁ గాంచి యయోగదీప మే
చం గడు స్రుక్కుచుం గిసలసంఘటితవ్యజనానిలంబునన్. ౨౪౩

సీ. పదములఁ జిగురాకు లొదవించి జంఘల స్మరతూణతిలకము ల్మురువుకొల్పి
తొడల నరంటిద వ్వడరించి సొబగారుకటిపైఁ బరాగసైకతము నించి
నడుమఁ బుష్కరభంగి దొడరించి యానన జోకగాఁ గస్తూరిరేక దీర్చి
చన్నుల గుచ్ఛము ల్సవరించి నెమ్మేనఁ జందనం బలఁది భుజంబుల బిస
కాండమిడి చెక్కులను జంద్రఖండములఁది, వేణిశైవాలమునఁ గూర్చి వెలఁదియంగ
సామ్యసదసత్పరీక్షావిచారణ బలెఁ, జెల్వ లీరీతిఁ జేసిరి శిశిరవిధులు.

చ. ఎడపక యింతు లెల్లఁ గదియించినపల్లవసూనగుచ్ఛముల్
తొడరి వియోగవహ్నిసెక దొట్టఁగ *జివ్వన నీరుదీసి యె

* జత్వ

కుక్కుడు గమలంగ నప్పు డలకోమలిగాత్రము వాల్చె నామరుం
డదరుచు దోహదక్రియకునై †రవఃశించిన లేఁతతీవనాన్. ౨౮౯

సీ. ఉరుతాపమీలద్దృగుత్పలంబుల మిత్రకరమార్జనక్రియఁ గఱపరాదు
వగఁ బొగల్లొని మంట లెగయుడెందంబునఁ జంపకస్నేహంబు సలుపరాదు
కన్నీటివఱదలు గ్రమ్ము చన్నిట్టల ఘనసారజలధార లునుపరాదు
నిట్టూర్పువడగాలిఁ బట్టొందు మైఁడీఁగ సల వహ్నిశిఖ నిల్పఁదలఁపరాదు
చండసుమకాండతేజఃప్రచండకిరణ, దండవిభవ
మోహబహుళాంధకారంబుముంచిజాఱి, మృగమనంబునఁదిలకమర్పింపరాదు

గీ. అతనుతాపంబు హరియింప నంగములను, జెలులు సేర్చినబహువిధశీతలములు
నతనుతాపంబు హరియించెనంగవితతి, నతనుతాపంబుహరియింపవబ్బురంబు

గీ. జడములగుటనుసంతాపశాంతిసేయు, నంచుఁ జెలులేలయిడిరిసుమాదికములు
జడతఁ గాంచినద్రవ్యము ల్జగతినియతి, గలవు సేయఁగఁ దన్మహత్కార్యమెట్లు

క. తనులతఁ బల్లవసుమములు, ఘనతం గొనునేని యతనుఘనశిఖ యేచెం
దనులతతాపం బడఁచునె, ఘనములు నవియెన్ని కృష్ణఘనమే చిక్కన్.

క. ఈవిధమున నేర్పొప్పఁగ, వారిరి శిశిరోపవిధులు వర్తించి యొకిం
తా వెలఁదిఁ దెలిపి నగరికి, వేవేగం దోడి తెచ్చి వెలఁదులు ప్రీతిన్.

గీ. పసిఁడియుప్పరిగ నునుబూఁబాన్పుమీఁద
సకియ నిరవొందనునిచి హెచ్చరికమిగులఁ
గలితపూర్వకథాప్రసంగంబుచేతఁ
బ్రొద్దు గడపుచు నుండిరి ముద్దుచేసి.

౦. మాయాసహాయసీతా, జాయానిరపాయభవ్యసాకేతపురా
ధేయ మునిగేయ జలద, చ్ఛాయలసత్కాయ సకలజగదున్నేయా. ౨౯౦

గద్యము. ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాంతఃకరణపోలూరి మాధవయజ్వసముజ్జ్వలత్కృపోక్షితకటాక్షాసాదిత పాండిత్యాభరణ ప్రభంజనవంశాబ్ధిరాకాశశాంక నిరంతరారాధితవిచక్షణశశాంక అభినవ నన్నయభట్టారకాహోబలపత్యాహ్వయకవి మహోపాధ్యాయ భట్టారక ప్రణీతంబైనకాళిందీకన్యాపరిణయంబనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

---

†సకలించిన

శ్రీ ర స్తు.

కాళిందీకన్యాపరిణయము.

తృతీయాశ్వాసము.

క. శ్రీరాజమహాళిహృదయ, స్ఫారాంబుజచంచరీక ప్రణమజ్జనతా
ఘోరాఘతిమిరదినకర, తారావల్లభవిరామ దశరథరామా. ౧

వ. మహాత్మా దివ్యచిత్తంబున నవధరింపుము. ౨

—॥ సూర్యాస్తమయవర్ణనము. ॥—

క. అంతట నంతటి నెచ్చెలి, యంతర మగలంగఁ గూఁతునలమట గనుచుం
గాంతి దొలంగుచు వ్రాలెను, జింత ననం దనదు కాంతి చెదరఁగ వ్రాలెన్

గీ. వారుణీసేవతినమదుర్వార*మహిమ, ముంతకంతకుఁ దఱుగనోయ్యన వెనుకకు
మేను†నొగులంగ నప్పుడు భానుమంతు, డధిక(దీన)స్వరూపంబు నధిగమించె.

సీ. అనురక్తమండలుండగుచుఁ బూర్వాగమ మూని ప్రబోధ మిం పొప్పఁజేసి
సర్వవర్ణాశ్రమాచారము ల్నడిపించి తా సత్పథంబునఁ దనరి నిలిచి
నలుదిక్కులను గరంబుల(చేత) నలరారి చక్రసద్విజవృత్తి చక్కనునిచి
కుముదంబులకుఁ బొంగు గ్రుంగునట్లుమెలంగి పద్మిని కామోదపటిమ గలపి
కాలగతి వయసుడించినఁగడఁకదక్కి, శాంతిగైకొనియుపరాగమాంతమంది
వసువు శుచికిచ్చి పరరక్తభావుఁడగుచు, వఱలునానందవారిధి వ్రాలెనినుఁడు.

గీ. ప్రాచి పశ్చిమదిశ యుఁ జేపట్టి యీఁడు, బంతిగాఁ దత్కరచ్ఛవిపట్టెసూర్యుఁ
గానిచో నెద్దికత మన్యకాల మెడయు, నరుణిమచ్ఛట సంజలఁబరఁగుచుండ.

గీ. చండమార్తాండరోచిరఖండవహ్ని, కీల నొతయుఁ గ్రాఁగినఁ జాలఁజాల
నరుణిమభజించె నాజరతాతపమున, దండినెఱుపెక్కె బ్రహ్మాండభాండమెల్ల

క. కొండలకు మేలుబంగరు, కొండలరాయనికి మైత్రి గొనకొనఁ జివురుల్
మొండుకొనుమావులకు దరు,షండములకు నట్టి మెడఁగ చాకచి యమరెన్.

మ. తను లోకంబులు లోకబాంధవుఁ డనం దాఁగర్మసాక్షిత్వముం
గొను చత్యున్నతిఁ గాంచి కాలగతిచేఁ గుంభీభవత్తేజుఁ డై
చని యవ్వారుణిసేవ గైకొనియె నుష్ణప్రాంశుఁ డట్లాటచేఁ
గనియెన్ ఘోరగభీరవార్ధిపతనాకారోరుపాతిత్యమున్. ౯

* వఱిజ. †నొగయఁగ.

సీ. సకలజగచ్చరజంతుసంతానసంతతనేత్రదృష్టిసంతతులతోడఁ
జక్రాంగదాంపత్యసరసాభిలాషసంఘటనైకహేతుభాగ్యంబుతోడఁ
దనుధారణక్రియాధావదుచ్చావచపశుభృద్వ్యాప్తిభరముతోడఁ
బద్మినీముఖపద్మభవ్యతరామోదకారణాదృష్టవైఖరులతోడ
నస్తమించెను జలరాశి నతిరయమున, వనధిజల మెల్ల నధికపావనతఁ జెంద
దాలుతనుడి వెతునుడుపులఁ గడలుకొనెను, బెడఁగుఁ బోఁడిమి గైకొన్న పెద్దవేల్పు

గీ. అక్షిగతురీతి జనులుదన్నక్షిగతుగఁ, జలుపనైరరి పితృప్రసూసంగియనుచుఁ
గలుషమడివోవఁగడిగికోవలయుననియొ, వనజమిత్త్రుండు వేగంబ వనధిమునిఁగె

సీ. ఇనపాతకృతమైనఘనవివరంబునఁ బైకెక్కు బాడబప్రభ యనంగ
జలములోనుండి యబ్బలుత్రోవ మీఁదికిఁ బొంగు లేఁబవడంపుఁ గెంపనంగఁ
గాలుండు జక్కవకవ మది నేర్చఁగఁ జింతించి పొడమించు చిచ్చనంగఁ
గుముదిని నిద్ర పైకొనకుండ నపరాశ వెలయించు దీపంపు వెలుఁగనంగ
నపుడుసూర్యుండుహారిపకాటనతనితోడఁ, గొంతదవ్వేగియతఁడబ్ధిఁ గ్రుంకిపోవఁ
దీరమున నిల్చిగరుడని తేటయనఁగ, నింపుదళుకొత్తె సాంధ్యరాగంపుసొంపు.

చ. అరయఁగ సర్వమిత్త్రుఁడగునట్టి యినుండరుగంగ నింక మా
కిరవులు సేరి సద్దడఁగి యేపటి యుండెడివేళయే నిశా
చరుఁ డధికారి తాదృశులె సాఖ్యము గాంతు రటంచు సంకుల
స్వరములు సేయుచు న్విహగజాలము సేరెఁ గులాయసీమలన్. ౧౩

ఉ. తారలఁ బెండ్లియాడఁ బ్రమదంబున రాజు దేర నింపు సొం
పార నభోరమారమణి యాకసపుంబలువేదిమీఁద వి
స్తారముగాఁగఁ గల్పసుమజాలము నించెను నా నభంబునం
దారక లుల్లసిల్లెఁ గలితద్యుతు లెల్లెడఁ బర్వుచుండఁగన్. ౧౪

క. చండాతపతప్తదిశా, శుండాలము లుదధిఁ గ్రుంకి శుంభచ్ఛుండా
దండములఁ బైకిఁ జిమ్మఁగ, నిండెడు శీకరము లనఁగ నెఱసెం దారల్.

చ. పగ లొనరించు చక్రకరభావము గైకొని మమ్ము నేఁచుచుం
దగు లయినట్టి పంకజవితానము నేఁడు నినుండు వోయె నె
వ్వగ మది మాకు మానె ననివారణ శీతకరుండు రాజు దా
నొగిఁ జనుదెంచు నంచుఁ జెలువొందెను మిన్నునఁ దారకాప్రజల్. ౧౬

గీ. పుట్టినప్పుడుసుత పఙ లుప్పని కువల, యంబు(నేఁచెడు)నినుఁ డేగినట్టి కాని
గొనములకుమాఱున్గైకొన్నకొమరురాజు,వచ్చుననితారకాప్రజవఱలెఁజదల.

సీ. రాణ సకృత్ప్రజారాతులు గడిదేఱ ద్విజవృత్తు లెల్లను దెంపువాఱ
జారచోరస్ఫూర్తి చాల విజృంభింప సరసులసౌఖ్యవైఖరి కృశింప
వరధర్మవిజ్ఞానవార్తలు సడలంగ నన్నృతాభిసంధి చయ్యన మెలంగఁ
గుముదంబుల మెలంగుకొంకు శంకను జెందఁ బరఁగి ప్రదోషంబుపటిమనంద
నంజనాచలరోచిర్నవాభ్రకాంతి, భంజన మొనర్చు చాయ లపారములుగ
నంధకారమహాకలి యావరించె, నఖిలదిశల నరాజకంబైనయపుడు. ౧౮

ఉ. వేలుపుటేఁడు నామఱుఁగు వేకొని యాత్మవధూటిఁ జెంద న
జ్జాలి నసూయ పుట్టఁగ విచారము సేయ కభావమంచు న
న్నోలి రచించె గౌతముఁ డహో యిదె రూపము నాబలంబు లో
క్షాళి గనుంగొనన్వలయు నన్నగతిం బలసెం దమశ్ఛటల్. ౧౯

సీ. తా నొకబలియుఁడే తరణి లోకాలోకగిరిదుర్గమునఁ బడి కరము లన్ని
గలిగియు నావలెఁ గడవఁగా శక్తుఁడో యెట్టులో నారాక యెఱిఁగి నీళ్ళఁ
బడెఁ గాక పట్టనో భవ్యసున్నామగంధమున నతను బట్టఁ దమము శక్తి
గాంచెను నారాక గననియచ్చోటనె తనకాఁకలును దాను బనికివచ్చు
నంటరానివానియందుఁ దా వసువెల్ల, దాఁచి పోయెఁ గాన దక్కెఁ దనకు
ననుచు వేగ వచ్చె నన బలునీలిమ, గప్పికొనఁగ నిరులు గప్పికొనియె.

సీ. నే ననిర్వచనీయనిజరూప మగు చనాదిత మెలంగుచుఁ దత్త్వధీ నడంచి
వెలయు నవిద్యనై మెలఁగెద మచ్ఛబలతఁ గాంచియే యాత్మబ్రహ్మ మయ్యె
నటుగాన నాయందు నమరు కారణలక్షణం బతివ్యాప్తిదుష్టంబు గాదు
బ్రహ్మవిద్య యెటంచు బలవత్ప్రమాణంబు మఱి గుహాశయత బ్రహ్మంబు నేన
యఖిలమునునాదురూపంబుననుసరించి,నిలుచునో లేదొ చూడుఁడీనిఖిలజనము
లనెడివైఖరిరోదసు లాక్రమించి, యంధతమసంబువఱఁగెభయంబువెఱుఁగ.

క. ఔర తమోబల మయ్యెడ, నేరీతి వచింప శక్య మేరికి నైసర్గ
ధారాళతరవివేకవి, హారులకును వస్తు వరయు టసదై తోఁచెన్. ౨౨

గీ. చంద్రతారావివాహంబు సమయ మనుచుఁ, గాలకజ్జలకారుఁ డఖండపద్మ
జాండమంజుకరండంబునిండుకొనఁగ,నునుచుకాటుకయనను ఘనతమంబు.

ఉ. వేళ యెఱింగి సూర్యుపయి వేళము వచ్చుగుహాంతరాళధా
రాళతమంబువెంట గ్రహరాజహతవ్యతు లౌట వచ్చి య

వ్వేళ నినుండు పోవుటకు వేదనఁ గుందుచునుండఁజ్యోతులో
నా లలిమించుఁ గప్పు పయి నల్వుగ నొప్ప గృహప్రదీపముల్. ౭౪

క. వడి నినుఁడు చనఁగ వెంబడిఁ, బడిచనఁదడఁబడుచుఁజక్కి బలునిరులుగొనన్
వడి యుడిగి యచ్చటచ్చటఁ, బడియుండెడురక్కు లనఁగ భాసిలుదివియల్

చ తలఁపఁగ శబ్దమాత్రవిదితం బగుచున్ గుణమాత్రహీనతన్
మెలఁగుచు నప్రతీతగతి మేదురసంశయవృత్తి నందుచున్
బలునసృతంబు వాదములప ట్టగుచుం గరుణాప్రయత్నముం
దలకొని కుప్రబంధమతిఁ దార్కొని యుండెను లోక మత్తఱిన్. ౭౬

ఉ. రాజవియోగవేదనఁ గరంబుఁ గృశించి తమంబుఁ గాంచి ప్రా
గ్రాజనిభాస్య రాణసెడరాఁ జనుదెంచును వేగ మంచు వే
శాజలజాక్షి దెల్ప నతిలాలసమూన........దన్ముఖాం
భోజము నవ్వుపూనె ననఁ బొల్పెనఁగెం దొలితెల్వ ప్రాగ్దిశన్. ౭౭

చ. విరహిజనంబు నేఁచ నతివేగమ వచ్చు ననంగవీరుభా
సురతరకేతకీశరముసొంపున రేక, తదర్ధచంద్రసుం
దరవిశిఖంబునా సగము, తజ్జయకారణచక్రమో యనన్
సురుచిరబింబము న్వరుసఁ జూడఁగ నొప్పెను బ్రాక్కకుప్పునన్. ౭౮

—♦ చంద్రోదయవర్ణన ♦—

క. అలప్రాచి కుంకుమచ్ఛవి, నలరెడుమోమునను నీల మగుమృగనాభిం
దిలకము దిద్దె ననంగాఁ, గలువలచెలి కెంపుమేనఁ గప్పపు డొప్పెన్. ౭౯

సీ. విరహిజనంబుల వేఁగింప మారుండు తెలివిఁ బెట్టిన గండదీప మనఁగఁ
గమలచక్రము లేర్పఁగడలితోఁబొడముచు హెచ్చిసొచ్చెడువింతచిచ్చనంగఁ
గుముదినిపాలింటి కొమరారు పూర్వంపు బలుతరంపుఁదపంపు ఫలమనంగఁ
గలశాబ్ధి వెడలి వెన్నెలపుల్గునిసుపులం బోషించు నును వెన్నముద్ద యనఁగ
విరహిమోహాకకర కాండవిసరమండి, *తస్మరైక్షవవృక్షకోదండ మనఁగ
దండిరుచులనజాండంబునిండుకొనఁగఁ, బండువగవచ్చెనైందవమండలంబు.

చ. †నలువఁటి యంధకారవసనంబు ముసుంగిడి యున్నయద్దిశా
లలనలమేనఁ గప్పు శిథిలంబుగఁ జేయుచుఁ గప్పురంబుఁ దా

* తస్మరైక్షవవృక్ష † నలుదరి—మూ.

లలితకరంబుల న్ననిచె లాలితి మీఱ నన న్నిజచ్ఛవుల్
నలుదెసల న్మెలంగ నలినంబులసూఁడు వెలింగెఁ బొంగుచున్. ౩౧

చ. సరసులు స్రుక్కఁ జక్రములు సంగతి దక్క వియోగమానసం
బరుదుగఁ బొక్కఁ గల్వగమి కందము లెక్కఁ జకోరపాళికల్
శరబడి వొక్క ఘూకములసంస్మృతి నిక్క ధరాళి నూష్మము
ల్పరువడిఁ జిక్కఁ జుక్కఁ గనుపట్టెను రిక్కలతేఁడు గ్రక్కునన్. ౩౨

సీ. సురలయాఁకటిచిచ్చు పొఱగార్చు మేఘంబు పాంథులపాలింటిప్రళయవహ్ని
జారమలిమ్లుచోచ్చాటనమంత్రంబు హతదృష్టిపేచకేద్ధాంజనంబు
కుముదిని నేదెఱు కులదేవతామణి యురుచక్రసంతాపహుతభుగరణి
సరసజీవంజీవసంజీవనౌషధి తాపదరిద్రతాదానకర్త
తండ్రి నుబ్బించునందంపుదాఁపురంబు, పొసఁగు తమ్ములబడలికపుట్టినిల్లు
కళలు నాఱుపదింటికిఁ గాణయాచి, చెలఁగుఁ జుక్కల తెరువున సితమరీచి.

చ. హరునకు సొమ్ము కమ్ము జలజాకరపాళికిఁ జక్రవాకసం
సరణము కీడు దోడు జలజంబులసామికిఁ గైరవాటవీ
స్ఫురణము పొందు విందు సురభుక్తి(కి) భవ్యచకోరపారణా
చరణము పొంగు రంగు గని చాల వెలింగెను నింగి చెంగటన్. ౩౪

సీ. కలశపాథోరాశిగర్భసంజాతంబు ప్రాగ్దిశావసథవిభ్రాజితంబు
విమలనిజద్యోతవిశదీకృతాశంబు నభ్రంలిహాదభ్రవిభ్రమంబుఁ
గౌశికసంచారకార్యధౌరేయంబు నురుకరోద్ధూతపద్మోదయంబు
బహుళద్విజాళిసంభరణప్రవీణంబు నుపకంఠతారాళియోజితంబు
శివి నొరబడ్డ శశభృద్దైరావణంబు, రుచిరతారకమార్గసగోచరంబు
భవ్యనక్షత్రవీచికాబంధురంబు, సంకుసకసద్గ్రహగ్రాహసంకులంబు. (?)౩౫

గీ. క్షీరజలరాశిదీప్తిసం(జీ)వనంబు, పంకరుహకాండఖండనపండితంబు
పక్షయుగధారి తారకావర్తచారి, రాజిలుచునుండె నవ్వేళ రాజహంస.

క. చెన్నారుచుండె వెన్నెల, మిన్నా వెన్నెలల తేట మించియొసఁగఁగా
నన్నలినజాండ మొప్పెను, సన్నపుఁ దెలికప్పురంపుసంపుటముక్రియన్.

క. చందురునివంటిబిడ్డని, పొం దెడయఁగలేక పాలమున్నీ రరుదే
నిం దెల్లఁ బాలు నిండెన, నం దగె లోకమునఁ గుముదనాథాంశుచుల్.

సీ. కలువలగములచొక్కపువాసనలతోడఁ గమలసంకోచంబు ఘనతగాంచె
వెన్నెలపులుఁగులచెన్నుఁదనంబులోఁ జక్రాంగఖేదంబు చాల మించెఁ
జంద్రకాంతోపలస్రవదచ్ఛవారితో విరహినేత్రాంబువు ల్విస్తరించెఁ
గాకారిముఖజంతులోకాభయంబుతో జారులమది భీతి సందడించెఁ
బుడమిచెలి మేనఁబుట్టిన భూరితాప, భరముతో నంధకారంబు పఱవఁజొచ్చె
వలులనెఱతావు సద్గుణావలులప్రోవు, నీరజంబులదాయ వెన్నెలలు గాయ.

క. లోకాలోకాంతరమున, భీకరమై యుండుతమము బెదరి గిరిగుహా
కోకహృదంతరసీములఁ, గా కెక్కడఁ బాటి యుండఁగల దీవేళన్. ౮౦

క. చలివెలుఁగుచాయ తమముం, గలయన్ హరియించు ననుట గాదబ్రము కో
కులహృదయము నిది చిత్రము, తలఁపఁ దమోమయముగాఁగఁ దన్రుచి చేసెన్.

చ. అడరి తమంబు సర్వజగదాత్మకవస్తువు గ్రస్యుచుండఁగా
నడఁచెను గోవిలాసముల నత్తమ మంతయు వస్తుదృష్టి చే
పడఁగ నొనర్చె సద్వితతి భవ్యముదంబుధి నోలలార్చెఁ దా
నెడయఁ డుదారవిష్ణుపద మీద్విజరాజు మహోన్నతిన్ దనరంగన్. ౮౧

గీ. తలఁప నబ్బుర మీకళాధరునిగోవి, లాసమాధుర్యమహిమంబులబ్ధవర్ణ [గ
హృదయములుతత్ప్రసక్తిగా నెటులుకరఁగ, కుండఁదెలిజాలుగరఁగుటకొప్పికొనఁ

సీ. నిజగోవిలాససన్నిహితనానాపదార్థప్రపంచంబున దీప్ర మగుగు
మాధుర్యము ప్రసాదమహిమతో నెనయంగమిగులనర్థవ్యక్తి మెఱుపు గొనఁగ
నస్మృతవాగాదిదోషాత్మకతిమిరంబు దూరింప వస్త్వలంకారరసము
లలరారఁ జిత్రబంధాదివిశేషము ల్వెలుఁగ శుచిరసాస్వాదరసిక
వరకవులు మెచ్చినవరసాస్వాదమందఁ, గుకవిబృందంబు తన్మహాప్రకటమహిమఁ
జూడఁ జాలక స్రుక్కఁగ జోడులేని, లాలితి వెలుఁగె మేటి కళాధరుండు. ౮౨

చ. ...మొక్కఁ డేప్రబలునొందుగుణంబు గనంగలేక వి
స్ఫురణము దక్క లోకమున శోభిలఁజేసె గుణవ్యవస్థ దా
విరహిజనాంతరంగములఁ బెందమముం గుముదంబులందు ని
బ్బరపురజంబుగాకరి..........గిరిసత్త్వము న్బుచున్. ౮౩

క. వెన్నెలరాయుని వెన్నెల, వెన్నలపైఁ బర్వ గిరులు వృక్షము లెల్లన్
వెన్నెలజిగి గిరితరువుల, యన్నలుఁ దమ్ములు ననంగ నలరెన్ ధాత్రిన్.

మ. తొలుపక్షంబునఁ దారకల్ విరళతం దు...........తంతకుం
జలిని గ్గెక్కుడుచాయఁ జేకొన మదిన్ సంధిల్లె నిత్తెల్వి తా
రలు మేటుల్ మగఁ డేగుదేరఁ బరమార్ధ్రింబై నభావంబునం
జెలువొప్ప న్నెదురేగి *తత్తనువు నాశ్లేషించె నంతేనియున్. ౪౮
గీ. మృదులశీతలకరముల.....చుఁజేసి,కువలయానంద మొనరించెఁ గూర్మిరాజు
కువలయానంద మొనరింపఁగోరు హాఁడె, రాజనుచు నెన్నుదురుబుధరాజులెల్ల
చ. ఇనుఁడు చనంగ సందుగొని హెచ్చినరక్తత నైంద్రిఁ జెంది య
...నిన్ని శాచరుఁ డొయూరమునం గర మంది నన్ను న
య్యనునిపతివ్రతం జెనక నేపునఁ జేరెడు వీనిఁ జూచు టే
పని యని పద్మినీరమణి పద్మముఖంబును వాంచె గ్రక్కునన్. ౪౯
చ. సరసి తుషారశ్శీకరసంగతరశ్శితుపారశీకరో
త్కరఘనబాష్పపూరములు గ్రమ్మఁగఁ దామరమోము వంచి యుం
తరతరులీనభృంగచయతారనినాదము లుప్పతిల్లఁగాఁ
బురణ దొలంగి జక్కవలు పొంగక పొక్కఁగ నేడ్చె స్రుక్కుచున్. ౫౦
క. రతు లుడిగి పొంత ద్విజదం, పతు లడలఁగఁ జూచి(చూచి)పాపక్రియకున్
వెత గదుర సరసి లజ్జా, నతముఖ యై యుండె నపుడు నలువెడలంగన్ ౫౧
సీ. తనతమ్ములను జేరఁ దలఁపఁగఁ బగవాని శరబడి తొవల సంసర్గఁ జేయ
ఖరకరుం డగునినుం డుసుతీవ్రతఁ గడంగి పవలుగాఁచు నుత్పలవిచికిల
బంధ్యగారంబులఁ బడవేసి యుష్ణాపు మధురాన్నములు లేక మాఁడఁజేయు
నినుఁ బాఱఁదోలి చల్లనిరాజు చనుదెంచి బెడఁగుకరంబుల వెడలఁ దిగిచి
కలువపూఁబళ్లెరంబులఁ గఱవుదీఱ, హితరసాన్నము గల్పింప నింపు గాఁగ
నారవస్తుతు లెసఁగంగ నారగించెఁ, దనివిమదిఁదీరఁగ మధువ్రతద్విజాళిగ౫౨
ఉ. చల్లనిరాజు వచ్చి కరసంగతి సేయు నినుండు సేయుఁగా
కెల్లఁ దొలంగ నంగసుఖ మొంతయుగా సుఖనిద్రఁ జెందెఁగా
కెల్లరుఁ బద్మినీరమణి యెప్పుడు నొల్లదు చంద్రునందు రి
క్కల్లరు మెత్తురా యని పకాపక నవ్వెఁ గుముద్వతీసతుల్. ౫౩
గీ.సరసులకమిత్రుఁడగు నెమూ చందమామ, యలఖరాంశుండు దమ్మెమియాదరించెఁ
గాఁకగావించిజీవనగ్రాహిగాఁగ, ననుచు నవ్వునవ్వెనఁ గల్వ లపుడు విరిసె.

---

* తత్తరువు.

ఉ. ఏమగవారు నామగనియొంపు వహించిరి చంద్రుఁ డన్న య
న్నామము స(ర్వ)మోదఘటనం గలిగెన్ శశికంచుఁ జెప్పరే
ప్రేమను నన్నుఁ జేకొనఁగ బెట్టుగ నీరసమూని పద్మినీ
భామయ మోము మోడ్చె నని పక్షున నవ్వెను గైరవావళుల్. ౫౫

సీ. సితపక్షగతి గాంచి చెలువారి పంకజాసనభావవైఖరిఁ జాలఁ బ్రబలి
వెన్నెల లీనెడు వలిమేన దైవాఱి జీకకప్పులు పూనుపొంక మమరి
యచ్ఛపుగుణమూని లచ్చికిఁదోడౌచు విధుసమాఖ్య జగంబు వినఁగ నలరి
తమము పోఁగొట్ట నుత్తమధర్మరీతులు సాకల్యముగఁ దెల్పఁ జాగ గలిగి
మూఁడుమూర్తులవేసంబు మెచ్చదువుల
యాకృతియు నొక్కవేళన యానుకొనుచుఁ
గాలభిద గోరి తద్వృత్త గాంచునినుని
మించి దీపించు దివి మఱచునించువేల్పు. ౫౬

సీ. ధరణీధరోరుకందరమందిరోదారతమ మణఁపమికిఁ బా నమరె నేమొ
ఛాయాపహరణధారేయరశ్మిచ్ఛటావాప్తి లేమిడికిఁ దా నమరె నేమొ
ద్విజరాజసంతతి* దీనత్వ ముడుపఁగా నేరుపులేమిడిఁ జేరె నేమొ
సరసుల నామోదసంపద నందింప బలిమిచాలమికిఁ జేపడియె నేమొ
యొకకలంకంబు నెమ్మేనఁ బ్రకటమయ్యెఁ
గళలు పదియాఱు వెలుఁగంగ మెలఁగుదొరకు
సకలసద్గుణనిధి యైనచక్కనయ్య
కొక్కదోసంబు లెక్కింప నొచ్చె మగునె. ౫౭

సీ. జారసంకల్పంబుఁ దూలింపఁగాఁ జేసి చోరుల మూలకుఁ జొరఁగఁ జేసి
సన్మార్గ మెల్లను సత్ప్రకాశముచేసి పంకజావళిఁ బటాపంచ చేసి
యరిజాలముల నెల్ల నండ వాయఁగఁ జేసి యాశ్రితద్విజరాజి నలరఁ జేసి
పరతమోగ్రంథుల గిరిగుహల్ సొరఁ జేసి ధర్మసంస్థాపన దనరఁ జేసి
ఖరకరుఁడు మున్ను చేసినకాఁకఁ బాసి, యలరి సద్వర్గ మెల్లను మెలఁగఁ జేసి
కువలయానంద మొనరించెఁ గూర్మిఁ జేసి, యారచల్లనిరాజు దీవ్యత్ప్రకాశి.

చ. వెరవు దలిర్ప యజ్వపతి వేగ రథాంగవధూటికామనః
స్ఫురదురుహేమకుండమున భూరివియోగకృపీటయోని భా

* సంపతి-యూ

సురకరకాండజాలముల శోభిలఁజేసెఁ దదుత్థధూమమే
పరఁగెను మేన నంక మయి పంకజవైరికి నెంచి చూడఁగన్. ౫౯

ఉ. అచ్చలినిగ్గునిగ్గులు రయంబున నెమ్మొయిసోఁకుకాఁకచేఁ
జిమ్ముననేఁగినట్లు చెలిచిత్తము తత్తఱమంద హెచ్చి బ
ల్వెచ్చనియూర్పుగా డ్పడర విన్నని కన్నులు విచ్చి చుర్చురన్
మచ్చరమూరఁ జూచి యవమానము మీఱఁగ దూఱెఁ జంద్రునిన్. ౬౦

—♦ చంద్రోపాలంభము ♦—

ఉ. చిచ్చిదె మింట మిట్టఁ గనఁ జివ్వకటబ్బునె చందమామయో
హెచ్చుగ నిప్పు లుప్పతిలు హేతువు గానము పచ్చివెన్నెలో
యచ్చెరువయ్యె నంగముల నంటిన మాత్రన పొక్కు లేలకో
యచ్చెరు వేల యిట్టివిరహార్తజనంబుల కట్టు లయ్యెడున్. ౬౧

ఉ. తమ్ములకల్మికిం గనలుదాల్చుచు లోపలఁ గుంది కందు నీ
విమ్మెయిఁ బాంథకామినుల నేఁచక మానుదువే తలంపు మో
హమ్మున నిన్నుఁ గన్నకడు పాబడబాగ్నినిఁ గాలకున్నె భా
వమ్మునఁ జూడఁగా విరహవర్గముపాపమె కా నిశాచరా. ౬౨

సీ. చండాంశుకరమహాజ్వాలలలోఁ గాలి మాఁడక తక్కునే మఱియొకండు
బడబాగ్నిలోఁ బడి భస్మమై కూలక మహిఁ వృద్ధిఁ బొందునే మఱియొకండు
కాలకూటంబు సంగతి గాంచినంతనె మసి గాకపోవునే మఱియొకండు
సైంహికేయమహోగ్రజఠరాగ్నిలోఁ బడి మగుడ నేతెంచునే మఱియొకఁడు

(ఇక్కడఁ గొన్నిపద్యములు లోపించినవి.)

ఉ. అన్నను గూఁతుఁ బట్టుకొనునట్లుగఁ జేసిన దుండగీఁడు గా
క్రొన్ననవింటివాఁ డతనిక్రూరత యే మని యెంచుదాన నీ
*వెన్నఁగ మేనమామవు గదే గురుతల్పగు నిన్నుఁ జేయఁడే
యన్న! కళానిధీ! యతని నల్లుఁ డటంచుఁ దలంచి కూడితే. ౬౩

క. గణుతింతు రెటులునినుభువి
గుణవంతులు ప్రకృతి వికృతిగొను నితఁ డనుచున్
గుణవృద్ధిప్రతిషేధము
లణువెఱుఁగవు సమభవంబు లందవు చంద్రా. ౬౪

* వేడుక మేనమామవు-మూ

గీ. ఆర్యు లెల్లఁ బ్రసాదమాధుర్యముఖ్య
సద్గుణాలంకృతుల కెల్ల జన్మభూమి
యితఁ డనుచు నెన్నుదురు నిన్ను నెట్లు తద్వ
యోభివజ్ఞానకలన నింపెసఁగునుతులు. ౯౯

గీ. అసితరుచి మించు నాహాలాహాలముకంటె
వెలివెలుంగుల యీచంద్రవిషము మించు
నసితవిష మెల్ల మ్రింగెను హరుఁడు రాహు
వీని మ్రింగియు నోపక వెడలనుమిసె. ౬౭

గీ. సైంహికేయ వివేకంబు చాల కీవు, ద్విజులరా జని మ్రింగక విడిచి తేల.
వీనిద్విజ*సంతతిద్రోహి దీనఁగాదె, మహిఁ బ్రవర్తిల్లె నీకుఁ దమఃపదంబు.

సీ. ఘనతమాగమములు గాంచితి వేరీతి వానిదూంతరములు గాన వైతి
రహి నన్నియును బదార్థము లెట్లు దెలిపితి వ్యాప్తి నకుంఠితవడయ వైతి
వాగి నపూర్వాలోక మొందితి వేగతిఁ బ్రాభాకరచ్ఛాయఁ బడయ వైతి
వురుతమోహతి నెట్టు లొనరంగఁజేసితి సత్ప్రకాశముఁ జేయఁజాల వైతి
కాదు తెలివికిఁ బదవిభాగంబు సేయ, వ్యాకరణవేత్తవై యెట్లు వఱలి తీవు
జగతి నెన్నఁగ నీవతిజడుఁడ వయ్యు, నహహ యెట్లు కళానిధి వైతిచంద్ర!

గీ. చంద్ర సన్మార్గవర్తివై జరుగునీకు, సత్ప్రకాశంబు సేయుఁగఁ జనదె చెపుమ
సరవి దప్పంగఁ బలికితి సత్ప్రకాశ,మిలఁ దమోగ్రస్తునకు నెట్లు గలుగనేర్చు.

గీ. అకట పదదర్శనమ్ము కరాగ్రముననె, యున్న దని చంద్ర యేటికి నుల్లసిలెదు
సంధివేళలఁదమము దుస్తరముగాఁగఁ, బ్రకృతిభావంబె తెలియఁగఁబడదునీకు

గీ. పంకజాతారి సంతాపపదమ వగుట, వాసికెక్కెను నీకళావత్త్వ మెన్న
నకటకట నీవు జడభావమందియుండి, యరసిచూడ మహత్త్వంబునంది తెట్లు!

గీ. మేనిది నిశాసహాయత మెలఁగె ననుచు
సామ్యవైరంబుచే బాధ సంఘటింపఁ
జనునె పద మాద్యము హరిద్ర నొనరఁ బలుక
శబ్దమాత్రసమాయాతసమతఁ గంటె. ౭౩

గీ. †నలినబాధక గుణవర్ణనంబులోన, గణన గొనలేవు మునుదలఁ గ్రాంచ నీవు
అరసి చూడంగనిది చిత్రమయ్యె నెట్టు,లవని నిన్నుఁగళావంతుఁ డనిరిబుధులు

*సంపతీ-మూ †నలినబాంధవ-మూ

చ. హరియణుమాత్రమానసమునందు జనించి మరుం డనంగుఁ డౌ
కరణిని నీ వతీంద్రియతఁ గాంచితి వేని నిశేశ మాకు సౌ
ఖ్యరమ ఘటిల్లదే యటులు గామి వియోగులభాగ్యహానియే
హరిహరి తప్పనాడితి ననంగుఁడునయ్యు నతండు నేఁచఁడే. ౭౫

చ. చలువలరాయ నీకు హరిసన్నిధి వర్తిలుదాన నౌటచేఁ
జెలియల నైతిగా వరుసఁ జెప్పఁగ నైనను నన్నుఁ బ్రోవుమీ
చెలియలి నేఁచుఁ దోడనుచుఁ జెప్పఁగ విందువె యింత చెప్పఁగా
వలవదు తోడనే పొడమి వచ్చినచెల్లెలియిల్లు నిల్పితే. ౭౬

ఉ. తమ్ములు*మేల్ నిజోదయత దాసినయంతనె కూల్చి సుప్రభా
తమ్ములఁ బకుపాతసుఖితమ్ముల సద్విజరాజచంద్రజా
తమ్ముల నెప్పుడుం బొగలఁ దద్దయుఁ జేయుచు నుండు నీకు నో
తమ్ములదాయ సద్గతియుఁ దద్ద్విజరాజత గల్గె నెట్లొకో. ౭౭

గీ. రాణ గైకొని నే ద్విజరాజ ననుచుఁ, జెప్పికొన నీకు మదిలోన సిగ్గుగాదె
విప్రయోగులపాలింటివేరువిత్త, వది నిశాచర నీకెన్న †ననుచితంబు. ౭౮

సీ. పదియాఱుదినములు ప్రాప్త మౌ వెంటనే యఱిగెడుసిరికి మి న్నందికొనుచు
ద్విజరాజసాంగత్యవృజినంబు గైకొంచు సరసులు బెగడెడుచాయఁ గనుచు
ద్విజవృత్తిహరియించు వెరవులో మెలఁగుచుస్వప్రకాశోన్నతి చన మెలఁగుచుఁ
జెలఁగి మాన్యక్షేత్రములనాక్రమించుచుమావంటియనదలమన్నిగొనుచుఁ
దెరలనికలంక మూనుచుఁ దిరిగితిరిగి, యుడిగిపోయియధోగతిఁబడెడునిన్ను
...ద్విజరాజవని...యెన్నకొనెడు, కోశకారులు జగతిలోఁ గొఱఁతవడరె.

గీ. చంద్ర త్వద్వాచక(ంబగు)చంద్రపదము, పలుకు విపరీతలక్షణాకలిత మగుచు
ఖేదకారిత్వ మిది వింతగాదు తెలియ, దర్శపదము విరుద్ధబోధకము గాదె.

క. కిరణసితరుక్కలంక, స్ఫురి‡తాసీ(ల)రుచులొదవఁ బూర్ణేందుఁడు సం
హరిణారిఁ బోలు నేనియు, విరహిమృగము పీనిఁ గనుచు విడుచు నసువులన్.

క. కరము సుఖంబొనరు బుధ, స్ఫురణంబున జగతి నీకుఁ బొడమినబుధవి
స్ఫురణంబు జగదుపద్రవ, కరణం బని యెన్నవయ్యెఁగా భువిఁ జంద్రా!

క. సకలాలంకృతి వేగతి, నకట లలితచిత్రరూపకౌపమ్యంబుల్
వికలములు నీకు మఱి దీ, పకభావవిరోధములును బ్రకటం బగునే. ౮౩

---

* మేలునిజోదత. † ననుచితంబె. ‡ స్ఫురితాసీరుచుమా.

12

ఉ. ఆతతపుష్కరస్థలి విహారముసేయు గజంబు చంద్రుఁడ
ప్రీతి బిసాంగులం గడవ *బిట్టు మదిం గనలూని సింహికా
జాతుఁడు మ్రింగి క్రక్కె మెయి చాలక వానికి దోస మేమి జై
వాతృకుఁగా సృజించు నలువం దులువంచు వచింపఁగాఁ దగున్. ౮౪
గీ. విరహిబిసములఁ ద్రుంచుచు విమలపద్మి, †నీగణంబుఁ గలంచుచు నీరజారి
మదగజేంద్రునిసాటియై మలయు మింటఁ, గరబహుత్వంబు వీనికిఁ గలదు గాని.
చ. ♦చఱకగు వింటిబల్మిఁ గొని సారము జాఱఁగఁ జేయు మారుఁ జి
చ్చుఱకను వెట్టచేఁ గడపి శూలి శశిం దలనిల్పె ‡నేలొకో
నెఱదొరవింటి కోషధులు నిచ్చలు నేలుట వీనిఁ ద్రుంచినం
దెఱలును ఖేదము ల్విషమదృష్టికి నిశ్చితబుద్ధి గల్గునే. ౮౬
సీ. నింగికి ముట్టంగ నెఱఁ బాలమున్నీరు పొంగించు, మేనెల్లఁ బొక్కఁ జేయు,
జలజాటవి దహించుఁ, జంద్రుఁ డన్న(ను) విశేషార్థవాచ్యార్థంబు లనుపపన్న
ములుగ వహ్నిత్రయి దెలియ నబ్బుర మేమి శ్రౌతవాక్కున నహఃకేతుముఖ్య
భేదకముల నుపపాదించు సూర్యునిఁ జంద్రమఃపద మని చదువులేదె
యరసి చూడంగ వహ్నికి నరిది వీని, వేఁడి యెట్లన్న నత్యంతవిహితయోగ
బలముచే నుక్తకార్యంబు పరఁగు శుచికి, నట్టికార్యంబు వీనిఁ గన్నంతఁ బొడము.
గీ. జనన మందిన దేశంబు మనఁగనీఁడు, వీని కాకీలితో నెట్లు ఖేద మెనయుఁ
గలుషితాకృతి యగు వీనిఁ గన్నకతనఁ, బాలవంటికులం బెల్ల భంగపడియె.
క. కాఁకదొరబిడ్డ తమ్ములఁ, గాఁకం దొరలంగఁ జేయు గామిడి కానిం
గా కెనయ నిట్లు దూఱుచుఁ, గాఁ కెనయం బువ్వురువ్వు కట్టిఁడి గ్రద్దిట్టున్.

— మన్మథోపాలంభనము. —

శా. తల్లి ల్లంచును నన్న గద్దె యనుచుం దర్శింప కల్లార్చి తా
నల్లారుంజిగి తమ్ము లంపగమిపాలౌనట్లుగాఁ జేయు నీ
వల్లుల్ గన్గొనఁ గన్నతండ్రి మది దావజ్వాలలో డిందదే
చెల్లం బో మము బోంట్ల నేచు టరుదే చింతింపఁ జేతోభవా. ౯౦
చ. హరుఁడు మహాత్ముఁ డం చెఱుఁగ కాతని కెగ్గొనరించి కంటిమం
ట రహిఁ దొఱంగి నీఱయి యనంగపిశాచము వైతి కానిచో
ధర నబలాలి సోఁకుదువొ తద్దయుఁ దాపము సంఘటింతువో
పరఁగ ననుక్షణోన్మిషదపారవికారదశల్ రచింతువో. ౯౧

*జెట్టుమదిం †నీగుణంబు ♦చెఱకని యుండఁదగును. ‡నేలకో గ్రొట్టల మూ.

తెలి*యిల్లెల్లఁ జెల్వొదుల్లఁగఁ జేసి కుముదంబులకుఁ బెంపు లమరఁ జేసి
ర్యసంగతి నైనసొబగుమైఁ గలిమూని సురలకై కళ లెల్లఁ జూఱచేసి
ర్వపక్షం బన్నఁ బొడవుగా నిక్కుచు నితరపక్షం బన్న నింపు చెడుచుఁ
బని యొకకళ సర్వజ్ఞతలఁ దన్ని మేల్కళానిధి నని మిన్నుముట్టి
కణిఁ జక్రద్విజాతులఁ దలఁకఁజేసి, శంక డిగి రాజ ననెడుకళంకితోడ
క యేపొంకమనిపూనుమంకుతోడఁ, బొందుదగునయ్యనీకుముకుందతనయ
ధనం బవికల మైన జగతి సాధ్య, సిద్ధిఁ గాంతురు గాదె ప్రబుద్ధు లెల్ల
కాహ వికలము సాధనం బైనయట్లు, చేకుఱెను మార యువజయసిద్ధి నీకు.
మదిలోఁ గళం కుడిగి తగ దలకెక్కఁగఁ జేసికొఁగనే
కుని.నీకు బల్వగతుఁ బెద్దగ భూషణచేసి నీశరం
మజి కూల్చినట్టి జకు నీతని నే మని చందమామ మా
మని చెప్పెకో హరికుమారక నీమది సిగ్గు లే దొకో. ౯౪
మేయము గాఁగనే విరియసాఁగెడుతూపులు నంటినంత నే
మపడి కూయునారి తఱిరాఁ దెగువిల్లు విరూపమైనతే
మజి చిటుక్కురన్న బెదరుం బడివాగెలు గల్గి దేహమే
పమరనియోధవై యకట యందితి వెట్లు జయంబు మన్మథా. ౯౫
ణ మున్మత్త మై నీకుఁ బరఁగసాగె, మధుపుతోఁ గూడ నీకు నున్మత్తవృత్తి
గార్యంబుచెడఁగానఁగానిపొందు, విడువనిఁకనైనఁదగుమధుద్వేషితనయ.
య్యవిబోనంబుఁ దిని మన్నిపట్టులఁ జేరి నున్నుసద్దులఁ గేరువాని
కమృదుసుమమాత్ర మొంట నంటిన యంతఁ జెల్లుభీతిల్లి మూర్ఛిల్లువానిఁ
ల్లవపద మిూఁగి బలుకప్పు నైఁ బూని పంచమవృత్తి చేపట్టువాని
వర్ణముల నుక్కి గిరిగహ్వరము దూఱి హోవడి తప్పట†నలరువాని
ప్పరంబున నెలకుబ్బి‡యూఁగువాని, వెన్నెలకెవాడి తెలివెల్ల విడుచువానిఁ
లసికొని మన్మ వేధింప వలచితేని, మదన మనలే వరూపమయ్యెదవుగాని.

—♦ మందమారుతోపాలంభనము ♦—

వేణి యిల్లు నెవ్వగ, వలిపేలుపునల్లుఁ దెగడి వారనికినుకగ
బుకీలలీల పోఁకెడు, చలిగాలిగ దూఱుఁ దూఱి చననివిరాళిన్. ౯౬
గులు మలలు నవ్వారిగా నెలకొని కనరాక మెల్లన చనుచు నెట్టి
మయంబునైన వాసన మచ్చు వడిఁ జల్లిచలువ లెక్కఁగఁజేసి సాధుమాన

*యిల్లల్ల †బడలువాని ‡నూలువాని-మూ.

వస్తువు ల్గొను నల్వ పశ్యతో హరచోరుఁడని పాపములలోయ నలయహీన
బలములఁ గాఁపుంచి పడ వైవఁగా వాని నటుచేసి తద్ధనం బంత గొనుచు
మమ్ము వేధింప వచ్చితిమలయపవన, మనవిగాఁ జెప్పెదను నాదుమాటవినుము
ధైర్యమనియెడునొకమహాధనముగలదు, వెన్నునకు దానిలాగెదు వెరవుగనుము

చ. పురహరమూర్తులందు నొకమూర్తివి బాలసమీర నీవుగా
హరునకు నెప్పు డక్షిగతుఁ డైనయనంగుని క్రింద నీఁగఁగాఁ
బరిణత మయ్యె నెట్లు మది భావము నీ కభిమానశూన్యమే
హరిహరి తప్పఁ బల్కితి ననంగత నీవుఁ బిశాచ మాదువున్. ౧౦౧

గీ. బాలభావత జడుఁడవై వచ్చుకీడుఁ, దెలిసికొనలేక ననుడాయుఁదలఁచి పవన
వచ్చె దేటికి మోసంబు వచ్చు నీకు, ఫణిశయానునిసన్నిధిపట్టు మాకు.

క. కట్టా యేఁచెదు చెలువులు, చెట్టలపాలయ్యె నేమిః *చేరెద్దుఁ బుట్టక
పుట్టవ యాఁదోడులతో, నుట్టిపడితె యాకసంబునుండి సమీరా. ౧౦౨

ఉ. గంధపుఁగొండ నండగొను కట్టిఁడి పాపవిషాగ్నికీలలం
జెందఁగఁ బోయె నీజడిమ శీతత గల్గినఁ గాఁక చేయుదే
మందత నిట్టి ధీ యొదవె మానగు శైత్యము నీకుఁ గల్గెనా
యందలి దందశూకచయ మంది గ్రసింపఁగ నిందు వత్తువే ౧౦౩

గీ. విరహిజనముల ప్రాణముల్ వేగఁగొనఁగఁ, బవననీకెట్లుదగు జగత్ప్రాణసంజ్ఞ
యశ్వకర్ణాదినయమున నది పొసంగు, నొండె విపరీతలక్షణ నొనరునొండె.

గీ. నిరతిశయమత్తనూష్మిమ నీకు నెట్టు, లుష్మిమ యడంగి శీతత యుద్భవిల్లు
నాతురతఁ గానిపనికి నీ వరుగు దెంపి, తహహ జడునకు విజ్ఞాన మబ్బునెట్లు.

గీ. పాంథులకు నిన్నునుండియుఁ బడనిపాటు, లెట్టు లన్నను జంద్రశీ(తాం)ధనమున
నతనువహ్ని సమింధనం బగుటయరును, మలయపవమానపయినీవుములయకున్న.

క. మాయన్న శమనుఁ డనుపఁగ, మాయన్నా వచ్చినావె ఘ మ్మరయంగా
మాయన్నదూత వగుట, న్మాయన్నయుఁ బోలె నీవు మ మ్మలఁచెదవో.

చ. విరహుల నేఁచుపాతకము వీడెఁడి వోపునె జాడ్యభుజతా
భరమునఁ గుంచి బల్మిలలపాలుగ నుంచి భ్రమంబు నించి రూ
పరిదిగ డించి యప్పు గవు లంట రచించి యహీనభీతి మే
దరము రచించి నిన్నుఁ బలుత్రోవల బెట్టెడుఁగాక మారుతా. ౧౦౪

*చేరెఁబట్టల్ పుట్టలయాంౘు.

పాంథజన దాహ మొనరింపఁ బవన నీకుఁ, జెల్లు ననలాభిధానంబు చెల్ల దనిల
శబ్ద మచ్చట నిత్యసంసర్గఘటన, మహీజనంబుల కెల్లఁ బ్రాణాదికంబు.
మలయసమీర, రీతి గన మాచిది శబ్దము నుచ్చు శైత్యముల్
బలుపులు సుప్రసాదత యపారము మాధురి పెంచ్చు వాసనల్
గలుగు రసంబు పూర్ణ మని కా వినుతించు ఘనాళి యట్టినీ
చెలువపురీతి నాచెవుల చెంత (వితాంత) కఠోర మేలొకో. ౧౧౦

— । శుకకోకిలాద్యుపాలంభనము । —

కలకంఠి యిట్లు గదపు, మల మెలఁగెడుగాలిఁ బల్కి మానక శుకకో
కిలబర్హిణాళి హంసల, కలకలముల కలికి పలికెఁ గటకటపడుచున్ ౧౧౧
శుకసుకవి నీకవిత్వంబు శోభగాంచు, మధురతర వాక్యరచనల మదనమూర్ఖుఁ
డొఅపు మై నీనుడిఁ దెక్కనొర్చి తెల్పు, విషయ ముస్న త్తమతనిగోవితతిగా దె
యోగిజనులకు నానంద యోగ మొసఁగు, నతిజడా యోగులకు నెల్ల నరతిఁ జేయు
నీమధురోక్తి యాయుక్తి నిజము సుమ్ము, శుకమ్మృదూక్తులకై వడిశుకవతంస.
హరిపదదేశ మందుదు మహామధురంపు రుచుల్ స్వజిహ్వ కిం
పరుదుగ నాని మాధవసమాశ్రయనైకనిబద్ధబుద్ధి మే
లిరవగునట్టినీకుఁ దగునే శుకసత్త్వము యెన్ని చూడుమా
హరిహరి యోడుఁ జేవలకు నాంతర మెల్లను నొవ్వఁ బల్కఁగన్. ౧౧౪
నలువ యొనర్చె ఖాణము ఘనం బగుశక్కర యేతదర్థముం
దెలియక శబ్దసామ్యమునఁ దియ్యని చక్కెరఁ బెట్టపాగి ర
ట్టుల నయిన స్నిజోక్తులఁ గఠోరత మానునె నీకుఁ గీరమా
తెలిసెఁగదా విధాతృఁడు విధించిన కార్యము రిత్తవోవునే. ౧౧౫
సుక మానసీక చెవులకుఁ, సెక మాటి కొనర్ప నిది రసికమాధురియే
యిఁక మానుము ముఖజితకిం, శుకమా చల మేల బాలసుకమారకమా
అనుసమయాపతద్విషధరాగతసమ్మదనర్తనానువ
ర్తన లొనగూడియు న్విషధరగ్రసనోగ్రత మించి తోశిఖం
డి నిను నుతింప మైఁ దలఁకు కీవిఁ గలాపము కేశపాశమై
మెనయ యడూద్వహుండు ధరియించుట యెట్టులొకో మయూరమా. ౧౧౬
లేదావంత యశంబుగు నెవ్వగల జాలిం బొందఁగా నేరికిన్
లే దావంతయ్యుఁ బైచె నంచు మది నోలిం గూర్మి యయోధ్యాశిఖి

నాదాఱ న్నినుఁ బెంచమార్ప నిఁక నెన్నం గొంచె మూ పాపముల్
రా దావ్యాకృతి దా నిపాతితమయూరవ్యంసకం బే కదా. ౧౧౯

సీ. చతురాననాకృతి సతతంబుఁ బూనుట గగనపథంబున గతులు గొనుట
నీరజంబులయందు నెఱిఁ గూర్మి వడయుట మాధవుచెలువు రా మదిఁ బొదలుట
ఘనకాలమున నప్రకాశతఁ బొందుట యురుధరాంతరసీమనుండి పడుట
కాలవృత్తులఁ గాంచి *కాంచముల్గా నుంట ఖగశబ్దవాచ్యత గలిగి మనుట
హంసనీకునననుఁగన్నహంసునకును, దారతమ్యంబుగలుగు నెతలఁచిచూడఁ
బోఁడిమిఘటించుమాతండ్రిపొందుడిగిన,యిందుశోకంబొందునీకెందునిందితంబు

ఉ. పాలను నీరు నేర్పఱుపఁ బాల్పడునట్టి(ది) గోపకన్యకా
పాలు నుదారకీర్తిరుచిప ట్టిది యంచును నిన్ను నెన్నఁగాఁ
బా లయినట్టి నాదుమయి భావజు తెంపఱియింపగుంపు వెం
బాలుగఁ జేసి కన్ను జడిపాలుగఁ జేసితిగా సితచ్ఛదా. ౧౨౦

చ. మును దమయంతి నైషధుని ముచ్చట దీరఁగఁ గూర్చి కీర్తి చే
కొనియె మరాళచంద్రుఁ డదిగోలె భవత్కుల మెల్ల నిర్మలం
బన నలరారు నమ్మహితునట్ల చరించుట నీకవశ్యమే
విను మటు గానఁ గృష్ణునకు వే చని తెల్పుచు నన్నుఁ గూర్పవే. ౧౨౧

క. కవికి వైదగ్ధ్యవలె న్నా,కవి కావైదగ్ధ్య యిష్టగతి ము న్నలరెం
గవిరాజ నీకు నేనుం, బ్రవిమలమతి నిష్టురాల భావింపఁగదే. ౧౨౨

గీ. తుల్యరుచిపక్షయుగమునఁదొలఁగువానిఁ, గమలములమేలు నైఁపకకందువాని
మేను నకలంక మైనను మెఱయువానిఁ,గూడకుముహంస తదితరగుణరిరంస.

చ. అనుపమవక్రానఁబ్ధసరసాగమపల్లవసేవనక్రియా
జనితము లైనమాధవవశంవదతాద్విజవర్యభావమున్
గనినటువంటి నీ కకట గాలిమఁ గల్ తొగరెక్కి పంచమ
ధ్వని వచియించు †టిట్టు లుచితం బగునే పికమా తలంపఁగన్. ౧౨౪

చ. అకట సపక్షపాతత నయంబును బూనితి వంచు నమ్మి వం
ప్రకటవిపక్షపాతమున వ ర్తిలి నీ వవిపక్షపాతమున్
బికమ ఘటించె దేమిటికిఁ బేర్మి మది గదియించి ప్రోవు న
న్నిఁక మఱి యొండు మాని వినుమీ కనుమీ పరపుష్ట నామముల్. ౧౨౫

* కాఁడమల్గా ? †టిర్వాధియుచితం-మూ.

గీ. మాటమంచితనము మహిలోఁ బ్రసిద్ధంబు, మాటమంచితనము మనకుఁ గలదు
చిగురు వాఁడిచి రసము తెగఁద్రావుదానికి, నీకుఁ బికమ యదియు జోకగాదు

చ. సరసులపొంత హంసగణసంగతి సేయుచుఁ బద్మగహ్వరాం
తరముల నుండుచుం దనువు దాళుటకై భువిలో నదర్శన
స్ఫురణగఁ బువ్వునీరు పలుచోటుల భిక్ష యొసర్చునీకు ని
ర్విరహులమీఁద నెట్లొదవె బెట్టుగఁ గ్రోధరసంబు భృంగమా. ౧౨౮

ఉ. జీవనమాత్రనే తనివిఁ జెందుచు హంసకులంబు నాత్మగా
త్రావళిఁ జాలఁ దన్పుచు ననల్పమనోహరసుప్రసాదశో
భావృతమైన సారసచయంబులయాంతరసార *మెక్కు నీ
కేవిధి సీధుపాయికి నళీ దయపుట్టెడు నయ్యయోగిపై. ౧౨౯

గీ. చాల సీధువుఁ గ్రోలుచు జడత నొంది, నీచతను గాంచితివిగాదె నీవు జగతి
నకట భృంగంబ సంబుద్ధి నాంధ్రశబ్ద, శాస్త్రకర్త మహత్త్వంబు నదివె నెట్లు.

వ. ఈరీతి నానారీతిలకం బబ్జవైరి నవమతించియు నలరువిల్తు నధఃకరించియు నలసపవను నవమానించియు నళుల నవహేళనించియు నంచల ననాదరించియు నాటపులుఁగుల ననురోధించియు, ననవిందుల నపాకరించియు, నతనుమావుల నపురస్కరించియుఁ దద్దర్శనంబునం దత్స్పర్శనంబునఁ దదనులాపాకర్ణనంబున నెత మేరమీఱిన యయోగపారావారంబున మునింగి మూర్ఛిల్లిన నుల్లంబునఁ దల్లడిల్లి నీలవేణీప్రముఖపల్లవాధరలు తెల్లవాఱు టెప్పుడో †తెల్లంబుగా నీమెతల్లిదండ్రులకు మేమెల్ల (మెల్ల)న నరిగి విన్నవించు టెప్పుడో యని యనితరాయత్తచిత్తలై యమ్మత్తకాశినికి నుత్తల మొక్కింత మెత్తంబడఁ దత్తదుపచారంబు లాచరించుచున్నయవసరంబున. ౧౩౦

చ. సరసుల నేర్చి చక్రముల సంస్మృతిఁ గూల్చి జగంబు వెల్వెలం
బారయఁగఁ జేసి వారుణికిఁ బోయె నిశాచరచంద్రుఁ డింక నీ
వరయఁగరా నిదే సమయ మంచును సారెకు మిత్రుఁ బిల్చె నా
మొరసెడు గాలవేను లటముందుగ నుత్త్వము మువ్విధంబుగన్. ౧౩౧

శా. ఊకారంబు సవర్ణదీర్ఘయుగళీయుక్తంబు గావింపుచున్
జోకన్ హ్రస్వముఖస్వరాంకములఁ దా సూత్రంబున న్మాటెఁ గా

---

*మిక్కు. †తెల్లఁబు గానితల్లిదం-డ్రూ

*వ్యాకర్త్రాముని మద్వచస్సరణి నుత్వం బచ్చట స్థాన మం
చూకారాకృతి త్రిప్రకారముగ మ్రోయుం గాలవిద్వాంసముల్. ౧౩౨

ఉ. మిత్రుఁడు రాత్రి †రిచ్చఁ దనమేలిమిఁ గైకొని పొంగి తండ్రి యీ
గాత్రము లెల్ల నుల్లసిల గారవ మొప్పఁగఁ బెంచె నింక న
మ్మిత్రుఁడు గైకొను న్వసు(వు) ‡మేను లిఁకెట్టులు ప్రోదిగాంచు నం
చాత్రము దోఁపఁ దెల్వి డిగి యాడుచు నుండెను దీపడింభముల్. ౧౩౩

క. నిలిపినదిక్కునఁ గుటిలత, దలఁపక సస్నేహవర్తిత న్నెలఁగు మముఁ
వెలయింపఁడు ఖరకరుఁ డని, వెలవెలఁ బోయెను బ్రదీపవిసరం బెల్లన్.

చ. కువలయ మేర్ప నుగ్రకరగుంభన మై నినుఁ డేగుదెంచె స
త్ప్రవణతలే దరివ్రజము రాణయొసంగెడు యుష్మదీయవై
భవములు చెల్ల వేగుఁ డని బంధులఁ దెల్పఁగ వేగ వచ్చె నా
దివిఁ గనుపట్టె సూక్ష్మరుచిఁ దేలుచు వేగురుఁజుక్క చొక్కమై. ౧౩౪

క. అనుసృతశబ్దగుణాంబై, కనికనముల వేగుఁజుక్క కడు నలరారెం
గననగుచుగనమిఁగైకొను, చనువగు నయ్యర్థమునకు సతిమిత్రంబై. ౧౩౫

మ. ఉరుపూర్వాగమసంగతిం గొనుచు నెంతో రక్తిమం బూనుచుం
గరము ల్పాఁచె మహాంబురాసు లలరన్ ఖండించె నుద్వృత్తమో
భర మెంతే నపరాగమంబు గనుచున్ భావింపఁజేయుం దమో
భర మూరా ద్విజరాజు చిత్రగతులం బాటిల్లి చూపట్టెడిన్. ౧౩౬

చ. అరులు దొలంగ సత్కువలయంబు చెలంగ సమస్తవర్ణముల్
సిరులు మెలంగ బల్తమము చెన్ను దొఱంగఁగ రాజు రాణమై
గరము వసించి కాలగతిఁ గ్లుసిరు ల్విడనాడి పోవుచున్
జరమఘనాగమంబు గొని సారమహాంబుధిఁ గ్రుంక గ్రక్కునన్. ౧౩౭

సూర్యోదయవర్ణనము

క. పూర్వమహీధరశిఖరా, ఖర్వాసన మెక్కి నినుఁడు కడురక్తిన్ రా
సర్వదిశలన్ ద్విజోక్తులు, పర్వఁ దదభ్యుదయవిభవపటుబీజము లై. ౧౩౮

సీ. ఇనుఁడురా నుదయాద్రిఘనభద్రపీఠిపైఁ బఱచిన నునుగెంపుపఱపనంగ
నమ్మిత్రురథరశ్ము లై మెలంగెడు చిల్వపడగలరతనాలభాతి యనఁగ
నజరూప మైనట్టి యంబుజాప్తుని మేని పురతఃస్ఫురత్కాంతిపూర మనఁగ

---

* వ్యాకర్త్రాముని † రిచ్చ ‡ మేనులిఁకెట్టులు-యూ.

నినుసిరి మగుడంగ నిడ నెమ రేగిన సతనాలుకలవేల్పుచాయ యనఁగఁ
బరిణతేంద్రమతంగజప్రబలదంత, కుందముఖదారితోదయకుధరహైమ
తటసముత్పతదురురేణుపటలమనఁగ, సాంధ్యరాగంబుతోలుదెసఁజాలనలరె.

సీ. చెలువులు గుల్కెడుసీమంతరేఖపై సొగసూను కుంకుమ సోగ గాఁగ
సింగార మొనరెడు చెక్కుటద్దంబుల దీపించు పూఁతచందిరము గాఁగ
విన్నాణములు గాంచు వీనులఁ గ్రొన్ననరాణించు కర్ణపూరములుగాఁగఁ
గొమరు సిబ్బెపుగబ్బిగుబ్బలఁ బవడాలఁ బురణించు బలుబన్న సరులుగాఁగఁ
దనదు కెంజాయలకు నాస దండడింప, విప్పుగంటులతోపకెంటులొప్పమీఱఁ
బొడుపుగుబ్బలిగుబ్బలపొందు సేయ, దండిఁగనుపట్టె మార్తాండమండలంబు.

సీ. అందుఁగుఁజిగు రంచు బృందారకస్వామిసామజంబు కరంబు సాఁపఁజూడఁ
బలుకుఁబ్బూఁబోఁడిమై మెలఁగెడుచామకైచిలుకబింబంబంచుఁజిదుమఁజూడఁ
డలుకుఁగెందామరతండం బని *విరించి పడివాగె రాయంచ తడవఁజూడ
మహితకుంకుమకర్దమంబంచునూహించి యగచరాంగన లెల్లనలఁదఁజూడఁ
గెంపుడా లంతటంతటఁ గీలుకొనఁగ, నుదితుఁ డయ్యెను జగదేకవిదితకీర్తి
యాదివాఙ్మూర్తి ద్రుహిణరూపానువర్తి, సంహృతనతార్తి ఖేచరచక్రవర్తి.

సీ. సస్మృతిశ్రుత్యర్థసత్కర్మమర్మంబు నొఱపుఁ దెల్పెడు మేటియొజ్జ యనఁగ
†జగదుత్ప్లవోదయశాంతిక్రియార్థమై వఱలెడు పటుహోమవహ్ని యనఁగ
జలవాసనియత యాజలజినీతతితపఃఫలము గైకొన్న వివర్త మనఁగ
జక్కవపులుఁగుల స్రుక్కించు విరహాగ్ని మానింప దీపించుమణి యనంగ
మూఁడుమూర్తులతోఁ గూర్చి ముచ్చదుప్రులఁ
బొడుపుగుబ్బలిశిఖరంపుమూషలోన
మొనయ ఘటియించి చేసిన ముద్ద యనఁగ
నింబు మీఱంగ నహిమాంశుబింబ మలరె. ౧౪౩

క. సత తేజీల ఖురోద్ధత, హాతిఁ దుము రగుపూర్వపర్వతాగ్రస్థలి ను
ద్గత మైనరజము గ్రమ్మిన,గతి నినమండలము కెంపుగదురఁగ నొప్పెన్.

సీ. అఖిలనేత్రాంధ్యసిద్ధాంజనకళికలు తిమిరోపసంహారదీపశిఖలు
భూమీరుహాగ్రప్రభూతపల్లవములు ‡కమలినీతంద్రీ విఘటనబంధు
లక్షీణఘూకౌఘవీక్షణపటలంబు లంబరాంచలతప్తహైమరేఖ

*తలఁచి †జగదుత్ప్లవోదయ ‡విఘటనవొందు.మూ

లురుయాగవహ్ని సంస్ఫురణైకధౌర్యులు కైరవనిద్రానుసారిగీతు
లతివిరహికోకసాంగత్యచతురచేటు, లుడుగణోత్పాతకర్ణేజపోత్తమములు
దిఙ్మలినతాప్రమార్జనదీప్రవారు, లినకరచ్ఛవిమాలిక లింపుగాంచె. ౧౮౫

సీ. ముప్పొద్దుదుగదప్పి మోముఁలోం దెఁసామి బారపోఁడుముఁలూను బలిమికాఁడు
చుక్కలచెలికాని జోడైన నెఱవాది తొవలమే లోర్వనిదుండగీఁడు
తమ్మితావులఁ దావి గ్రుమ్మరించు ననుంగు వేవేఁడిచాయల వింతలాఁడు
ముత్తోంటిచదువులు హత్తునైఁ గలమేటి పగడచక్కఁగుఱాలసొగసుజాణ
పగలు గావించుచును జుట్ట మగునొయారి, జగజంత వేల్పు
కుంటిగడపరి యొకబండికంటితేరు, గడప రిక్కల తెరువున నడవఁదొడఁగె.

క. భీకరతమోంబురాశిన్, జోకటి పడియున్న జగము శుంభద్వ్యో
ద్రేకత మిత్త్రుం డొగిఁ దన, వేకరముల నుద్ధరించె వేకనుపట్టన్. ౧౮౭

క. ?తొలుదెసయును పేర్మోదలగు, కలపేరులపుట్టినిల్లు కరువలిజేజే
చెలికాని కప్పు లోసఁగెడు, బలుసిరులవెలుంగు బ వెలిఁగెన్. ౧౮౮

గీ. అపుడుసప్తాశ్వుఁడఖిలశబ్దార్థములను, నవనవోన్మేషమొసయించినలువుపఱిచె
నబ్రమా యిది సర్వశబ్దార్థజాల, మహితకరమండలుం డైనమా (న్యమతికి)

సీ. నానావిధార్థసంధాననివాసంబు సత్కాంతికరపదసంగతంబు
నకలంకసుందరం బతులప్రసాదంబు ననుపమాజోగుణాత్యద్భుతంబు
నసదృశానందనిష్యందధారేయంబు బహురసగ్రహణైకబంధురంబు
కువలయమోదసంకోచనప్రవణంబు బుధకవిసంయోగభూషితంబు
సంగరౌదార్య మఖిలభూషణ ముపాత్త
విష్ణుపద మాచుఁ గవిచంద్రవిరచితంపుఁ
గావ్యమనఁ గోవిలాసంబు గడు సరసుల
నలరఁజేయఁగ సూర్యమండలము దనరె. ౧౯౦

క. అరుదైన లోకమిత్త్రత, కరము ప్రసిద్ధంబు గాఁగఁ గడునామోద
స్ఫురణ దయచేసి యరులన్, సరసుల సరిగాఁగ నేలె జలజాప్తుఁ డొగిన్.

గీ. అఖిలపదదర్శనా , వ్యాకృతి యొనర్పఁ దాఁ బూని యఖిలసంజ్ఞ
లప్రతీపప్రకాశత నమరఁజేసి, మఱచెఁ గాఁబోలును భసంజ్ఞ వఱలఁజేయ.

ఉ. చాయల సారుహావారముపైఁ దమోరిపుం
బాయక డాఁచునంచు గిరివర్గముపైఁ బగవానియాంద్రబ

ల్ఛాయల మాఱె నంచు సురజాలఘటంబుపయి న్సరోమరూ
క్షాయతదృష్టు లుంచె నన నంబుజబంధుఁడు నించెఁ గ్రొంజిగుల్. ౧౫౩

చ. తమము నిరాకరించి...... ౧౫౪

(ఇక్కడఁ గొన్ని పద్యములు లేవు)

— । కాళిందియవస్థఁ జెలి సూర్యునకుఁ దెల్పుట । —

సీ. అవధారు దేవ లోకారాధ్యనిజరూప వినఁగదే జగదేకవిమలదీప
యాలింపవే భక్తజాలరక్షణదక్ష చిత్తగింపవె హతోచ్ఛ్రితవిపక్ష
యాదరించవె సహస్రాంశుమాలాధుర్య మనవి చేపట్టవే మహితశౌర్య
మది నిల్పవే వేదవిదితసద్గుణగణ్య యభయ మీఁగదె మహాప్రభువరేణ్య
పలుకు వినఁజూడఁగదవయ్య జలజమిత్ర, తలఁపులీడేర్పఁగదవయ్య కలుషజైత్ర
ప్రేమ నాయెడ నిల్పు ముద్దామధామ, చక్క నిటు చూడవే గ్రహసార్వభౌమ.

సీ. సకలలోకానీకసంరక్షణ పరాకు తిమిరోరుగజమృగాధిప పరాకు
కమలప్రమోదసంఘటనధుర్య పరాకు హతభీమనిర్జరాహిత పరాకు
బ్రహ్మాదిమూర్తిసంపద్బంధుర పరాకు వితతత్రయీరూపయుత పరాకు
భవ్యాంబరాంగణదివ్యదీప పరాకు నిరుపమగుణరత్ననిధి పరాకు
కలితకారుణ్యపూర్ణవీక్షణ పరాకు, నతమనోరథపూరణవ్రత పరాకు
ధార్మికోత్తంససేవితోదయ పరాకు, తపన మార్తాండ సంవిదాత్మక పరాకు.

గీ. సామి నేఁ జెప్పునదియేమి సకలకర్మ, సాక్షివై నీవు సర్వశాస్త్రములయందు
నధికరూఢత మెలఁగెద వయిన నేను, నబలఁ గద నాదువచనంబు లాలకింపు.

క. కలకంఠి మీదుసన్నిధిఁ, గలగానము సేయ వినఁగఁ గడునలరుచు న
క్కలహంసి వచ్చి తెలిపెఁ, జలజాక్షునిమహిమ మీకుఁ జతురత మెఱయన్

క. తెలుపుచు నంతట నిలువక, జలజాక్షుఁడు నీదుబిడ్డసహచరుఁ డగుచున్
మెలఁగఁగలవాఁడు సుమ్మీ, పలు కిది నిజమంచు నాఁడు పలికి చనెఁగదా!

క. అది విన్నది మొదలుగ న,మ్మదిరేక్షణ హృదయవారి మాధవగజముం
బదిలముగ రాగశృంఖలఁ, గుదియఁగ బంధించె నధికగోప్యముగాఁగన్.

క. వనితకు నది కారణముగఁ, దనువున నంతంత కతనుధర్మము పర్వెన్
విను మనలకీల యార్ద్రేం, ధనమునఁ బఱె సకలసుజనధర్మనిధానా! ౧౬౧

గీ. ప్రకృతి ననుసరించి పరఁగును జగతిలో, వికృతి యిద్ది వింత వెలఁదియందుఁ
బ్రకృతి నడఁచి వికృతి ప్రబలమై కనుపట్టె, నఖిలగుణసనాథ యబ్జనాథ.

ఉ. ఇంతికిఁ బుట్టునివ్వికృతి యేమి యొకో యని కొన్నినాళ్లు లే
మెంతయు సంశయం బెద వహింపఁగ నుంటిమి రాఁగ రాఁగ నే
కాంతము మాని బైలుఁఉకునట్టివచోరచనం దనూలతై
కాంతసతాంతతాదివికృతాకృతి సందియ మేగె మాకొగిన్. ౧౬౩

గీ. అరయఁడనినిన్నుఁ గోపించియతివప్రాతి, భట్యముభరించెనేమొ తాఁబద్ధమిత్ర
తన్వవస్థలు నీవు ద్వాదశతఁ బూనఁ, ద్వాదశాతన్వవస్థలు తరుణిపూనె.

ఉ. తల్లిన పోలుఁ గూఁతు రను ధార్మికవాక్యము పొల్లుపోయె నేఁ
దల్లినిఁబోలఁ జాయవలెఁ దద్దయు శైత్యముఁ *జెందకుందు నే
తెల్లముగాఁగఁ దండ్రియగుతీవ్రమయూఖునిఁ బోలి కాఁక మే
నెల్ల మునుంగ నుంటి నని యిందునిభానన పల్కు నుల్కుచున్. ౧౬౫

సీ. తలిరాకుఁబోఁడియాటలమీఁదియనురక్తి వంధ్యాసుతక్రీడవాసిఁ దెగడుఁ
గలికి పాటలమీఁది ఘనతరామోదంబు మృగతృష్ణికావారిసాగసుఁ బూను
నతివభూషణధారణాభిలాషస్ఫూర్తి శశవిషాణముతోడ సరసమాడు
నెలనాఁగసరసాన్నగిళనవాంఛోదయం బంబరసుమము నొయ్యారమొనయుఁ
బణఁతిచీనాంబరలతాంతభరణకాంక్ష, యుపదవాక్యార్థవైఖరి నపహసించు
బాలికామణితనుధృతిలాలసంబు, నప్రణవవేదపాఠంబు ననుసరించు.

గీ. కాఁక యుడిగినపుడు కలదు సత్త్వగుణంబు, మీఁకుఁ గాన నింతిమిమ్ముమించుఁ
గాఁక మేన మిగులఁ గడుసత్త్వగుణముల, నెనిమిదింటిఁ బూను నెపుడువింటె.

క. ఇంతి యయోగమహాగద, శాంతికి నస్మత్కృతోపచారములు దివా
కాంత చ్యుతమయ్యె నచ్యుత, కాంతోపసృతిన్ ఘటించి కరుణింపఁగదే.

ఉ. మన్నొకనాఁడు నీతనుజమోహము దెల్పఁగ వచ్చి సందడిం
గన్నకతంబునం దెలుపఁ గార్యము గా దని పోయి తప్పు డీ
యెన్నువ నయ్యయోగరుజ యింతకుఁ దెచ్చు టెఱుంగనైతి నా
విన్నప మాలకింపు మిఁక వేదన కోర్వదు కూఁతుఁ బ్రోవవే. ౧౬౯

ఉ. ఈగతి నీలవేణి తనయింపులకూఁతు నయోగయాతనా
యోగము విన్నవింపఁగ ననూనకృపాకలితాశ్రువాఃపృష
ద్యోగము గాఁగ దీప్రపుమయూఖసహస్రము చిట్చిటస్వనా
భోగముగా నొకింత వడిఁ బొందిక దప్పక తత్క్షణంబునన్. ౧౭౦

*జెందకుండు నే—మూ

గీ. ఛాయమాయఁగఁదనమేనిచాయవోలె, జాయసనుదేరఁదరుజాతచాయఁద్రొత్తె
వేయుచాయలమనసుతో వేగ నడువ, జాయపెన్మిటివచ్చెఁ దత్సదనమునకు.

ఉ. వచ్చి యసంస్కృతాంగి యయి వాడుచు జీవితనైరపేక్ష్యమే 25963
హెచ్చ చనుక్తవాచ్య యయి యీహితయోగము దప్పి కాంతిలే 25-3-73.
మచ్చుపడంగ నర్హాగతి నందనివర్ణము గాంచి పైపయిన్
విచ్చక క్రమ్ము కష్టత నవేత్యకృతిన్ హసియించు పైదలిన్. ౧౨౩

సీ. శుక్తికానిర్గతముక్తాఫలంబులకరణిఁ గన్నుల బాష్పకణము లొలుక
రాహునిర్ముక్తపూర్ణనిశాకరునిమాడ్కి ముద్దులనెమ్మోము మురువుపడల
వనవహ్నిశిఖలచే బలెవేఁడినిట్టూర్పుగాడ్పుల దిశలెల్లఁ గాంతివిడువఁ
జాపాబ్ధిశైవాలరూప మై కనుజడి జడగట్టి పెన్నెఱుల్ చాయ దఱుఁగఁ
గాఁకచేఁజూర్ణమైఁ పూఁతగంధము నఱుఁ, దోఁచుపడియశ్రువారులుదోఁగిమిగులఁ
బంకమగుపాన్పు నెలవునఁబడుచు లేచు, చున్నసురసురంచు*వలవంతనున్నదాని.

చ. తనుభవఁ గాంచి మేను మది తద్దయు†జల్లన వేకరంబులం
దనువు మనంబుతో మిగులఁ దాపము చెందఁగఁ గౌఁగిలించి చ
క్కనితొడమీఁద నిల్పి జడకట్టిన పెన్నెఱి చిక్కుదీర్పఁగా
నొన రొకయింతలేక యవి యొక్కెడఁ జేర్చి ముడి న్రచింపుచున్. ౧౨౪

గీ. చెక్కు నొక్కుచు ముద్దాడి శిరము మూర్కొని, విషయముగఁ జేసి నెమ్మేను వేకరములు
వెక్కసపుటామ్మనసుతోఁ జిక్కపడఁగఁ, బలికె మధురంబుగా లోకబాంధవుండు.

క. తల్లీ వరనారీమ, త్తల్లీ నీతల్లి మనము తల్లడపడ నా
యుల్లము జల్లన నీకీ, పల్లట మేలమ్మ మేలుబంగరుబొమ్మా. ౧౨౫

గీ. పడఁతిమత్పూర్వపటుతపఃఫలమ వగుచు, ఖ్యాతి మీఱంగఁ దనుజాత వైతివీవు
నీకతంబునఁ గద నాకు నిఖిలలోక, వల్లభుం డైన శ్రీకృష్ణుఁ డల్లుఁ డమరు.

క. అస్తంగతిరహితాధిక, శస్తాభ్యుదయంబు నాకు సమకూరు ‡నిఁకన్
నిస్తులసుగుణాంగన యరి, హస్తుఁడు లోకైకకర్త యల్లుం డగుటన్. ౧౨౬

ఉ. శీలగుణాభిరూప్యసవిశేష్యకళాచతురత్వవైఖరీ
శాలిత గల్గు నీకు హరిసంగతి గల్గ సమాఖ్య భూషణం
బేల మెలంగకుండు సుజనేరితవాక్కుల నాకుఁ గల్గదే
మేలసమాఖ్య వోవఁగ నమేలసమాఖ్య వరింప రాఁ గనన్. ౧౨౭

* బలువంత † జల్లఁ. ‡ నిసుక్ నిస్తులసుగుణాంగననరి—మూ. నిసుక్...సుగుణాంగనయరి హస్తు—అనియుఁ బఠింపవచ్చును.

క. ఆనాయకమణి వక్షో, ధీనముగాఁ జేయఁదివిరితివి నేను దథా
*నూనాకల్ప మొనరుతుఁగ, మానిని యిక్కార్య మమరు మది సంశయమా.

క. అమ్మా పురుషమణిఁ బలు, అొమ్మున నిలుపంగ నీకు రుచి గల్గినఁ జో
క్క మ్మది కుదురఁగ నొకసూ, త్ర మ్మతిసూక్ష్మమ్ము గలదు దానిం గొనుమా.

వ. అది యెయ్యది యంటేని. ౧౮౨

చ. దనుజవిభేది లోఁగొనఁగ దానతపోముఖ యోగముఖ్యసా
ధనములు పెక్కు గల్గు నని తద్దయు వేదము వల్కు వానిలోఁ
బనువడుసాధనంబు దృఢభక్తియ దానిన పూని నీవు న
వ్వనజదళాక్షు ధ్యానమున వశ్యు నవశ్యముఁ జేయఁగాఁ దగుఁగ. ౧౮౩

సీ. అనుపమాసేచనకాంగకంబులవానిఁ దరుణాభ్రసన్నిభతనువువాని
శ్రీవత్సకౌస్తుభశ్రీవిలాసమువాని బాహాచతుష్టయపటిమవాని
దమ్మియింటి సెలంత దనరువక్షమువానిఁ బంచాయుధోదీర్ణబలమువాని
మేలిమిబంగారు మెఱుపుచేలమువాని భవ్యశేషాహితల్పంబువాని
దివ్యనవరత్నకీలితదీవ్యదగ్ర్య, హారకుండలమకుటకేయూరముఖ్య
భూషణోదారరోచులఁ బొలుచువాని, వెన్నని భజించిసుఖియింపు కన్నతల్లి

గీ. ఇంతి కతిపయదినముల కీసమాధి, నీసమాధిని హరియించు నిజముగాఁగ
మెచ్చి యాఖేటమిషమున వచ్చి నిన్ను, నలకపటయాదవుం డైనహరి వరించు.

శా. సారోదారవసీనివాస మఖిలస్వర్భామినీవారసం
చారస్ఫీతము సంవసజ్జనమనశ్చాంచల్యమాలిన్యసం
హారైకప్రవణంబు యామునతటం బచ్చోట నున్నిస్మిత
స్ఫారాగారమునందు నెచ్చెలులతో స్వామి న్భజింపందగుఁగ. ౧౮౬

గీ. వనిత కాళిందితీరమె వర్ణ్యమగుచుఁ, దగు నుదాత్తవిభూషణోదారశక్తి
నచట నీ వున్న మఱియు మే లమరుఁగాదె, యెల్లయొప్పులకుప్పవు తల్లి నీవు.

గీ. చెలువ కాళిందిమహిమంబు చెప్పఁదరమె, తద్విసీలపయఃస్ఫూర్తి తనువుసోఁక
మతికి నీలిమ రక్తిను మాని మిగులఁ, జెలువు కనుపట్టుఁ జిత్రమో కలువకంటి.

క. శ్రుతిగదితమహిమ సర్వ, శ్రుతిభూషణసుగుణ యమున సుమ్మీ తద్వి
శ్రుతి పాపహరము గాదే, శ్రుతియుగళనిరుద్ధనయనసుందరవదనా. ౧౮౯

క. హరి†శైశవనవవిస్మయ, కరలీలాజన్మభూమి కాళిందితటం
బరుదా యది ‡భావికయు, గ్వరకవివాక్కులకు మిగులవర్ణ్యము గాఁగ.

---

* నూనసంకల్ప మొనరితి †శైశవ ‡భావిక-మూ.

ఉ. అమ్మరొ కన్నవారి నెడయుం బనివచ్చె నటంచు మానసం
బుమ్మలికం బడంగఁ గడు నొప్పమిగాఁగఁ దలంపవమ్మ నీ
నెమ్మదిఁ బాయఁ జాయ కొక నేరుపు సిక్కునటమ్మ నాదుపా
దమ్ములు నిల్వ నేరవు గదమ్మ భవద్గృహ మొందకుండినన్. ౧౯౧

ఉ. చుక్కలదారిమానికము సొంపులకూఁతురి నిట్లు తేనియల్
చొక్కిపడంగఁ జేయు మృదుసూక్తులు పల్కుచుఁ దత్సమాధిఁ దా
నిక్కముగా నెఱింగి గృహనిర్మితి సేయఁగ దేవవర్ధకిన్
గ్రక్కునఁ బన్పఁగా నతఁ డఖండనిజాద్భుతకృత్యచాతురిన్. ౧౯౨

సీ. రమణీయనాయకరత్నబంధురంబు నవవిధవస్తువైభవయుతంబు
శ్రీకర్ణాంకాంచత్పతాకాభిరామంబు నురుమంగళార్థపదోజ్జ్వలంబు
దివ్యత్రిపంచసంధిప్రోషిలసితంబు నీహామృగభిదావగాహితంబు
గగనావలంబివాక్యస్ఫూర్తి మహితంబు మధురవాక్కవిజాలమానితంబు
చిత్రసదలంక్రియాంగణోజ్జీవితంబు, నద్భుతరసాఢ్యపాత్రంబు నాత్తదోష
పాటనంబునునగుచొప్పి నాటకంబు, క్రియఁ బ్రకాశించునొకదివ్యగృహ మొనర్చె

గీ. అట్టులగ్గేహ మొనరించియమరతక్షుఁడంబుజాప్తునకెఱిఁగింపనలరి యతఁడు
సమ్ముఖంబునఁజాయతోఁజాయమొనరఁ, గూఁతురావించి పలికె సాకూతుఁడగుచు

క. రమ్మా శంబరరిపుమా, ఆమ్మా యుగ్గేహమునకు ననుఁగుఁజెలులతోఁ
బొమ్మా తపంబు గొను మభ, యమ్మాహరి నీకొసంగు నమ్మాయమ్మా.

ఉ. ఘోరతపంబుచే నధికకోమలవల్లి*యనుంగుఁజుట్టమా
నీరుచిరాంగయష్టిఁ గడు నేఁచ మనంబు దయావిహీనమై
మీఱఁగఁ జూచుచుండెదు సుమీ హరియాన సుమీ నెలంత చె
న్నారఁగఁ గన్నవారిపయి నానసుమీ పరికించి చూడుమీ. ౧౯౬

క. † మన మొప్పినఁ దను వొప్పదు, తను వొప్పిన నిట్టికష్టదశ నేనొప్పన్
విను మే నొప్పిన నొప్పదు, జననీ నీజనని ప్రేమసంరంభమునన్. ౧౯౭

క. దెప్పరపుఁగార్య మూనిన, నప్పగు కాళిందిమేన నగ్గలమగుఁ గా
కప్పుకొను టంతరంగము, దప్పని యావిలతతోడఁ దరళమృగాక్షీ. ౧౯౮

గీ. అమలినం బైనమానసం బబ్బెనేని, రాజయోగంబె సర్వకార్యములు దీర్చుఁ
జిత్తసంశుద్ధి లేకున్నఁ జెలువ బాహ్య, బహువిధాయాసచేష్టల ఫలము లేదు.

---

* అనంగుజట్టము. † మనువొప్పినన్నమా.

ఉ. కావున రాజయోగినివి కమ్ము మదంబ కఠోరకృత్యముల్
భావములోఁ దలంపకుము భాస్వదసంగసదంబుమార్జనో
ద్భావముచే మనోంబుజ ముదస్తరజోమల మై యెసంగ నం
దావనజాక్షు నాత్మవిభు నంచితభృంగముగా రచింపవే. ౨౦

క. నాలుగుపురుషార్థములం, జాల ఘటింపించునట్టి సాధనములలో
మే లేర్చిరి ధ్యానం బని, నీలాలకి సర్వశాస్త్రనిశ్చయకర్తల్. ౨౦

సీ. బహుసంభవార్జితబహుపాతకవ్రాతవిపినమహావహ్ని విష్ణుభక్తి
మానసరాగాదిమాలిన్యపరిహారవిమలాంబుపూరంబు విష్ణుభక్తి
తాపత్రయోదారదావవైశ్వానరవిపులధారావృష్టి విష్ణుభక్తి
చతురర్థనిక్షేపసంపాదనక్రియావిదితాంజనంబు శ్రీవిష్ణుభక్తి.
సకలసత్కర్మసాద్గుణ్యసంపదలకు, వేల్పుమొదవులమేల్బంతి విష్ణుభక్తి
సద్గురుకటాక్షసముపాత్తసాధుబోధ, విద్యలకు నెల్ల ఫలము శ్రీవిష్ణుభ

చ. అరయ నభేద మన్నపలు కానెడు పెద్దలకేని జీవనం
బురుజపహోమయజ్ఞదృఢయోగముఖాఖిలసాధనక్రియో
త్తరసఫలత్వకారణ మఖండపదార్థనిరీక్షణక్షణా
పరనిరపేక్షసాధనము పంజకలోచనభక్తి నందనీ. ౨౦

క. అటుగాన భక్తిపూర్వక, పటుతరతద్ధ్యానయోగపాటవ మెసఁగన్
ఘటియిల్లుఁ గామితము వడి, నటమట మని యెన్నఁబోకు మరయునిజముగ

గీ. అరసి ప్రాగాదిదిగ్వ్యవహారబీజ, మయిన తేఁ డిట్లు తనకూఁతు నమరఁ బ
కూఁతు నెడఁబాయువగ లడఁగ్గుతిక వడఁగ, నని యెదఁ దడఁబాటుదోఁప నెయ్యపుఁజె

చ. పదమున నర్థమున్ బలెను బాయకయుండెడు బాల గోల యి [లకి
మ్ముదిత తపంబు సేయుపని మోయుట మమ్మెడఁబాయు మీకు వా
కొదవెడు ప్రేమ దీనిపయి నొప్పెడుఁ గావున నప్పగించెదం
బిదప నెలంతలార వలపించిన పెన్మిటి కప్పగించెదన్. ౨౦

ఉ. అంతట ఖేదమోదజనితాశ్రులు కోష్ణము లాచు నేత్రసం
క్రాంతము లైన మంగళము గా దని క్రుక్కుచు స్రుక్కుచు న్రమా
కాంతునిదక్షిణంపుబలుక న్నగు వేలుపు బిడ్డహస్తమే
కాంతపుఁబ్రేమఁ గేల నిడు చాదృతిమై నను నీలవేణికిన్. ౨౦

ఉ. పెంచినదాన వీవు కదఁ బెక్కువమీఱఁగ శాస్త్ర మభ్యసిం
పించినదాన వీవు గద పెంపుగ నుత్తమశీలరీతి శి
క్షించినదాన వీవ కద చెప్పఁగ నేమిఁక నీదె భార మి
క్కాంచనదేహఁ గాచికొనఁ గాంచినవారికి భార మున్నదే. ౨౦౮

గీ. ఈమధురవాచ నెంతేని యింపుమీఱ, వాసిగాఁగ సలక్షణం జేసి తీవ
గానవైఖరి సఫలత నైగొనంగ, మేలుఫలమునఁ గూర్పవే నీలవేణి. ౨౦౯

గీ. నీలవేణితటం బఁట నెలవుకొనఁగ, నీలవేణి ధరింపంగ నేర్పరి యఁట
నీలవేణి యిది తపంబు నెఱిఁ గొనునఁట, యేల ఫలసిద్ధి గాకుండు జోలియేల.

వ. అని యనియమిత ప్రేమానుబంధ బంధురం బైన లోకబాంధవుండు సర్వ
సఖీసమేత యగు నీలవేణీపద్మేందుముఖికి నప్పగించి ఛాయామిళితుం డగు
తనూభవుం బ్రణమిల్లిన శ్రీవల్లభుం బ్రాణవల్లభుఁ గాఁ గొను మని యుల్లంబు
పల్లవింప దీవించి గ్రుచ్చి యెత్తి గుత్తపుఁగాఁగిటం జేర్చి కార్యభారంబు
త్వరపఱుప నత్తరళాక్షిఁ దరలంబంచిన. ౨౧౧

క. మగువ దివినుండి భూమికి, దిగిరా నవ్వేళ మేనుదీఁగియ చూడన్
గగనతలఘూర్ణ నోపల, నిగనిగితస్వర్ణ రేఖ నీటు వహించెన్. ౨౧౨

ఉ. వచ్చెను మచ్చెకంటి నెఱవాదిసఖీజను లంటిరాఁగ నై
యచ్చరవీథినుండి ధర కర్యమసూతి సరిత్పయోభరం
బిచ్చ నవాంబుదం బిది యహీనమహాసితరోచి యంచుఁ దా
మెచ్చుచు దాయవచ్చు జిగిమించు చొకాటపుమించుతీవడిన్. ౨౧౩

ఉ. వచ్చి గృహంబు సొచ్చి పితృవాక్యనివేదితకార్యసాధనా
కచ్చరమార్గరీతిఁ గొని కాంత రమాధిపుఁ గొల్చుచుండెఁ దా
నొచ్చెము లేనిభక్తి విమలోజ్జ్వలమానసపద్మసీమయం
దిచ్చ బహిఃపదార్థముల నెంతయు రోయ నజస్రభావనన్. ౨౧౪

క. అకలంకయోగిమానస, సుకరామితదివ్యరూప శోభితనిత్యా
తుకదయమానకటాక్షా, నికటచరత్కుబధీశనిర్జరవారా. ౨౧౫

గద్యము-ఇది శ్రీరామచంద్రచరణారవిందమిళిందాంతఃకరణ పోలూరిమాధవ
యజ్వ సముజ్జ్వలత్కృపోక్షితకటాక్షాసాదితపాండిత్యాభరణ ప్రభంజనవం
శాబ్ధిరాకాశశాంక నిరంతరారాధితవిచక్షణశశాంక అభినవనన్నయభట్టార
కాహోబలపత్యాహ్వాయకవిమహోపాధ్యాయభట్టారకప్రణీతం బైన కాళిం
దీకన్యాపరిణయంబను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

ప్రథమభాగము సమాప్తము.

సవరణపట్టిక

పుట.	బంతి	మూలము.	సవరణ.
౧౬	౧౨	సఖిలదర్శ నా	సఖిలశాస్త్రదర్శనా
౧౭	౬	గాంభీర్యాప్తిః	గాంభీర్యాప్తి
౨౧	౨౫	తఫఃఫలాయ	తపఃఫలాయ
౨౫	౨౫	కథాప్రారంభము—	....
౩౦	౧౩	నోజన్మించె	నాజన్మించె (అనవచ్చును)
౩౪	౧	కల్వాలు నీళ్లలో సుళ్ళ	కలువలు నీళ్లలో సుళుల
౪౦	౨౭	యదుమూళి	యదువౌళి
౪౩	సూత్రధారములు	లిట్లుకనఁబడు	లిట్టివికనఁబడు
౫౧	౬	బ్రనుకుత్రోవ	బ్రదుకుఁద్రోవ
౫౫	౯	బకరణంబు	బుకరణంబు
౭౦	౧౩-౧౪	చైదమ్ము	చెయ్దమ్ము
౭౫	౧౭	గానుగాడి	గానుఁగాడి
౮౧	౧౦	జ్జాలి	జ్బాలి
	౨౨	యెటంద్రు	యటంద్రు
౮౪	౧౭	దీప్ర	దీవ్ర
౮౭	౪	నేఁగి	వేఁగి
౯౧	౮	బైనయట్లు	బైసనెట్లు
౯౬	౧౧	వేగుఁ	వేఁగుఁ
౯౯	౨౧	కృలహాసి	కృలహాళి
౧౦౦	౪	మేగె	మేఁగె
౧౦౧	౧	ఛాయ	చాయ
	౬	సవేత్ర	సవేత్త్ర